26-09Pg1exHMNWJQE.qxd:26-09Pg1exHMNWJQE.qxd 1/1/02 7:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

26-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 236 పేజీలు: 16 వెల: 6.50

**జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం: బాలకృష్ణ** 2లో

**జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాలు తప్పుదారి: పిఎం** 5లో

# ఇక యేటా డిఎస్సీ నోటిఫికేషన్



గురువారం డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్

## అత్యంత పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాం

## ఉపాధ్యాయులు నిత్యం అప్‌డేట్ కావాలి

## మెగా డిఎస్సీ విజేతల సభలో సిఎం చంద్రబాబు

## 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి: ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇకపై ప్రతి యేడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలన్నారు.. తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తుచేశారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని సిఎం అభినందించారు. అవినీతి లేకుండా పారదర్శకంగా డిఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. 'బాబు ష్యూరిటీ జాబు గ్యారెంటీ' అనిచెప్పి దాన్ని నిజం చేస్తున్నామని అన్నారు. రూ.10 లక్షలకోట్లు పెట్టుబడులకు ఎంఒయూలు కుదుర్చుకున్నామని త్వరలో 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని సీఎం అన్నారు. పేరెంట్ టీచర్ల మీటింగులు నిర్వహిస్తున్నాం, మన బడి మన భవిష్యత్‌పేరుతో మౌలిక సదుపా >>2

**అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్** 2లో



# ఓడిపోతే అశాంతిని సృష్టిస్తారా?

## బాధ్యత కలిగినవారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం బాధాకరం

### అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో కొందరు బాధ్యత కలిగిన వ్యక్తులు వ్యవహరించడం తనకు ఎంతో మనస్తాపం కలిగిస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు, ఓడిపోతే ప్రజలకు మంచిచేయరా, అశాంతిని సృష్టిస్తారా ! అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా, నాకుకూడా కొంతఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలుకోస్తాం...రప్పారప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్‌పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా....ఓడిపోతే రప్పారప్పానా.... ఇందిరా గాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకురారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంత మంది >>2

## రెడ్‌బుక్ అంటున్న వాళ్లకు
# డిజిటల్‌బుక్ చూపిస్తాం

### వైఎస్సార్సీ కార్యకర్తలకు ఇది శ్రీరామరక్ష: మాజీ సిఎం జగన్




**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కార్యకర్తలకు శ్రీరామ రక్షలా డిజిటల్ బుక్ తీసుకొచ్చాం. ఇప్పుడు రెడ్ బుక్ అంటున్న వాళ్లందరికీ రాబోయే రోజుల్లో డిజిటల్‌బుక్ ఎలా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఆ మేరకు జగన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జగన్ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. వైకాపా కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరిగినా ఈబుక్‌లో నమోదు చేసుకోవాలి. దీనిలో నమైదేన కేసులపై అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలు వేస్తాం. అన్యాయం చేసిన వాళ్లు రిటైరైనా, ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షపడేలా చేస్తాం. ఈ రోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కల్గిస్తాం'అని జగన్ వెల్లడించారు. 'ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రైవేటు వారికి అమ్ముతా మంటున్నారు. వీటిని పూర్తి చేయడానికి రూ.5వేలకోట్లు ప్లాన్ చేశారు. కానీ ప్రజలందరికీ >>2

# కక్షసాధింపు చర్యలుండవు

## క్రిమినల్స్ తప్పించుకోలేరు.. వారిని చట్టమే శిక్షిస్తుంది

## ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా మాదకద్రవ్యాల కట్టడి

### సైబర్ క్రైం నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలకు ఏఒక్కరిపైన తమ ప్రభుత్వం పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు. అది ప్రభుత్వ ఆలోచన కాదన్నారు. అలా అనుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్కాములు చేసిన వారిపై చర్యలకు ఉపక్రమించి ఉండేవారమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్థిక నేరా లను చేసిన వారిని చట్టమే శిక్షిస్తుందన్నారు. క్రిమినల్స్ ఎన్ని ముసుగులు కప్పుకున్న తప్పుకో లేదరన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. >>2

# దూసుకొస్తున్న వాయు గుండం

## పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది గురువారం ఉదయానికి బలహీనపడనుంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగతా కదులుతూ, శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే అయిదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ >>2



26-09pg2exHMNWJQE F.qxd:26-09pg2exHMNWJQE F.qxd 1/1/02 7:20 AM Page 1





యుపిలోని గ్రేటర్ నోయిడాలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ, సిఎం యోగి ఆదిత్యనాథ్ చిత్రంలో ఉన్నారు

## మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు: డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎన్నో ఏళ్ళు డీఎస్సీ కోసం నిరీక్షించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యారంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఉప ముఖ్యమంత్రి కల్యాణ్ "ఎక్స్" వేదికగా పవన్ తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీ ద్వారా వారికి దారి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. సిఎం చంద్రబాబు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేశారు. మంత్రి నారా లోకేష్ గారు ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. ఆరోగ్యం సహకరించని దృష్ట్యా డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి నేను స్వయంగా హాజరు కాలేకపోయాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బాటలు వేసే బృహత్తర బాధ్యత ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులపై ఉంది. మరొక్కసారి మెగా డీఎస్సీ - 2025లో ప్రతిభ చూపి ఉద్యోగ విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కక్షసాధింపు చర్యలుండవు

>> తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల అరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేష్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లులో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు" అని దుయ్యబట్టారు. ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జెసి ప్రభాకర రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాము నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచే తప్పుకున్నారని చెప్పారు. గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. 'జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సిఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం' అని వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళలపై నేరాలు గతంతో పోలిస్తే 4.84 శాతం తగ్గాయి. వరకట్న మరణాలు 43శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15శాతం తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 తగ్గాయి. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు. మహిళలపై నేరం జరిగితే 810 నిమిషాల్లోనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎక్స్‌పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారు.

గత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వామ్యంపై దాడులు జరిగాయని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు,వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నాడు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సిఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. 'పేటీఎం బ్యాచ్' లు పెద్ద ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడఉన్నా తీసుకువస్తాం. ఈ వ్యవహారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఇడి, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు.

తప్పు చేసిన వారెవరైనా శిక్షతప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసు కుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం డ్రగ్స్, గంజాయి పండించినా, స్మగ్లింగ్ చేసిన వ్యక్తులపై కేసులతో పాటు ఆస్తులు సీజ్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టాంరాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు.వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్ లను పెట్టి ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తామన్నారు. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపైసీరియస్‌గా వ్యవహరిస్తాం.. అలాగే రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్‌తో కోట్లలో నష్ట పోతున్నారు.. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి నష్ట పోతున్నారు. ఇడి కస్టమ్స్ అనే పేరు చెప్పి డబ్బులు కాజేస్తున్న పరిస్థితి ఉంది.. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్‌పై మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం.. ఫోరెన్సిక్స్ ను కూడా బలోపేతంచేస్తున్నాం.. తోట చంద్రయ్య హత్యకేసుపై సిఐడి దర్యాప్తునకు ఆదేశించాం .. బాపట్లలో అమర్నాథ్ గౌడ్‌ను కాల్చేసిన ఘటనపైనా దర్యాప్తు జరుగుతోందన్నారు.పౌరులు భద్రంగా ఉండాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలి. గత పాలకుల హయాంలో జరిగిన అరాచకాలను ఇంకా జీర్ణించుకోలేకపో తున్నాం నేరస్థులను నియంత్రించి శాంతిభద్రతలను కాపాడుకోవాలి. ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. రాష్ట్ర ప్రజలు, ఎన్డీఏ కార్యకర్తలు అంతా గత పాలకుల చేతుల్లో బాధితులే, శాంతిభద్రతల్ని పూర్తిస్థాయిలో నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

## అశాంతిని సృష్టిస్తారా?

>> సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్‌లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకువెళ్లారు.... ఇప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ వ్యాఖ్యానించారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హతమార్చారని తెలిపారు. అందుకనే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

## వాయు గుండం

>> కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది.మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## యేటా డీఎస్సీ నోటిఫికేషన్

>> యాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. తాను నిత్య విద్యార్థినన్న చంద్రబాబు ఎప్పుడు కొత్త విషయాలు నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతా యనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం అన్నారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని తెలిపారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీకోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికంలేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆరోజు చక్కగా చదువుకున్న వారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్‌టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడిమన భవిష్యత్ పేరుతో మౌళిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సిఎం వివరించారు.

ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 201924 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లిష్ మీడియం అంటూ కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు." అని ముఖ్యమంత్రి విమర్శించారు.

గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సిఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రొత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రొత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సిఎం చెప్పారు.

## డిజిటల్‌బుక్ చూపిస్తాం

>> ఉపయోగపడే వైద్య కళాశాలలకు రూ.5వేల కోట్లు పెట్టేందుకు చంద్రబాబు తన దగ్గర డబ్బు లేదంటున్నారు'అని జగన్ దుయ్యబట్టారు. ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకతను ఈ స్థాయిలో కూడగట్టుకున్న చంద్రబాబుకు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని,ఎన్నికలు సజావుగా జరిగితే డిపాజిట్లు కూడా రావని ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. అందువల్లే ఎన్నికలను సజావుగా జరగనివ్వరని,కాబట్టి మీరంతా గట్టిగా నిలబడాలని పార్టీ నేతలకు సూచించారు. నియోజక వర్గ,గ్రామస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను నియమించి,వాటిలో సభ్యులందరికీ సంక్రాంతి నుంచి గుర్తింపుకార్డులు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే తొలుత వారందరికీ మంచి చేస్తామని జగన్ వెల్లడించారు. అన్ని స్థాయిల్లోనూ పార్టీని బలోపేతం చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్రాంతి నాటికి పార్టీ ఐడి కార్డు అందరికీ అందిస్తామని చెప్పారు. పార్టీలో తన హోదా గురించి ప్రతి కార్యకర్తా గర్వంగా చెప్పుకునేలా చేస్తామని అన్నారు. కార్యకర్తలందరి డేటా తన వద్ద ఉందని, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లకు మంచి చేస్తామని, అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. కష్టసమయాల్లో కార్యకర్తలు పార్టీని భుజాన వేసుకున్నారని వివరించారు. అలాంటి వారి గుర్తింపు కోసమే ఐడి కార్డులు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి అభ్యర్థి గెలవాలన్న ధ్యేయంతో అందరూ పనిచేయాలని సూచించారు. అన్యాయాలను రికార్డు చేసేందుకు వైఎస్సార్సీ డిజిటల్ బుక్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. పోర్టల్, ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫిర్యాదు చేయొచ్చని, లేదా 040-49171718 నెంబరు ద్వారా రికార్డు చేయొచ్చని పేర్కొన్నారు. వైఎస్సార్సీ అధికారంలోకి రాగానే ఫిర్యాదులపై విచారించి చట్ట ప్రకారం కారకులను శిక్షిస్తామని, బాధ్యులు ఎక్కడున్నా వదిలిపెట్టబోమని, రిటైర్ అయినా రప్పిస్తామని హెచ్చరించారు. రెడ్‌బుక్ అనేవారికి డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతాయని, బుద్ధి జ్ఞానం ఉంటే గవర్నమెంటు కళాశాలలను ప్రైవేటీకరిస్తారా? అని ప్రశ్నించారు. అమరావతిలో మొదటిదశ మౌలిక సదుపాయాలకు రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని చంద్రబాబు చెప్పారని, రెండోదశ మౌలిక సదుపాయాలకు మరో రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని అన్నారు. డబ్బులు లేకపోయినా రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తామని ప్రచారం చేస్తూ వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో మెడికల్ కళాశాలలకు రూ.5 వేల కోట్ల ఖర్చు చేయలేమని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

26-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి ఉ.9.33
విశాఖ రా.10.09
వర్జ్యం : రా.2.38-4.26
దు.ఉ.8.23-9.11, మ.12.24-1.12
శుభసమయం : ఉ.6.30-7.15, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలోని మీ ఆత్మీయుల సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం:** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టి సారిస్తారు.

**మిథునం:** విమర్శలను లెక్క చేయక మీ ఆలోచనలకు రూపకల్పన చేస్తారు.

**కర్కాటకం:** జీవిత భాగస్వామితో సంయమనం పాటించడం వలన లాభ పడుతారు. ఫలితాలు కూడా లాభసాటిగానే ఉంటాయి.

**సింహం:** చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయయనం పాటించండి. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**తుల :** ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. వాహనసౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మకరం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.

**కుంభం:** పాత మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం తిరుమలలో శ్రీవారి ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు
# తిరుమలేశుని దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సంతృప్తిగా జీవించాలని ఆకాంక్షిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు ప్రార్థించారు. తిరుమల పవిత్రతను కాపాడే ఆవశ్యకతను ప్రజల్లో విస్తరించాలన్నారు. ఇందుకు టిటిడితోబాటు శ్రీవారిసేవకులు కూడా ముందుండాలని సిఎం చంద్రబాబు కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, కుటుంబంతో కలసి సిఎం చంద్రబాబునాయుడు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డుసభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, నరేశ్, పనబాకలక్ష్మి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ సాంప్రదాయంతో ఇస్తికఫాల్‌తో స్వాగతంపలికారు. ఆలయం లోపలకు చేరుకున్న వీరివురూ తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సిఎం చంద్రబాబు, ఇఒ సింఘాల్‌కలసి శ్రీవారితీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు. దేవదేవుని దర్శనంచేసుకోవడం ఆనందంగాఉందని రాధాకృష్ణన్ అనుభూతి చెందారు.

## అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు లేటుగా హాజరై.. కొద్దిసేపు సభలో ఉండి.. ఆ వెంటనే ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి.. వారిపై సీరియస్ అయ్యారు. గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి.. సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు గమనించి.. ఎమ్మెల్యేల హాజరుపై చీఫ్ వీప్ జివి ఆంజనేయులును ఆరా తీశారు. ఆయన వెంటనే అసెంబ్లీలోని వీప్‌లను అప్రమత్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు అసెంబ్లీకి హాజరుకావాలంటూ సుమారు 15 మంది ఎమ్మెల్యేలను ఆదేశించారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్‌లు ఫోన్లు చేసి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలు.. రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అని సిఎం చంద్రబాబు నాయుడు నమ్ముతారు. అందుకే ఆయన ఈ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరువుతారు. ఆ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటిది ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

## సిబిఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సిబిఎన్
### మెగా డీఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. సుమారు 15,941 మంది విజేతలకు నియామక పత్రాలు అందజేసిన ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ మెగా డీఎస్సీని మెగా హిట్‌గా నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. డీఎస్సీపై 106 కేసులు వేశారు. అయినా కేవలం 150 రోజుల్లోనే నియామక పత్రాలు అందించగలిగాం. ఇది కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. ప్రతీ ఏటా డీఎస్సీ తప్పనిసరిగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్‌లో టెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 డీఎస్సీలు జరిగితే అందులో 14 టిడిపి హయాంలోనే జరిగాయి. ఇప్పటివరకు 2 లక్షల మందికి పైగా టీచర్లను నియమించిన ఘనత మా పార్టీదే. అందుకే సిబిఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సిబిఎన్" అని లోకేశ్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర సమయంలో నిరుద్యోగ యువతతో కలిసినప్పుడు డీఎస్సీ హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై చేశారని గుర్తు చేశారు. మన దేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఫిన్లాండ్, సింగపూర్ వంటి దేశాలకు పంపి వారి విద్యా విధానాలను అధ్యయనం చేయించేలా సిఎం గారిని కోరాను. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్‌ను చూపిద్దాం" అని తెలిపారు. మెగా డీఎస్సీ విజయవంతం కావడానికి అధికారులు, ఉపాధ్యాయులు, మా టీమ్ అందరూ కష్టపడ్డారు. అందుకే ఇది మెగా హిట్ అయ్యింది. గత అయిదేళ్లలో ఒక్క టీచర్‌ని కూడా నియమించకుండా నిరుద్యోగుల మనోభావాలను వైఎస్సార్సీపీ దెబ్బతీసింది, కూటమి ఇచ్చిన హామీని నెరవేర్చింది" అని తెలిపారు. అంతకుమందు ఉపాధ్యాయులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబుతో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొత్తగా నియామక పత్రాలు పొందిన టీచర్లతో ముఖాముఖి నిర్వహించారు. "రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది ముఖ్యమంత్రులు ఉన్నా, ఇంతమంది టీచర్లను నియమించింది నేనే. విద్యా రంగాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయలేదు" అని సిఎం స్పష్టం చేశారు. మొదటి సూపర్ సిక్స్‌లో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పాన్ని గుర్తుచేశారు.

# జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం
## ఎవరు మాట్లాడారు?: ఎమ్మెల్యే బాలకృష్ణ



**విజయవాడ,సెప్టెంబరు 25.ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదని అసెంబ్లీలో ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వం నుంచి తనకు ఆహ్వానం వచ్చినా తాను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో సంస్కారం లేని వ్యక్తుల గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన పని లేదన్నారు. అసెంబ్లీలో గురువారం హిందూపురం శాసన సభ్యుడు బాలకృష్ణ జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా అడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు. కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమేనన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు. ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు. మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది.

# తిరుమల సమాచారం

## భక్తులకు మరింత అదనపు వసతి సంతోషం

### సాంకేతికతతో క్యూలైన్లనిర్వహణ అభినందనీయం

### వెంకటాద్రినిలయం, ఐసిసి కేంద్రం ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి, సిఎం



**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంమ కోసం ప్రపంచ నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతున్న సమయంలో టిటిడి అధికారులు భక్తులకు మరింత అదనపు వసతి కల్పించడం సంతోషనీయమని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 102కోట్లతో అధునాతన సదుపాయాలతో నిర్మించిన పిఎసి 5(వెంకటాద్రినిలయం)ను గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలసి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమలకు వచ్చిన భక్తులకు ఇక్కడ వసతి కల్పిస్తారన్నారు. ఒకేసారి నాలుగువేలమంది భక్తులకు ఉచిత సౌకర్యం కల్పిస్తారు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో యాత్రికుల వసతిసముదాయం ఉందన్నారు.

1,400మంది భక్తులకు ఒకేసారి అన్నప్రసాదాలు వడ్డించే రెండు హాళ్ళు ,కల్యాణకట్ట సదుపాయం కల్పించారన్నారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్‌లోకి వెళ్ళిన ఉపరాష్ట్రపతి, సిఎం అక్కడే ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటుచేసిన వ్యర్థాల నుండి డబ్బువచ్చే యంత్రాన్ని వారిరువురూ పరిశీలించారు. టిటిడి ఏర్పాటుచేసిన విధానం బావుందని ఉపరాష్ట్రపతి అభినందించారు. తిరుమల పోటులోనూ సాంకేతిక ఆధారిత యంత్రాలు అందుబాటులోకి రావడంతో భక్తులకు నాణ్యత ప్రసాదాలు తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్ధం చేసే వీలుకలిగిందన్నారు.

# గత ప్రభుత్వం పోలీసులను అతిగా ఉపయోగించింది

**- రాష్ట్రంలో నేరాలు 16 శాతం మేరకు తగ్గాయి**

**- రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు**

**హోం మంత్రి అనిత**

**విజయవాడ, సెప్టెంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులను గత ప్రభుత్వ హయంలో అతిగా ఉపయోగించండం జరిగిందని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వారి దుర్మార్గ విధానాల కారణంగా నిదర్శనంగానే జగన్ మోహన్ రెడ్డి 151 నుంచి 11 సీట్లకు పడిపోయారని అన్నారు. వైనాట్ 175 అన్న వారికి ప్రతిపక్ష హోదాకు ప్రజలు ఇవ్వలేదన్నారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు. ఏపీ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తో పాటు పలువురుపైనా పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు. విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. గతంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు రాష్ట్రంలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకి కూడా గంజాయి చేరిపోయిందన్నారు. గత అయిదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు.



శాసనసభలో మంత్రి అనిత

మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత అయిదేళ్ల మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, చైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి..

ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి తెలిపారు.

## వీణాపాణిగా హంసవాహనంపై మలయప్ప

**తిరుమల, సెప్టెం బర్ 25 ప్రభాత వార్తప్రతి నిధి:**



శ్రీవా రి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో గురువారం రాత్రి మలయప్ప స్వామి వీణాపాణిగా భక్తులకు దర్శన మిచ్చాడు. సరస్వతీదేవి అలంకారంలో స్వామి వారిని విశేషాభరణాలతో తీర్చిదిద్దిన ఆలయ అర్చకులు సాయంత్రం వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. అక్కడ హంసవాహనంపై మలయప్పకు కర్పూరహారతు లిచ్చారు. వాహనం ముందు గజరా జులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలా టాలతో స్వామివారిని కీర్తించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ టిటిడి ఈఓ బోర్డుసభ్యులు, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# మోహిత్ ముందస్తు బెయిల్ రద్దు చేయండి

**'తుడా' ఛైర్మన్‌గా అధికార దుర్వినియోగం:**

**హైకోర్టుకు వివరించిన సిఐడి**

**ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారిస్తామని వెల్లడి**

**విజయవాడ, సెప్టెంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపుల సొమ్మును తరలించడానికి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) వాహనాన్ని వినియోగించి, ఆ సంస్థ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ ఏపీ హైకోర్టుకు వివరించింది. సీఐడి తరపున హైకోర్టులో వాదనలు వినిపించారు. మార్చి 3,5 తేదీలలో వాహనం తిరుపతి పరిసరాల్లో తిరిగినట్లు లాగ్‌బుక్‌లో నమోదు చేశారని, వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినటువంటి టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినట్లు టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. మద్యం ముడుపుల సొమ్మును తుడాకు సంబంధించి అధికార వాహనంలోఓ తరలించినట్లు గన్‌మెన్ మరికొందరు వాంగ్మూలం ఇచ్చారన్నారు. మోహిత్‌రెడ్డిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలకు 2022 నుంచి భారీగా సొమ్ము చేరిందన్నారు. సొమ్ము లావాదేవీలపై మోహిత్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని, ముందస్తు బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలనికోరారు.

# కృత్రిమ మేధస్సుసాంకేతికతతో గంటకు 5,500మంది

**- క్యూలైన్ల నిర్వహణ ఐసిసి కేంద్రం ప్రారంభంలో సిఎం చంద్రబాబు**



**తిరుమల, సెప్టెంబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేచివుండే సమయం తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని టిటిడి అనుసరించడం మంచిదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. దీనివల్ల గంటకు 5,500 మంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుం దన్నారు. ఇప్పుడు నాలుగువేలమంది భక్తులకు దర్శనం చేయిస్తున్న టిటిడి అధికారులు ఇకపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్, మెషిన్ లర్నింగ్ సాయంతో స్వామి దర్శనం కోసం నిరీక్షణలో ఎంతమంది భక్తులు ఉన్నారో గుర్తించి, అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతారన్నారు. తిరుమలలోని వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన ఏఐ సాంకేతికత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, మంత్రి నారాలోకేశ్, ఆనంరామనారాయణరెడ్డితో కలసి సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ సెంటర్‌ను ఆయన పరిశీలించి సాంకేతిక నిపుణులతో మాట్లాడారు. తిరుమలకొండపైకి నిషేదిత వస్తువులు తీసుకురాకుండా కూడా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి నిశితంగా గమనించడం జరుగుతుందని నిపుణులు సిఎంకు వివరించారు. పవిత్రత, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిచ్చేలా ఈ కేంద్రం చక్కగా సేవలందించాలని సిఎం చంద్రబాబు సూచించారు.

# చిన్నశేషునిపై గురువాయూరు శ్రీకృష్ణుడు

**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంక టేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామి గురు వాయూరు శ్రీకృష్ణుడుగా భక్తులకు అభయ మిచ్చాడు. చేతిలో బంగారుపిల్లనగ్రోవి ,మరోచేతిలో బంగారు వెన్నగిన్నె, తలపై నెమలిఫించం ధరించి మలయప్ప స్వామి ఐదుతలల చిన్నశేషునిపై ఆలయ మాడవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవసారి శేషవాహనంపై దర్శనమివ్వడం సంప్రదాయం. ఉదయం 8గంటలకు నిత్యకైంక ర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని అక్కడ నుండి భక్తులకు అభయమిచ్చేందుకు ముందుకు సాగారు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనంద పరవశులవుతారని విశ్వాసం.

**- ఉపరాష్ట్రపతి, సిఎం చిన్నశేషవాహనంలో:** తిరుమల పర్యటనలోనే ఉన్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు గురువారం ఉదయం చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు స్వామివారి ఆశీస్సులందుకుని పరవశుల య్యారు. ఆలయం ముందు నిరీక్షిస్తున్న భక్తులకు చంద్రబాబు నాయుడు అభివాదం తెలియజేశారు. ఈ వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి,



ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, సిఎం చంద్రబాబునాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని మహామాయే! నవరాత్రి వేడుకల్లో దుర్గామాతకు పూజలు



**తిరుపతి, సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల అవధూత దత్తాత్రేయ మందిరంలో దేవీ నవరాత్రి మహోత్సవాల్లో గురువారం ఉదయం దుర్గామాతను కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు, అర్చకులు వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ ,పవని విష్ణుకౌశిక్ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## స్వామి సేవలో రెండవరోజు సిఎం చంద్రబాబు

**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని గురువారం ఉదయం మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శించుకున్నారు. సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో బుధవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, తిరుమలేశుని ఆశీస్సులందుకున్నారు. గురువారం ఉదయం ఉపరాష్ట్రపతితో కలసి మరోసారి ఆయన శ్రీవారిని దర్శించుకుని, ఆనందంతో కనిపించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఛైర్మర్ బిఆర్‌నాయుడు ,ఈఓ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు ,స్వామివారి చిత్రపటం అందించారు. ఆలయం వెలుపల భక్తులకు నమస్కరిస్తూ అభివాదం చేశారు.



# సూపర్ 'సిక్స్' రగడ

**- వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై మండలిలో దుమారం**

**- సిఎంను కుప్పం ఎమ్మెల్యే అనడంపై టిడిపి సభ్యుల ఆగ్రహం**

**- వైఎస్సార్సీ సభ్యులు క్షమాపణ చెప్పాలని మంత్రుల డిమాండ్**

**సచివాలయం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ ఆరోపణ చేశారు. ఛాలెంజ్‌పై చర్చించేందుకు కుప్పం ఎమ్మెల్యే సిద్ధమేనా అని సవాల్ విసిరారు. దీనితో కూటమి సభ్యులు వైసీపీ సభ్యుడు రమష్ యాదవ్ క్షమాపణలు చెప్పాలని టిడిపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సీఎం గా ఉన్న చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యేగా మాట్లాడటం సీఎంను అగౌరపరచడమేనని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడిన మాటలను సమర్థించారుజగన్‌ను పులివెందుల ఎమ్మెల్యే అని అంటున్నారని, ఆయన మాజీ ముఖ్యమంత్రి అని టిడిపి సభ్యులకు తెలియదా అంటూ బొత్స పేర్కొన్నారు. గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకోవాలని సూచించారు. బొత్స వ్యాఖ్యలేను మంత్రుల అభ్యంతరం వ్యక్తంచేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు సీఎం చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అని సంబోధించారని రికార్డులు పరిశీలించి వైసీపీ సభ్యుడితో క్షమాపణలు చెపి ్పంచాలన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సభా నాయకుడని ఆ విషయాన్ని వైసీపీ సభ్యుల ఎలామరి ్చపోతారన్నారు. చైర్మన్ కొయ్యే మోషన్ రాజు రికార్డుల పరిశీల కోసం శాసనమండలి ని వాయిదా వేశారు. మండలి చైర్మన్ మాట్లాడుతూ సభ్యుడు రమేష్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. సభ్యుడు వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. సభా నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. భీమవరంలో అవగాహన సదస్సు పెడదామని మంత్రులు, సభ్యులు రావాలన్నారు. సభ్యులకు ఏదైనా తెలియకపోతే నేర్చుకోవడంలో తప్పులేదన్నారు. సభ్యులు గౌరవంగా వ్యవహరించాలని కోరారు. సూపర్ సిక్స్‌లపై లఘుచర ్చ రేపటికి వాయిదా

# తమిళనాడుకు తరలిస్తున్న వంద కిలోల గంజాయి పట్టివేత

**- మదురైకు అక్రమ రవాణా - శాంతిపురం వాసులు అరెస్ట్**



తమిళనాడు పోలీసులకు పట్టుబడిన నిందితులు

**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** తమిళనాడు రాష్ట్రం మధురైకు అక్రమంగా వంద కిలోల గంజా యిని తరలి స్తున్న ముగ్గురు వ్యక్తులను తమిళ నాడు రా ష్ట్రం కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు పోలీసులకు పట్టుబడిన వారిలో ఇద్దరు శాంతిపురం మండల వాసులు మరో తమిళనాడు వ్యక్తి ఉన్నట్లు సమాచారం. తమిళ పోలీసులు నిందితులను అదుపులో తీసుకుని గంజాయి, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీకి చెందిన వేణుగోపాల్ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై ఇదివరకే ఒడిషా రాష్ట్రంలో కేసులు నమోదై జైలుకు సైతం వెళ్లి వచ్చాడన్నారు. మధురై నుంచి ఇతనికి వంద కిలోల గంజాయి ఆర్డర్ రావడంతో వేణుగోపాల్, కడపల్లికి చెందిన హరికృష్ణ, తమిళనాడుకు చెందిన వెల్లపాండి అనే ముగ్గురు ఓ టాటా సుమో వాహనంలో గంజాయి తరలిస్తూ మరో టువీలర్‌లో మధురైకు వెళ్తున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తమిళనాడు రాష్ట్రంకృష్ణగిరి జిల్లాలోని మహరాజకడై ప్రాంతంలో కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వంద కిలోల గంజాయితో పాటు సుమోవాహనం, టువీలర్‌ను తమిళనాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా శాంతిపురం మండలం ఎద్దులపల్లికి చెందిన మరో వ్యక్తి సైతం గతకొన్ని నెలల క్రితం గంజాయి తరలిస్తూ ఒడిషా ప్రాంతంలో పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.

# చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## తండ్రి కూతురు దుర్మరణం

**చిలకలూరిపేట, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని జాతీయ రహదారిపై తాతపూడి వద్ద బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ కేదర వెంకటకిషోర్ (42) వారి కుమార్తె అశ్విత (7) మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ కేదర వెంకటకిషోర్ తన భార్య డాక్టర్ అన్నాశ్వేత, కుమార్తె అశ్విత, మరో ముగ్గురు పిల్లలలో కలసి తిరుపతినుంచి గుంటూరుకు బుధవారం రాత్రి బయలుదేరారు. కాగా బుధవారం వేకువఝామున సమయంలో తాతపూడి గ్రామం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో డాక్టర్ వెంకట కిషోర్, ఆయన కుమార్తె అశ్విత సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు ముందుబాగం పూర్తిగా దెబ్బతిన్నది. కాగా కారులో ప్రయాణిస్తున్న వెంకటకిషోర్ భార్య డాక్టర్ అన్నాశ్వేత మరో ముగ్గురు పిల్లలకు

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

E-PROCUREMENT TENDER NOTICE

No.09/HOD/UG&F/ADCL/2025-26, Dt. 22.09.2025

| S.No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Greenery on the Central median of NH-16 - Kanaka Durgamma Varadhi – Peddakakani (20 kms) and one year maintenance. | Rs. 648.35 Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap e-procurement" portal from 26.09.2025 to 10.10.2025, 3.00 PM and due date for submission of Bid on 10.10.2025 up to 3.30 PM, bid opening is on 10.10.2025 @ 4.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.

Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada

# కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించిన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా



డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరిస్తున్న దృశ్యం

**విజయవాడ క్రైం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా గురువారం ఆధునికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా దసరా, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలకు సంబంధించి బందోబస్థు ఏర్పాట్లపై పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమేరాల ద్వారా బందోబస్థు ఏర్పాట్ల గురించి కొత్తగా ఎఐ ఆధారిత కెమేరాల ఏర్పాట్ల గురించి, రద్దీ పెరిగిన సమయంలో తీసుకునే చర్యల గురించి, హోల్డింగ్ ఏరియాల గురించి, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్ల గురించి సిపి రాజశేఖరబాబు ఈ సందర్భంగా డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరించారు. బందోబస్థు ఏర్పాట్లపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్థు విధులు నిర్వహించే విధంగా చేయాలని సూచనలు చేశారు. దసరా, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.

ZUARI FARMHUB LTD.
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన

సాధారణ ప్రజానీకానికి మేము సంతోషిస్తూ తెలువుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నారు.

FarmHUB

| | Grades | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Specification / Composition | NPKSMg with Micronutrients 20:10:10:02:02 | NPK with Micronutrients 10:0:40 | NPKSMg with Micronutrients 16:08:16:02:02 | NPK 18:46:0 | NPK 05:55:17 | NPKS with Micronutrients 18:12:15:02 | NPKS with Micronutrients 12:06:28:05 | PK 00:40:40 | PK 00:48:47 | PK 00:42:47 with Micronutrients | NPK 0:09:46 | NPK with Micronutrients 10:09:16 | NPK 10:15:35 | NPK 7.5:32:32 |
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 20.0 | 10.0 | 16.0 | 18.0 | 5.0 | 18.0 | 12.0 | - | - | - | - | 10.0 | 10.0 | 7.5 |
| 3 | Water soluble Phosphorous (as P2O5) per cent by weight, minimum | 10.0 | 0.0 | 8.0 | 46.0 | 55.0 | 12.0 | 6.0 | 40.0 | 48.0 | 42.0 | 9.0 | 9.0 | 15.0 | 32.0 |
| 4 | Water soluble Potassium (as K2O) per cent by weight, minimum | 10.0 | 40.0 | 16.0 | - | 17.0 | 15.0 | 28.0 | 40.0 | 47.0 | 47.0 | 46.0 | 16.0 | 35.0 | 32.0 |
| 5 | Sodium (as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | 2.0 | 5.0 | - | - | - | - | 2.0 | - | - |
| 8 | Magnesium (as MgO) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 9 | Calcium (as CaO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 10 | Zinc (as Zn) per cent by weight, minimum | 0.0 | - | - | - | - | 1.0 | - | - | - | - | - | - | - | - |
| 11 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | 2.8 | - | - | - | - |
| 12 | Boron (as B) per cent by weight, minimum | 0.1 | 0.5 | 0.5 | - | - | 0.2 | 0.1 | - | - | - | - | 0.003 | - | - |
| 13 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 0.001 | - | - |
| 14 | Total chloride (as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 15 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 16 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 17 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |


ఎవరు మహాబలశాలి అయినప్పటికీ, కోమల హృదయం కలిగి ఉంటాడో అతడే నిజమయిన మానవుడు, ధీరుడు.

- స్వామి వివేకానంద

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమైనవారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షలకుపైగా మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్ల కాలంలో రెండు లక్షల అరవైఒక్కవేల మంది బాలికలు, మహిళలు అదృశ్యం కాగా తెలంగాణలో ముప్ఫైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమైనట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల మందికి పైగా మహిళలు, ఏడువేలతొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. అయితే అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం మంది తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారని, ఈ విషయం సంబంధిత వ్యక్తులు పోలీసులకు తెలియచేయకపోవడంతో రికార్డుల పరంగా అదృశ్యాలు అలాగే మిగిలిపోతున్నాయని పోలీసు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. అదృశ్యమైనవారిలో కొందరు చిన్నారులు అక్రమ రవాణా ముఠాకు చిక్కుతుండగా మరికొందరు వ్యభిచార కూపంలో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్నిరాష్ట్రాల కంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2021నుంచి 2024వరకు ముప్ఫైఒక్క వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. సగటున ఇరవైఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు రోజుకు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదృశ్యమైన కేసులను చేధించడంలో పోలీసులు అంత శ్రద్ధచూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యంచేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. గత యేడాది కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరి చుట్టూ తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలోఉన్నట్లు పోలీసులు గుర్తించి తీసుకువచ్చారు. దీంతో న్యాయస్థానాలైనా, లేక అధికారంలో ఉన్న పెద్దలైనా పట్టించుకుంటే తప్ప ఫలితం ఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. అయితే పోలీసులు ఇటీవల తీసుకుంటున్న చర్యలుసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అదృశ్యమైన కొన్ని గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకొని బాలబాలికలను విడిపిస్తున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అపహరిస్తున్న నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకొని మళ్లీమళ్లీ అలాంటి కిడ్నాప్‌లకు పాల్పడకుండా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారికి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలు మిస్స్ అయితే ఆ కుటుంబంఅంతా ఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు, కుటుంబ సభ్యులు ఎక్కడ ఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తున్నది. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కుటుంబాలు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయో చెప్పలేం. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాలు అయితే చనిపోయిన తిథిని, తేదీని గుర్తుంచుకొని పిండప్రదానం లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. మరికొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులకైతే వర్ధంతి పేరున సభలు, సమావేశాలుపెట్టి వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైతే నెలల తరబడి ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికిఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారో, తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలంగాణలో ట్రాన్స్ పోర్ట్ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారి ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైపోయారు. రెండు దశాబ్దాలు దాటిపోయినా నేటికీ ఆయన ఆచూకీ కన్పించలేదు. కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆయనకుమారుడు అదృశ్యమైనారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. ఇలా ఎందరో మిస్స్ అయ్యారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరమైతేచట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# ప్రపంచ దేశాల మధ్య అమెరికా వెనుకడుగు తప్పదా!

***రష్యా అమెరికాతో సఖ్యతచాలుఅన్నట్లు ఈమధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంత కాలం విదేశీ వ్యవహారాలల్లో స్తబ్దుగా ఉండే అవకాశాన్ని కూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాలకోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నంచేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్నిదేశాలనూ, తమప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు.***



రావులపాటి సీతారాం రావు

నవ్వుకొనే విషయమే అయినా, ట్రంప్ దెబ్బకు అమెరికా వరుల గిరాకీ ఇండియాలో తగ్గిందన్న వార్త చేదునిజంగానే ఉంటుంది. షేర్ మార్కెట్ లాభాలూ నష్టాలతో మానవ సంబంధాలను ముడిపడేట్లు చేసిన డొనాల్డ్ ట్రంప్ చరిత్రలో చాలాకాలం మననంలో ఉంటారు. ఉరుము ఉరిమి మంగలం మీదపడ్డట్లు ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్ ఆర్థిక స్థితిగతులను శాసించే చర్యగా ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అంటున్నా, భారత ప్రధాని మాత్రం మన కాళ్లమీద మనం నిలబడే శక్తి కనీసం ఇప్పుడైనా తెచ్చుకోవాలని జ్ఞాపకం చేయటం అర్థవంతంగా ఆచరించే విధంగానే ఉంది. అంత మాత్రాన ప్రధాని మోడీతోసహా అంతకు మునుపు అధికారంలో ఉన్న నాయకులు భారత్ ఆర్థిక ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించటం హేతుబద్ధంగా ఉండదేమో! ఏ దేశ విధానాలైనా ఆదేశ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. వలసవాదుల నుంచి విముక్తి పొందిన యు.యస్.ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) బహు తక్కువ జనాభాతో స్వతంత్ర దేశంగా అవతరించింది. అయినా ఎక్కువ విస్తీర్ణం గల భూభాగాన్ని ఆర్థికవనరులను ఉత్పత్తి చేసేవిధంగా కాలక్రమేణా మార్చుకుంది. అంతేగాదు మానవ వనరులు అభివృద్ధికి ముఖ్యమని భావించి, తమ దేశంలోకి అందరూ ఆహ్వానితులేఅన్న దార్శనికతతో ఇతర దేశస్థులను నిండు మనసుతోఆహ్వానించి, తద్వారా దేశాభివృద్ధిని అన్ని విధాలా సాధించుకోగలిగింది. ముఖ్యంగా డాలర్‌ను సంపదకు ట్రేడ్ మార్కెట్‌గా గుర్తింపు తెచ్చుకొని ఇతర దేశాలు సహాయ సహకారాలతో అభివృద్ధి చెంది, సరైన నాయకత్వంతో శ్రమించి అగ్రరాజ్యంగా ప్రత్యేక స్థానాన్ని కొన్ని సంవత్సరాలలోనే సాధించుకోగలిగింది. అందుకు ఆ దేశ ప్రజలూ, నాయకులూ అందరూ అభినందనీయులే. అంతవరకు బాగానే ఉంది. అటు తర్వాతతమతో సమంగా కమ్యూనిస్టు దేశాలు మొదలు యుయస్‌యస్‌ఆర్, తర్వాత చైనా అగ్రరాజ్యాలుగా దాదాపు సమస్థాయిలో అభివృద్ధి చెందిన తర్వాత ప్రపంచ రాజ్యాధినేతగా అన్ని దేశాలనూ చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే కాంక్షతో ఈ దేశాల మధ్య పోటీ ద్విగుణీకృతమైంది. అప్పుడే అలీన విధానంతో భారత్, జవహర్‌లాల్ నాయకత్వంతో కొన్ని ఆసియా, అరబ్ దేశాలతో జమకట్టి కోల్డ్‌వార్‌కు అడ్డుకట్ట వేయగలిగింది. ఎప్పుడైతే సోవియెట్ యూనియన్ చిన్నాభిన్నమైందో, అమెరికా పైచేయి సాధించటానికి అర్రులు చాచింది. చైనా కూడా ఆర్థికంగా బలపడి అటు అమెరికాకు, ఇటు బలహీనపడిన రష్యాకూ సవాలు విసిరే స్థాయికి ఎదిగింది. డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎంపిక అయ్యేంతవరకు విభిన్న దేశాల మధ్య ఉన్న ఘర్షణలూ, పొరపొచ్చాలు (ఉదాహరణకు ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణలు) అగ్రదేశాల మధ్య రాజకీయ పోరుకు దారి తీయలేదు. రష్యాతో విడిపోయిన ఉక్రెయిన్ అమెరికా పంచన చేరగానే అమెరికాకు ఉక్రెయిన్ గనుల మీద కన్ను పడింది. రష్యాతో ఘర్షణలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌ను అమెరికా దగ్గరకుతీసి అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఇజ్రాయిల్ కూడా అమెరికా అండ చూసుకొని గాజా భూభాగాన్ని ఆక్రమించుకొని పాలస్తీన్‌లను దెబ్బ తీసే ప్రయత్నంలో పడింది. ట్రంప్ చట్టాలను లెక్క చేయకుండానే కాంగ్రెస్‌ను ప్రత్యేకంగా హౌస్ ఆఫ్ రిప్రజెంటే



టీవ్స్‌ను తన విధానాలకు అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నాలు చేసుకోవటంలో కొంత విజయం సాధించారు. స్పీకర్ ఆఫ్ ది హౌస్ కూడా అడుగులకు మడుగులొత్తే ధోరణి కనపరుస్తున్నట్లు అమెరికాలోని రాజకీయ వర్గాల భావన. అమెరికా దేశంలోని ప్రజలు ఇంకా ట్రంప్ నిష్ప్రయోజకత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నట్లు లేదు. ప్రపంచ అవనిక కొంచెం కొత్తగా, గజిబిజిగా కనపడుతున్న మాట నిజం. నిన్నమొన్నటి దాకా చైనా, పాకిస్థాన్‌కు అండగా ఉంటూ భారత్‌ను శత్రుదేశంగా దూరంచేసుకుంది. రష్యా, ఉక్రెయిన్‌తో తల మున్కలయి, పాత స్నేహితుల ఇబ్బందులు పట్టించుకోలేని పరిస్థితిలో పడింది. అమెరికా ట్రంప్ అడ్డగోలు వ్యవహారాలతో మొదటిసారి అమెరికా విదేశాంగ విధానాన్ని ఎవరికీ అర్థంకాని రీతిలో తలకిందులు చేసి చిన్న పిల్లవాడు గెంతులేసినట్లు నేనే ఎన్నో యుద్ధాలను ఆపాను! నావల్లే చాలా మంది మరణావస్థ నుంచి తప్పించుకున్నారు. అందుకని నోబెల్ బహుమతి నాకు లభించినా ఎవరూ ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని బింకాలుపోతున్నాడు. రష్యా, చైనాలు ప్రపంచపరిస్థితుల్లో సమతుల్యత కోల్పోయిన విధానాన్ని ఇప్పుడు గమనించినట్లయింది. అందుకే ఆసియాలో గట్టిపట్టుతో అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తున్న భారత్‌ను తమతో చేర్చుకొని అమెరికా అహంభావానికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. అందుకు అనుగుణంగా రష్యా, చైనా, భారత్‌ల మీద ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అర్థం లేనివని, తగు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరికలు చేస్తున్నది. ట్రంప్ యధావిధిగా ఎంతో సహాయకారిగా ఉన్న తనను కాదని భారత్, రష్యా, చైనాల పంచన చేరి మోసానికి పాల్పడుతున్నదని యూరప్ దేశాల సహాయ సానుభూతులకోసం ప్రయత్నిస్తున్నారు. ఇజ్రాయెల్ గాజాతో యుద్ధాన్ని ఆపకుండా వెస్టబ్యాంక్‌లో సెటిల్‌మెంట్స్ సంపాదించుకొనేందుకు ముందు ముందుకుపోతే, యూరప్ దేశాలు ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఆపేసే అవకాశం ఉంది. వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్యుపై చేసుకోకుండా 'రెడ్‌లైన్'ను యూరప్ దేశాలు ప్రకటించొచ్చు కూడా. నెతన్యాహు, ఇజ్రాయెల్ అధినేత గోడ మీద రాతను చూడటం లేదు. అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం, అమెరికా బలహీనపడుతున్న ఈ తరుణంలో సంభవించే అవకాశం ఉంది. యుద్ధాలలో గెలుపు వాకిటనే ఓటమి కూడా ఉంటుంది. ఇజ్రాయెల్ ఎన్నో సాహసోపేతమైన ఘర్షణలను ఎదుర్కొని విజయాలను సాధించింది కానీ ఎల్లకాలమూ విజయం దక్కటం కష్టమే. గతంలో యూరప్, అమెరికాతో సహ ఇజ్రాయెల్‌కు అండగా నిల్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనపడటంలేదు. ఫ్రాన్స్, ఇంగ్లండ్ దేశాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒంటెద్దుపోకడలను సహించే స్థితి కనుమరుగవుతున్నది. ఆసియా దేశాలలో భారత్, చైనా ఒకటిగా ముందడుగు వేసే పరిస్థితులు తాత్కాలికమే అయినా, కనపడుతున్నాయి. రష్యా అమెరికాతో సఖ్యత చాలుఅన్నట్లు ఈ మధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంతకాలం విదేశీ వ్యవహారాలల్లో స్తబ్దుగా ఉండే అవకాశాన్నికూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాల కోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నం చేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్ని దేశాలనూ, తమ ప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు. ●

# గర్భ నిరోధకతపై అవగాహన అవసరం

ఆర్. కిష్టయ్య

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, యువత శక్తి, సమాజ అభివృద్ధి గురించి అవగాహన పెంపొందించే ప్రధాన దినంగా గుర్తించబడింది. ఈ దినోత్సవం ప్రధానంగా గర్భనిరోధక పద్ధతుల సురక్షిత, సమర్థవంతమైన వినియోగం, వ్యక్తిగత జంట హక్కులపై దృష్టిసారించడం కోసం ఏర్పాటు చేయబడింది. గర్భనిరోధక పద్ధతుల అవగాహన కేవలం వ్యక్తిగత సమస్యలకు పరిమితం కాకుండా సమాజం, దేశ స్థిరత్వానికి కూడా కీలకంగా ఉంది. భారతదేశంలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన అవగాహన ప్రాచీనకాలం నుంచే ఉంది. ఆయుర్వేద గ్రంథాలలో ఫర్టిలిటీ నియంత్రణ, మూలికల ఆధారిత గర్భనిరోధక పద్ధతులు వివరంగా వర్ణించబడ్డాయి. మహాభారత, రామాయణ వంటి ప్రాచీన కాలంలో కూడా కుటుంబ పరిమాణాన్ని నియంత్రించడంలో వ్యక్తిగత బాధ్యత, సమాజ పరిమితుల ప్రాధాన్యం ప్రస్తావించబడింది. 20వ శతాబ్దంలో, జనాభా విస్తరణ, మహిళాఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రధాన సమస్యలుగా మారడంతో, అంతర్జాతీయంగా గర్భనిరోధక అవగాహనపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రారంభమైంది. 2007లో సెప్టెంబర్ 26ని ప్రపంచ గర్భనిరోధక దినోత్సవంగా ప్రకటించింది. గర్భ నిరోధక పద్ధతులు మూడు ప్రధాన వర్గాల్లో విభజించవచ్చు. హార్మోనల్ పద్ధతులలో గర్భనిరోధక పిల్‌లు, ఇంజెక్షన్‌లు, ఇంప్లాంట్‌లు ముఖ్యమైనవి, ఇవి హార్మోన్ల మార్పుల ద్వారా గర్భసాధ్యాన్ని నిరోధిస్తాయి. ప్రకృతి ఆధారిత పద్ధతులలో ఫర్టిలిటీ అవేర్‌నెస్, చక్రగణన, శరీర ఉష్ణోగ్రత పద్ధతులు ఉన్నాయి, వీటిని జాగ్రత్తగా ఉపయోగిస్తే గర్భనిరోధకత సాధ్యమవుతుంది. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలలో సుమారు 60 శాతం మంది సురక్షి త గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తారు. అయితే అభివృద్ధి చెందని కొన్ని దేశాల్లో ఈసంఖ్య 30శాతం కన్నాతక్కువ. భారత్‌లో స్త్రీలలో సుమారు 58 శాతం మంది మాత్రమే సురక్షిత గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తున్నారు. 2015లో ఇది 50 శాతం మాత్రమే ఉండటం, క్రమంగా మార్పు జరుగుతున్నదని సూచిస్తుంది. గర్భనిరోధక పద్ధతులవినియోగం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, యువత ప్రగతికి కీలకంగా మారింది. అసురక్షిత గర్భనిరోధకత, అనూహ్య గర్భస్రావాలు, గర్భపాతం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. పిల్లల సంఖ్యను నియంత్రించడం ద్వారా ప్రతి పిల్లకు సరైన పోషణ, విద్య, వైద్య సౌకర్యం లభిస్తుంది. అలాగే, కుటుంబ వ్యయం, వైద్య ఖర్చులు సమర్థవంతంగా విభజించవచ్చు. సురక్షిత గర్భనిరోధక పద్ధతులు యువతకు చదువు, కెరీర్ అవకాశాలను తగ్గకుండా పెంపొందిస్తాయి. భారతదేశంలో కుటుంబ సంక్షేమ, గర్భనిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఇంప్లాంట్, శిక్షణా వర్క్‌షాప్‌లు అందించడం జరుగుతుంది. ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్, వైద్య పాఠశాలలు ద్వారా మహిళలు, యువతకు అవగాహన కల్పించబడుతుంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల లోపలి విద్య, సాంప్రదాయ పరిమితుల కారణంగా అవగాహన ఇంకా తక్కువగా ఉంది. ఈ కారణంగా, తల్లితనం రేటు, బాలికల ఆరోగ్యం, మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లు, సదస్సులు, సామాజిక మీడియా ప్రచారాలు, పబ్లిక్ క్యాంపెయిన్‌లు జరుగుతాయి. యువత, మహిళలు, కుటుంబాలు, వృద్ధులు, సర్వసాధారణ ప్రజలకు సులభంగా, స్పష్టంగా సమాచారం అందించడానికి కృషి జరుగుతుంది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి వ్యక్తికి అందించే ముఖ్య సందేశం, ప్రతి వ్యక్తి, ప్రతి జంట గర్భనిరోధక పద్ధతుల గురించి అవగాహన కలిగి, వాటిని సురక్షితంగా ఉపయోగించడం అనేది వారి హక్కు. ఇది మహిళా శక్తి, కుటుంబ సంక్షేమం, సమాజ అభివృద్ధికి మూలాధారం. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం కేవలం గుర్తింపు మాత్రమే కాదు. సురక్షి త, సమర్థవంతమైన, సులభంగా అందుబాటులో ఉండే గర్భనిరోధక పద్ధతులు సమాజానికి ప్రగతి, ఆరోగ్యం, మహిళా శక్తి, ఆర్థిక స్వావలంబన తీసుకొస్తాయి. ●

# పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించాలి

వి. వరదరాజు

ఆర్థిక సంస్కరణలు 1990లో ప్రవేశపెట్టాక విదేశీ పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామిక రంగం కొత్త చిగురు తొడిగింది. పరిశ్రమల ఆధునీకరణకు, సాంకేతిక సృజనలకు ద్వారాలు తెరుచుకొన్నాయి. దేశాన్ని ప్రపంచ విఫణితో కలిపాయి. ఈ కామర్స్, కంప్యూటర్ హార్డవేర్, సాఫ్ట్‌వేర్ రంగాలకు విదేశీ పెట్టుబడులు భారీగా తరలివచ్చాక, ఈ రంగాలు బాగా విస్తరించాయి. అధిక స్థాయిలో నాణ్యమైన ఉద్యోగాల కల్పన జరిగింది. 2023 నాటికి నేరుగా 54 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. పరోక్షంగా మరెన్నో అందించాయి. కానీ ఇటీవల విదేశీ పెట్టుబడుల ధోరణి మారింది. వాటి రాకకూడా తగ్గింది. ఇప్పటికీ ఇండియా పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది. కానీ వాటిలో అధిక భాగం తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే రంగాల వైపు మరలుతున్నాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు దూరంగా జరిగాయి. దేశీయ పారిశ్రామిక వేత్తలు కూడా విదేశాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపిస్తూన్నారు. ఈ ధోరణి దేశ పెట్టుబడి వాతావరణ ఆరోగ్యం క్షీ ణింప చేస్తోంది. ఇటీవల పెట్టుబడుల రాక ప్రోత్సహకరంగానే వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 81 బిలియన్ డాలార్లు వచ్చాయి. 2011 సంవత్సరంలో 46 బిలియన్లు వస్తే, అవి 2021 నాటికి 84.8 బిలియనల్లకు పెరిగాయి. ఇదే అత్యధిక పెట్టుబడిగా చెప్పవచ్చు. అప్పటి నుండి వీటి రాక మెల్లగా మందగించింది. 2023-24లో 71 బిలియన్లకు తగ్గింది. కోవిడ్ తరువాతి నాలుగేళ్ల కాలంలో స్థూల పెట్టుబడి సగటున 0.3 శాతం పెరుగుతూ వచ్చాయి. కానీ అదే కాలంలో డిజిన్వెస్ట్మెంట్, పెట్టుబడి తరలింపు బాగా పెరిగింది. సగటు తరలింపు 18 శాతం. పెట్టుబడులు రాకపోకల మధ్య అంతరం చాలా ఎక్కువగా వుంది. కరోనా తరువాతి కాలంలో ఇండియాకు 308 పైచిలుకు బిలయన్ డాలర్స్ వచ్చాయి. వచ్చిన దాంట్లో సగానికిపైగా మూలధనం వెనక్కి మరలిపోయింది. చాలా వేగంగా పెట్టుబడులు వెనుదిరుగుతుండడం వలన దీర్ఘకాల అభివృద్ధికి అవరోధమైంది. టాక్స్ ఆర్బిట్రేజ్, ట్రేడ్ బేస్డ్ మార్గాల్లో పెట్టుబడులు ఎక్కువగా మరలుతున్నాయి. ఆర్థిక సంస్కరణల తొలినాళ్లలో వచ్చిన మూలధనం ఎక్కువ కాలం నిలిచి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాడ్డాయి. ప్రస్తుతం వచ్చిన పెట్టుబడుల్లో ఆ కోవకు చెందినవి కేవలం 12 శాతంగా వున్నాయి. విదేశీ పెట్టుబడులు వేగంగా తరలిపోతున్నందున అర్థవంతమైన దేశభివృద్ధికి బాటలు పడటం లేదు. పారిశ్రామీకరణ, మౌలిక సదుపాయాలు, సృజనలకు నిరంతర పెట్టుబడులు అందుబాటులో లేనందున దేశ అభివృద్ధికి అవరోధంకలుగుతోంది. అలాగే దేశీయ పెట్టుబడులు బయటకు తరలిపోవడంకూడా మరో పెద్ద అడ్డంకి. 2011-12లో 13 బిలియన్ డాలర్లు వెనక్కు మరలితే, 2024-25లో 30 బిలియన్లు వెనుదిరి



గాయి. ఇక్కడి రెగ్యులేటరీ అసమర్థతలు, మౌలిక వసతుల కొరత, అనూహ్యమైన విధానం వలనే మేం సరిహద్దులు దాటిపోవలసి వస్తుందని పారిశ్రామిక వేత్తల ముక్త కంఠ ఫిర్యాదు. మూలధనం బయటకు తరలిపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోంది. ఉద్యోగ కల్పన బలహీనంగా ఉందని 2024 ఐయల్‌ఓ నివేదిక పేర్కొంది. 2020 జులై నుండి 2024 జులై మధ్యకాలంలో 49 వేలకు పైగా ఎంఎస్ఎంఇలు మూటపడ్డాయి. 3లక్షల 18వేల మంది ఉపాధిపోయింది. ఆవిష్కరణలు మొగ్గ తొడగడం లేదు. అభివృద్ధికి ఇంజనైన పారిశ్రామీకాభివృద్ధి కుంటుపడుతోన్నది. ప్రభుత్వం సంస్కరణలు చేపట్టాక స్వేచ్ఛావ్యాపార రేటింగ్ మెరుగైంది. ఐనప్పటికి అస్పష్ట నియంత్రణ, న్యాయపరమైన చిక్కులు, పాలనా లోపాలు వంటి నిర్మాణాత్మక అడ్డంకుల వలన పెట్టుబడుల అస్థిరత పెరుగుదలకు కారణాలఔతున్నాయి. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తల మధ్య పెరుగుతున్న ప్రవర్తన గమనిస్తే, ప్రభుత్వ విధానంలోలోతైన క్రమానుగుణ శూన్యత పొడసూపుతోంది. ఈ ధోరణిని ప్రభుత్వం త్రిప్పి కొట్టాలని భావిస్తే విధాన లోపాలను వేగంగా సరిదిద్దాలి. కేంద్రం దీర్ఘకాల పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలు చేయాలి. నియంత్రణలు సులభతరంకావింపు, సుస్థిర విధాన అవలంభన, మౌలికవనరులపై దృష్టి సారించాలి. ఇవే కాకుండా ఆధునిక పారిశ్రామిక అవరాలను తీర్చేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. దేశ పారిశ్రామిక అభివృద్ధికి మేలిమి మానవ వనరుల అభివృద్ధి అత్యంత ముఖ్యమని నిపుణులు గత కొంత కాలంగా చెబుతున్నారు. డిజిన్వెస్ట్మెంట్ పెరుగుదల, పారిశ్రామికవేత్తల ప్రాధాన్యతల మార్పు, మూలధనం దేశ ఎల్లలు దాటిపోవడం అంటే దేశ ఆర్థిక దృక్పథంపై పెట్టుబడిదారులకు నమ్మకం సడలడమే కాదా ! సింగపూర్, మరిషస్‌లు అధిక పెట్టుబడులు ఎలా రాబట్టగలుగుతున్నాయి? ఆ దేశాలు పన్ను వ్యూహంద్వారానే అవి ఆర్థిక ఆధిపత్య కేంద్రాలుగా ఏదిగాయి. దేశ పారిశ్రామిక రంగానికి స్థిరంగా మూలధనం అందించే అమెరికా, జర్మనీ, యుకెలు నేడు ముఖం చాటేస్తున్నాయి. ఆర్థిక సేవలు, ఎనర్జీ పంపిణీ, హాస్పిటాలిటి రంగాలకు మాత్రమే పెట్టుబడులు వస్తున్నాయి. ఈ రంగాలు కూడా జీడీపీ పెరుగుదలకు తోడ్పాడతాయి. కానీ పరిశ్రమలు, మౌలిక వసతులు, ఆధునిక సాంకేతికతలు అత్యంత ముఖ్య రంగాలు. ఇవి బహుళ ప్రయోజనకారులు. ఇవి సుస్థిరాభివృద్ధి కావిస్తాయి. నేడు దేశ స్థూల ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ఫ్.డి.ఐతో పెనవేసుకుంది. విదేశీ పెట్టుబడులు పలు ప్రయోజనాలు చేకూర్చుతాయి. ఇవి మూలధన వనరుగా నిలుస్తాయి, చెల్లింపుల సమతుల్యతా మద్దతు, ద్రవ్య పరిపుష్టి కలిగిస్తాయి. నికర విదేశీ పెట్టుబడులు క్షీణిస్తే ఆ ఖాతా నిర్వహణకు సంబంధించిన చిక్కులు, ద్రవ్య యాజమాన్య ఇబ్బందులు తలెత్తుతాయని రిజర్వ్‌బ్యాంకు హెచ్చరించింది. దేశానికి రావాల్సిన పెట్టుబడులు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఎగరేసుకుపోతున్నాయి. కారణాలు ఉన్నత స్థాయి పాలక, ఉద్యోగ వర్గాలకు తెలిసినవే. ఆయాదేశాల పన్నుల విధానం, మార్కెట్ సుస్థిరత, నైపుణ్య మానవ వనరులను కలిగి ఉండటమే. దశాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను ఆకార్షించే సుస్థిర విధానం అవసరం. ●

# ప్రజావాక్కు



## టీ.ఇ.టి.పై పునఃసమీక్ష పిటిషన్

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీ.ఇ.టి.) గురించి సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రంలో కొత్త చర్చ మొదలైంది. ఈ తీర్పు వల్లఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అనిశ్చితి ఏర్పడుతుందన్న భయంతో ప్రభుత్వంపునఃసమీక్ష పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించుకోవడం సమంజసం. టీ.ఇ.టి. అనేది విద్యా నాణ్యతకు కీలకమైన పరీక్ష. అయితే అర్హత ప్రమాణాలు, రిజర్వేషన్ విధానం, మూల్యాంకనంపై ఎప్పటికప్పుడు వివాదాలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. రాష్ట్రం పిటిషన్ దాఖలు చేయడం ద్వారా స్థానిక పరిస్థితులు, సామాజిక న్యాయం, విద్యా అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రయత్నిస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ట్రంప్ నోబెల్ శాంతికెలా అర్హుడు?

రెండో ప్రపంచ యుద్ధాన్ని అడ్డుకోవడంలో నానాజాతి సమితి చేతులెత్తేసినసమయంలో ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేసారు. ప్రపంచ దేశాలమధ్య ఘర్షణాత్మక వాతావరణంతలెత్తకుండా చూడటం, ప్రపంచశాంతి భద్రతలను పరిరక్షి ంచడం, స్నేహ సౌహార్ద్రాలతో మానవాళి యావత్తూసమిష్టిగాపురోగమించేలా చేయడంవంటివి ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు. వాటిని సాధించడంకోసం నిర్దేశించుకున్న అంతర్జాతీయ కట్టుబాట్లను అమెరికా కాలదన్నిన ఉదంతాలు అనేకం. అలాంటి అమానవీయ అగ్రరాజ్యాధిపతి అంతర్జాతీయ శాంతినోబెల్‌బహుమతికి అర్హుడననడం ట్రంపు మానసిక అంధత్వానికి ప్రబల నిదర్శనం.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలి

అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థలలో ఎన్నికలు జరగనున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీ ఎస్టీబీసీ మహిళలకు జనరల్ స్థానాలలో ఆయా నియోజకవర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యనుబట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లుగానే వికలాంగులకుకూడా 5శాతంరిజర్వేషన్ కల్పించాలి. వికలాంగులు ఓటువేసే యంత్రాలు గానే కాకుండా ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యే అవకాశాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## అమెరికాకు భారత్ దూరమవుతుందా?

నరేంద్రమోడీ తనకు ప్రియ స్నేహితుడిని అంటాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. అసలు స్నేహంలో గల లక్షణాలు ఆయనకు తెలిసినట్టు లేదు. తాను బాధపడుతున్నా స్నేహితుడికి కష్టాన్ని కలిగించకూడదనే ప్రాథమిక సూత్రం ఏ మాత్రం తెలియదు. తెలుసుకోవాలని లేదు. కొన్నిజీవితాలు అంతే. వారు బాగా బ్రతికేస్తారు. తెలియని మంచి విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస ఈ షన్మాత్రం కలుగదు. ట్రంప్ ఓ చిత్రమైన మనస్తత్వం గల వ్యక్తి. బహుశ ఇటువంటి చపలచిత్తుడైన అధ్యక్షుణ్ణి అమెరికా ఇంతవరకు చూసిఉండదేమో. సుంకాల మోత మోగుతూనే ఉంది. దీనికికారణం రష్యానుండి క్రూడ్‌ఆయిల్ భారత్ దిగుమతి చేసుకోవడం ట్రంప్‌కు ఇష్టంలేదు. భారత్ అమెరికా విదేశాంగమంత్రుల సమావేశంలో భారత్‌నువదులుకోబోమని మరోకసారి తెలియ జేయడం జరిగింది. ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోతే భారత్‌ను దూరం చేసుకుంటున్నట్టే అనుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వందేభారత్‌లో స్లీపర్ క్లాస్

భారతీయ రైల్వేశాఖ కొత్తగా రెండు స్లీపర్ క్లాస్‌తో వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లు కూడా భరించే అవకాశం లేదు. ఐతే విమాన ప్రయాణం కన్నా ఈ ధర చాలా తక్కువ. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితో ఉన్న వందేభారత్ రైలు టికెట్ ఛార్జీ , ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరం గమ్యం చేరే సదుపాయం హెచ్చు ప్రయాణీకులకు సాధ్యమవుతూ రాబడి పెంచే బహుళ ప్రయోజనం. తొలి దశలో అటువంటి రైలు నడిచిన తర్వాత అన్నివిధాల అనుకూలమైతే ఇతర రాష్ట్రాలకు సాధ్యమైన మార్గాలకు విస్తరించవచ్చు.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

## మెడిసిన్‌లను కనిపెట్టాలి

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన వ్యాధులైన క్యాన్సర్, బ్లడ్ ప్లెజర్, డయాబెటిస్, న్యుమోనియా, టైఫాయిడ్, థైరాయిడ్, డెంగీ , మలేరియా, తదితర దీర్ఘ కాలిక వ్యాధులకు తాత్కాలిక మెడిసిన్‌లకు బదులు ఆ వ్యాధుల పూర్తి నివారణకు మెడిసిన్‌లను ఫార్మాకంపెనీలు, శాస్త్రవేత్తలు కనిపెట్టాలి. తక్కువ సమయంలో పూర్తిగా నివారించే విధంగా మెడిసిన్‌లను కనిపెట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

26-9Pg5.qxd:26-9Pg5.qxd 1/1/02 5:48 AM Page 1



# జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాల తప్పుదారి

## పన్నుల దోపిడీ అంతా కాంగ్రెస్ హయాంలోనే

## లక్నో అంతర్జాతీయ ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రధానిమోడీ

**లక్నో, సెప్టెంబరు 25:** జిఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించిన మోడీ మాట్లాడుతూ మూడురోజుల కిందట జిఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జిఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్‌ఎంఇలకు రిటర్న్‌లను వేగవంతం చేస్తాయని ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు.

2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని, దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు.



2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటుఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చాక ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జీఎస్టీ రూ.35 మాత్రమేచెల్లించాల్సి ఉంటుందన్నారు.

2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జిఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు.

2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేలవరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని జిఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జిఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.



# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) ఆధ్వర్యంలో నూతనంగా అభివృద్ధి చేసిన మధ్యశ్రేణి రేంజ్ 'అగ్ని ప్రైమ్ క్షిపణి' పరీక్ష విజయవంతమైంది. ఈమేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఎక్స్' ఖాతాలో వీడియోను షేర్ చేశారు. డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యంగా భారత్‌వంటిదేశాలకు స్వల్ప, మధ్యస్థ, దీర్ఘశ్రేణి క్షిపణుల పరీక్ష అనేది సాధారణమే. అయితే ఇది సాధారణ క్షిపణి పరీక్ష కాదు. 2 వేల కి.మీ పరిధి కల్గిన అణ్వాయుధ సామర్థ్యం. గత అగ్ని ప్రైమ్‌ను భారతీయ రైల్వే లోకోమోటివ్ లాగిన్ లాంచ్ బెడ్ నుండి ప్రయోగించారు. ఈ ప్రయోగంతో రష్యా, అమెరికా, చైనా వంటి ఎలైట్ జాబితాలో భారత్ చేరింది. రైల్‌కార్ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేదా ఐసీబీఎంలను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. "ఈ రకమైన మొట్టమొదటి ప్రయోగం ప్రత్యేకంగా రూపొందించిన, రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుండి నిర్వహించబడింది" అని రక్షణ మంత్రి అన్నారు. ముందస్తు షరతులు లేకుండా రైలు నెట్‌వర్క్‌లో కదలగల సామర్థనయం ఉంది. ఇది తక్కువ ప్రతిచర్య సమయం, క్రాస్-కంట్రీ మొబిలిటీని అనుమతిస్తుంది అని రాజ్‌నాథ్ సింగ్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ విజయవంతమైన పరీక్ష భారత్‌ను ఆన్-ది-మూవ్ రైలు నెట్‌వర్క్‌ల నుండి క్యానిస్టరైజ్డ్ లాంచ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసిన ఎంపిక చేసిన దేశాల సమూహంలో చేర్చింది అని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

# పెళ్లికోసమే మతమార్పిడి అయితే చెల్లదు!

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు



**అలహాబాద్, సెప్టెంబరు 25:** వివాహం కోసం జరిపే మతమార్పిడి చట్టవిరుద్ధమని తేలితే, ఆ వివాహానికి ఎలాంటి చట్టబద్ధత ఉండదని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అలాంటి పెళ్లి దానంతట అదే రద్దయిపోతుందని, చట్టం దృష్టిలో వారు భార్యాభర్తలుగా పరిగణించబడరని స్పష్టం చేసింది. ఒక జంట వివాహానికి సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతానికి చెందిన చంద్రకాంత, ముస్లిం మతానికి చెందిన మహమ్మద్ బిన్ కాసీం అలియాస్ అక్బర్ ప్రేమించుకున్నారు.

పెళ్లి చేసుకోవడం కోసం చంద్రకాంత ఇస్లాం మతంలోకి మారినట్లుగా ఓ సర్టిఫికెట్‌ను సృష్టించారు. ఖాన్‌కారే ఆలియా అరిఫీయా అనే సంస్థ ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ ధ్రువపత్రం జారీ చేసినట్టుగా ఉంది. దాని ఆధారంగా మే 26న ఖాజీ వారికి ముస్లిం సంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు. అయితే, తమ కుమార్తెను మభ్యపెట్టి, నకిలీ సర్టిఫికెట్‌తో మతం మార్చి పెళ్లి చేసుకున్నారని చంద్రకాంత తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు, తమ వివాహంలో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఆదేశాలుఇవ్వాలని కాసీంకూడా పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం అసలు నిజాన్ని రాబట్టింది. విచారణలో భాగంగా ఖాన్‌కారే ఆలియా అరిఫీయా సంస్థను కోర్టు వివరణ కోరగా, తాము చంద్రకాంతకు ఎలాంటి మతమార్పిడి సర్టిఫికెట్‌ను జారీ చేయలేదని ఆ సంస్థ కార్యదర్శి స్పష్టం చేశారు.

దీంతో సమర్పించిన ధ్రువపత్రం నకిలీదని నిర్ధారణ అయింది. దీని ఆధారంగా మతమార్పిడే చట్టవిరుద్ధమైనప్పుడు, దానిపై ఆధారపడి జరిగిన వివాహం కూడా చెల్లదని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అయితే, ఆ జంట కలిసి జీవించాలనుకుంటే మరో మార్గం ఉందని కోర్టు సూచించింది. మతమార్పిడి అవసరం లేని ప్రత్యేక వివాహ చట్టం కింద వారు తమ పెళ్లిని రిజిస్టర్ చేసుకోవచ్చని, దాని ద్వారా తమ బంధానికి చట్టబద్ధత కల్పించుకోవచ్చని న్యాయస్థానం మార్గం చూపింది.



# బీహార్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జిగా ధర్మేంద్ర ప్రధాన్

## బెంగాల్‌కు భూపేందర్ యాదవ్, తమిళనాడుకు బైజయంత్ పాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు బిజెపి ఎన్నికల ఇన్‌చార్జీలను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేందద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా బీహార్‌లో విస్తృతంగా పర్యటిస్తూ అనధికారికంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారం నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే బిజెపి అగ్రనాయకత్వం ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించింది. ప్రధాన్‌తోపాటు కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, ఉత్తర్ ప్రదేశ్ మంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యలను సహ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. మరో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను పశ్చిమబెంగాల్‌కు ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఆయనకు తోడుగా, త్రిపుర మాజీ సిఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను నియమించింది. ఢిల్లీకి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండాకు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహుల్ పాండాకు సహాయకారి పనిచేయనున్నాడు.

# సౌదీ గ్రాండ్ ముఫ్తీ కన్నుమూత

**దుబాయి, సెప్టెంబరు 25:** సౌదీ సామ్రాజ్యానికి ఇస్లామిక్ వ్యవహారాల సలహాదారుగా సుమారు రెండు దశాబ్దాలకుపైబడి పనిచేసిన గ్రాండ్‌ముఫ్తీ షేక్ అబ్దుల్ అజజ్ బిన్ అబ్దుల్లా బిన్ మొహ్మద్ ఆల్‌షేక్ కన్నుమూసారు. సౌదీ సామాజిక సరళీకరణకు కృషిచేసిన ఇస్లామిక్ పండితునిగా ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. గ్రాండ్ ముఫ్తీగా ఆయన సున్నీ ముస్లిం ప్రపంచంలో కీలక పాత్రపోషించారు. మహిళలడ్రైవింగ్‌కుఅనుమతించడాన్ని సినిమా థియేటర్ల ప్రారంభాన్ని, సామాజిక సరళీకరణను సమర్థించారు. ఉగ్రవాదసంస్థల కార్యకలాపాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ముఫ్తీ మరణంతో సౌదీ అరేబియా ఒకగొప్ప విజ్ఞాన నిపుణుడిని కోల్పోయిందని సౌదీ రాజాస్థానం ప్రకటన విడుదలచేసింది.

# వితంతువు ఆస్తులు పిల్లలు లేకుంటే భర్త వారసులకే

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** హిందూ వారసత్వ చట్టంపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా భర్త, పిల్లలు లేకుండానే చనిపోతే, ఆమె ఆస్తి పుట్టింటి కుటుంబానికి కాకుండా భర్త వారసులకే చెందుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయంలో హిందూ సంప్రదాయాలు, వివాహ వ్యవస్థను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. హిందూ వారసత్వ చట్టం 1956లోని సెక్షన్ 15(1)(బి)ని సవాల్‌చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. పిటిషనర్ల వాదనలకు ముందు కొన్ని ముఖ్య విషయాలను గుర్తు చేసింది. "ఇది హిందూ వారసత్వ చట్టం. హిందూ అంటే ఏమిటి, హిందూ సమాజం ఎలా నియంత్రించబడుతుంది, దాని అర్థం ఏమిటో దయచేసి గుర్తుంచుకోండి. మీరు ఆ పదాలను ఉపయోగించడానికి ఇష్టపడకపోవచ్చు కానీ కన్యాదానం జరిగినప్పుడు ఒక మహిళకు గోత్రం మారుతుంది, పేరు మారుతుంది. ఆమెభర్తనుంచి జీవన భృతిని కోరగలదు" అని ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ నాగరత్న దక్షిణ భారతదేశంలోని కొన్ని సంప్రదాయాలనుకూడా ప్రస్తావించారు. "దక్షిణ భారతదేశంలో జరిగే వివాహాలలో.. ఒకగోత్రం నుంచి మరొక గోత్రంలోకి మారుతున్నట్లు ఆచారబద్ధంగా ప్రకటిస్తారు. మీరు ఈ వాస్తవాలన్నింటినీ విస్మరించలేరు" అని ఆమె అన్నారు. ఒక మహిళ వివాహం చేసుకున్న తర్వాత చట్టం ప్రకారం ఆమె బాధ్యత భర్త, అతని కుటుంబంపై ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆమె తన తల్లిదండ్రుల లేదా తోబుట్టువుల నుంచి జీవన భృతిని కోరలేదని గుర్తు చేసింది. ఒకమహిళ వివాహం చేసుకుంటే..చట్ట ప్రకారం ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. అలాగే భర్త, అత్తమామలు, పిల్లలు, భర్త కుటుంబమే ఉంటుందని కోర్టే సమాధానం కూడాచెప్పింది. ఆమె తన సోదరుడిపై జీవన భృతి పిటిషన్ దాఖలు చేయలేదని కూడా వ్యాఖ్యా నించింది. ఒకమహిళకు పిల్లలు లేనట్లయితే.. ఆమె ఎప్పుడైనా వీలునామా రాసుకోవచ్చని జస్టిస్ నాగరత్న తెలిపారు. ఈ చట్టం అన్యాయం, వివక్షతో కూడుకున్నదని సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదించారు. "ఒక పురుషుడు వీలునామా లేకుండా మరణిస్తే.. అతని ఆస్తి అతని కుటుంబానికి చెందుతుంది. మరి ఒకమహిళ పిల్లలులేనప్పుడు ఆమె ఆస్తి కేవలం ఆమె భర్త కుటుంబానికి మాత్రమే ఎందుకు చెందాలని ఆయన ప్రశ్నించారు. ఈ వాదనపై ధర్మాసనం స్పందిస్తూ న్యాయనిర్ణయాల ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న సంప్రదాయాలను మార్చడం సరికాదని హెచ్చరించింది.

# ఐరాసలో నాకు అవమానం..

## దర్యాప్తుకోసం సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం



**న్యూయార్క్, సెప్టెంబరు 25:** ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ సీరియర్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు చేశారు. ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి' అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవాచేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈలోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలన్నారు. అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ విడియోగ్రాఫర్ ట్రంప్-మెలానియాను ఎదుటినుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు. భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు. వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరబోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు. 'ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్' అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు.

# జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు సిట్ ఏర్పాటు: అసోం సిఎం మహంత

**గువాహతి, సెప్టెంబరు 25:** అస్సామీ గాయకుడు జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించేందుకు అస్సాం ప్రభుత్వం 10 మంది సభ్యులతో సిట్ ఏర్పాటుచేసింది. సిఐడి స్పెషల్ డైరెక్టర్ జనరల్ ఎంపి గుప్తా ఈ సిట్‌కు నేతృత్వం వహిస్తారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ ఆదేశాలు జారీచేసారు. గార్గ్ మృతికి సంబంధించి ఎవరి ప్రమేయం ఉన్నప్పటికీ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గార్గ్ మృతదేహంనుంచి సేకరించిన నమూనాలను సిఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపించామని సమగ్ర పరీక్షల నివేదిక వచ్చినతర్వాత మరింత వేగం పుంజుకుంటుందన్నారు. సిట్‌కు దర్యాప్తులో పూర్తిస్వేచ్ఛనిస్తున్నట్లు తెలిపారు. గార్గ్ తన స్నేహితులు, సహచరులతో ఈత కొడతుండగానే సముద్రంలో మునిగి చనిపోయారని చెపుతున్నారు. ఇందుకు సంబంధించి అస్సాంరాష్ట్రం మొత్తంగా కనీసం 54 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. దీనితో సిఎం గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. గాయకుడు, గీతరచయిత, నటుడు, చిత్రనిర్మాత అయిన 52 ఏళ్ల జుబిన్‌గార్గ్ ఈనెల 19 నుంచి 22వరకూ ఈశాన్య ఉత్సవాలు నిర్వహించేందుకు సింగపూర్‌కు వెళ్లారు. అస్సాం పారిశ్రామికవేత్త శ్యాంకను మహంతా ఈ వేడుకలను నిర్వహించారు. ఆరోగ్యం సజావుగా లేకున్నా గార్గ్‌ను ఈతకొట్టేందుకు ఎవరు అనుమతించారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిట్‌దర్యాప్తుపై గార్గ్ సతీమణి, ఫ్యాషన్ డిజైనర్ గరిమా సైకియా గార్గ్ స్పందించారు. అస్సాం ప్రభుత్వం, దర్యాప్తుపైనా తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.

# సంక్షిప్తంగా..

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడికి ఐదేళ్లు జైలు, లక్ష యూరోల జరిమానా



**పారిస్, సెప్టెంబరు 25:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. అంతర్జాతీయ వేదికపై లిబియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి బదులుగా అక్రమ నిధులు పొందడానికి గడాఫీతో ఒప్పందం కుదుర్చుకున్నారని సర్కోజీపై ఆరోపణలొచ్చాయి. చట్టవిరుద్ధమైన నిధులపై లిబియాతో నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టుగా దోషిగా తేల్చింది. ఐదేళ్ల జైలు విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది.లక్ష యూరోల జరిమానా విధించింది. అవినీతితో సహ ఇతర ఆరోపణల నుంచి సర్కోజీని నిర్దోషిగా ప్రకటించారు. గడాఫీతో అలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారని లేదా లిబియా పంపిన డబ్బు సర్కోజీ ప్రచార ఖజానాకు చేరుకుందని అనడానికి ఎటువంటి రుజువు లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. నికోలస్ సర్కోజీకి శిక్ష విధించడంఅంటే, అతను అప్పీలు దాఖలు చేయాలావద్దా అనే దానితో సంబంధం లేకుండా సర్కోజీ జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. కోర్టు తీర్పు అనంతరం నికోలస్ సర్కోజీ మీడియాతో మాట్లాడుతూ, తాను నిర్దోషినని, కోర్టు తనకు ఐదేళ్ల జైలు శిక్ష విధించిన తీర్పుపై అప్పీలు చేస్తానని అన్నారు.

## ఇండియాకు పెద్ద అభిమానినే కానీ..: అమెరికా మంత్రి క్రిస్‌రైట్

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమె రికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తెలిపారు. ఉభయ దేశాల మధ్య ఇంధన, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసే అంశంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్ రైట్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. 'నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఆ దేశమంటే మాకు చాలా ఇష్టం. ప్రపంచం లోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకునేందుకు మేం ఎదురుచూస్తున్నాం. అయితే, ప్రస్తుతం ఆ దేశం మరో విషయంలో (రష్యా చమురు కొనుగోలును ఉద్దేశిస్తూ) చిక్కుకుంది' అని క్రిస్ రైట్ అన్నారు.

## మిగ్ - 21 వీడ్కోలులో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** వాయుసేన తన ఒకప్పటి తురుపుముక్క మిగ్-21 ఫైటర్ జెట్లకు ఘనంగా తుది వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ పేరు వార్తల్లో నిలిచింది. వాయుసేన చీఫ్ ఎపి సింగ్‌తో పాటు చివరి సార్టిలో పాల్గొనే పైలట్లలో ఈమె కూడా ఒకరు. సెర్మోనియల్ ఫ్లైపాస్ట్‌కు నిర్వహించిన రిహార్సల్స్‌లో ప్రియాశర్మ పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే 23వ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21లు దీనిలో పాల్గొననున్నాయి. రాజస్థాన్‌లోని ఝున్‌ఝున్‌ను జిల్లాకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ తర్వాత తండ్రి అడుగుజాడల్లోనే నడిచి వాయుసేనలో చేరారు. తన బ్యాచ్‌లో ఆమె ఒక్కరే మహిళ కావడం విశేషం. 2018లో 2018లో దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ప్రియాశర్మ గ్రాడ్యుయేషన్ చేశారు.

## పదిరోజుల్లో కేజీవాల్‌కు ఇంటిని కేటాయిస్తాం: కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు పది రోజుల్లోగా ప్రభుత్వ నివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు. గురువారం వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరైన ఆయన జస్టిస్ సచిన్ దత్తాకు హామీ ఇచ్చారు. 'ఈరోజు నుంచి పది రోజుల్లోగా ఆయనకు (కేజ్రీవాల్) తగిన వసతి కేటాయిస్తాం. మీరు నా స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయవచ్చు' అని అన్నారు. కాగా, 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సిఎం పదవినుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీచేశారు. నాటినుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీసభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు.

## హాస్టల్ భవనంపైనుంచి దూకి ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**పాట్నా, సెప్టెంబరు 25:** ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు విద్యార్థులుఆరోపించారు. బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని చాంది ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటనజరిగింది. ముంగేర్ జిల్లాలోని బరియార్‌పూర్ బ్లాక్‌కు చెందిన ఇంజినీరింగ్ రెండో ఏడాది విద్యార్థిని 20 ఏళ్ల సోనమ్ కుమారి సివిల్ ఇంజనీరింగ్ చదువుతోంది. బుధవారంరాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతోపాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీవాహనంలో ఆమెను హాస్పిటల్‌కుతరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు.తర్వాత స్థానికఆసుపత్రికి తరలించగా అప్పటికేఆమెమరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

# సింధుజలాలు ఉత్తరాదికి మళ్లించే భారీ ప్రాజెక్టుకు శ్రీకారం



## డిపిఆర్ తయారీ ఎల్‌అండ్‌టికి అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరాది రాష్ట్రాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింధూ నదీ వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్రంలో మోడీ సర్కారు సిద్ధమైంది. సింధూ నదిపై భారీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 2029 ఎన్నిలకు ముందే సిద్ధం చేసే దిశగా అడుగులు వేస్తోంది. సింధూ నది వ్యవస్థలో భాగమైన సింధు, దాని ఉపనది బియాస్‌ను కలుపుతూ 14 కి.మీ పొడవైన సొరంగం నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధమవుతోంది. ప్రాజెక్ట్ సమగ్రనివేదిక తయారీ బాధ్యతలను ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి)కి అప్పగించారు. మొత్తం 113 కి.మీ. పొడవైన కాల్వ ద్వారా సింధూ నది జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా సమీక్షించినట్టు తెలుస్తోంది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య 1960లో సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత 'నీళ్లు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని పేర్కొంటూ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా భారత్ నిలిపివేసింది. అప్పటి నుంచి సింధూ నదీ జలాల వాటాను పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇవి కార్యరూపం దాల్చేలా ఇంటర్ బేసిన్ సింధు జలాల బదిలీ పథకం కింద ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత సవాల్‌గా నిలిచేది 14 కిలోమీటర్ల సొరంగం నిర్మాణం అని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాంటి సొరంగానికి పర్వత రాళ్లపై సవివరంగా అధ్యయనం అవసరం ఉంటుంది. రాళ్లు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సొరంగాన్ని పైపుల ద్వారా వేయాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వానికి డీపీఆర్ నివేదిక అందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. త్వరగా, సురక్షితంగా సొరంగ తవ్వకానికి బోరింగ్ మెషీన్లు, రాక్ షీల్డ్ టెక్నాలజీని వినియోగించాలని ప్రతిపాదించారు. జమ్మూ కశ్మీర్ కథువా జిల్లాలోని ఉఝా బహుళార్థకసాధక ప్రాజెక్ట్‌కు ఈ సొరంగాన్ని అనుసంధానం చేసి, రావి ఉపనది ఉఝా నదినుంచి నీటిని బియాస్ బేసిన్‌లోకి తరలిస్తారు. ఈ సొరంగంతో రావిబియాస్ సుట్లెజ్ వ్యవస్థ సింధు బేసిన్‌తో అనుసంధానమవుతుంది. దీని ద్వారా సింధూ నది జలాల్లో భారత్ తన వాటాను గరిష్టంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. అధికార వర్గాల అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూడు నుంచి నాలుగేళ్లు పడుతుందని, 2028 నాటికి సిద్ధం కావచ్చని అంటున్నారు. దీనికి రూ.నాలుగునుంచి ఐదువేల కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా.

26-09pg6exHMNWJQE.qxd:26-09pg6exHMNWJQE.qxd 1/1/02 5:51 AM Page 1





అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకరు అయ్యన్నపాత్రుడు

# అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల భవనం

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవనాన్ని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఉదయం ప్రారంభించారు. ఆ భవనంలో చీఫ్ విప్, విప్‌ల కోసం 16 క్యాబిన్‌లు, అదే విధంగా డైనింగ్, మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. భవన ప్రారంభ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాన్ని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ల సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు. సుమారు రూ.5 కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టగా కేవలం రూ.3 కోట్ల 67 లక్షల వ్యయంతో పూర్తి చేశారని వివరించారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయడంలో సహకరించిన మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మీడియా పాయింట్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ పి.నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, సూర్యదేవర, విప్పు ఆంజనేయులు, రెడ్డప్ప మాధవి, ఇతర శాసనసభ్యులు పాల్గొన్నారు.

# వైసిపి హింసను ప్రోత్సహిస్తోంది!



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగిందని టిడిపి ఎంఎల్‌ఏ యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ప్రజల్ని ఇబ్బందు లకు గురిచేశారని చెప్పారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు. పల్నాడు ప్రాంతంలో టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి కల్పించారన్నారు. శాంతిభద్రతలపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో యరపతినేని మాట్లాడారు. 'వైకాపా హయాంలో టిడిపి వ ు ఖ్య నే త ల ు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సోమిరెడ్డి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టారు. టిడిపి కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో దాదాపు 90 మంది కార్యకర్తలు హత్యకు గురవ్వగా... 250 మంది గాయ పడ్డారు. వందలాది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు.

# బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధికి చర్యలు



**- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గ్రోత్ సెంటర్‌లో అవకతవకలపై శాసనసభలో బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు. మినీ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే సహకరిస్తామన్నారు. వైకాపా హయాంలో అడ్డగోలుగా ఇచ్చిన యూనిట్లనను రద్దు చేస్తామని తెలిపారు. గ్రోత్ సెంటర్‌లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటును పరిశీలిస్తామని వివరించారు. ఇక శాసనమండలి ప్రశ్నోత్తరాల్లోను మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3,48,891 మంది ఉపాధి కల్పించామని, ఇందులో మెగా డిఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. దీనిని వైసిపి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయింపులు ద్వారా కల్పించిన ఉద్యోగాలు గురించి అడిగామని, మంత్రి ఇచ్చిన సమాధానానికి ఆ ప్రశ్నకు పొంతన లేదని వారు అన్నారు. దీనికి జవాబుకు ఇచ్చిన అనుబంధం 2లో 1,46,890 ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని పొందుపరిచామని మంత్రి భరత్ చెప్పారు. ఆ సమాధానం కూడా తమకు అందలేదని, తాము ఎన్ని ఉద్యోగాలు ఇప్పటిదాకా వచ్చాయో చెప్పాలని అడిగామంటూ వైసిపి సభ్యులు ఆందోళనకు దిగారు. ఆ సమయంలో కొంత గందరగోళం నెలకొంది. అంతకుముందు వైసిపి సభ్యులు మాధవరావు మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీకి రూ.42వేల కోట్లు, బిపిఎల్ అనే కంపెనీకి రూ.72 వేల కోట్లు ప్రోత్సాహకాల రూపంలో ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. కంపెనీలకు కల్పించే ఈ సబ్సిడీని ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తోందో చెప్పాలన్నారు. లులూ అనేది షాపింగ్ మాల్ అని, ఆ కంపెనీ మలేషియాలో ఇప్పటికే దివాలా తీసిందన్నారు. అలాంటి కంపెనీకి విశాఖపట్నం, విజయవాడల్లో అత్యంత ఖరీదైన స్థలాలను ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయించే సమయంలో స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# మహిళలకు గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి

● ఉచితంగా కుట్టుమిషన్, సర్టిఫికెట్ అందజేత ● గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా సాధికారితలో భాగంగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు రాష్ట్రంలోని వివిధ గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసన సభా సమావేశాల్లో ఆరో రోజు గురువారం ఎమ్మెల్యే బత్తుల బాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత పైవిధంగా సమాధానమిచ్చారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని, ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2019-24 మధ్య అప్పటి ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. మళ్లీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా, ఏపీ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి మహిళల జీవనోపాధి నిమిత్తం ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. 90 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళల కుట్టు శిక్షణ విజయవంతంగా నిర్వహిస్తున్నామని, శిక్షణ పట్ల మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలను ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) హాజరు తీసుకుంటున్నామన్నారు. మహిళల ఉపాధి కల్పనకు ఏపీ స్కిల్ డవలప్‌మెంట్‌తో కలిసి పనిచేస్తున్నా మన్నారు. పలు గార్మెంట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత సభకు వెల్లడించారు.

### దసరా నుండి దీపావళి వరకు
## జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై
# ప్రత్యేక ప్రచారం

**సచివాలయం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు అనగా దసరా నుంచి దీపావళి వరకు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జిఎస్టీ 2.0ప్రయోజనాలపై కార్యదర్శులకు అవగాహన కలి్పంచేందుకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్ళి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్

# స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుధ్య కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియ తిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు.



# ధైర్య లక్ష్మీదేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ ధైర్య లక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ధైర్య లక్ష్మీదేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వాములు, ఉభయకర్తలుగా పల్లమాల రమేష్ శ్రీలిత, పీర్ల పెంచల నరసయ్య యాదవ్ బ్రదర్స్, రాపూరి ప్రభాకర్ రెడ్డి అనిల సింగానిలు వ్యవహించారు.

### పూజతో దేవి కరుణా కటాక్షాలు

నవరాత్రులలో ఏకాగ్రతతో దేవిని పూజించడం ద్వారా అమ్మ కరుణా కటాక్షాలు లభిస్తాయని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో నాల్గవ రోజైన గురువారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహ లక్ష్మీదేవి, శ్రీ మహ సరస్వతీ దేవిలకు, శ్రీ మహ గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహ మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహ గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం,శ్రీ గురు దక్షిణా మూర్తి మూలమంత్ర హోమం, శ్రీ మేధా దక్షిణా మూర్తి హోమం, శ్రీ దత్తాత్రేయ హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమ గుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహ సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారం నిర్వహించి, అశ్వ వాహనంపై ఆశ్రమంలోని మాడవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.



పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో అమ్మవారికి మహ మంగళ హారతులు నిర్వహిస్తున్న దృశ్యం

# అరుదైన, ప్రాణరక్షక శస్త్రచికిత్స

**శ్వాసనాళం వరకు వ్యాపించిన పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్‌కి విజయవంతమైన శస్త్రచికిత్స**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఇటీవల 52 ఏళ్ల మహిళకు శ్వాసనాళం (ట్రాకియా) వరకు వ్యాపించిన అరుదైన, సంక్లిష్టమైన పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా కేసును శస్త్రచికిత్స ద్వారా మణిపాల్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. రక్తంతో దగ్గు (హీమోప్టిసిస్)తో ఆస్పత్రిని సంప్రదించిన ఈ రోగికి, మొత్తం థైరాయిడ్ గ్రంథి (టోటల్ థైరాయిడెక్టమీ), మధ్య మెడ లింఫ్ నోడ్ల తొలగింపు (సెంట్రల్ కంపార్ట్‌మెంట్ నెక్ డిసెక్షన్), శ్వాసనాళం భాగం తొలగింపు (ట్రాకియల్ రెసెక్షన్), తిరిగి కుట్టివేసే (ప్రైమరీ అనాస్టమోసిస్) వంటి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించారు. రోగిని మొదట రక్తస్రావం, శ్వాసలో ఇబ్బందులను పరిశీలించారు. సీటీ స్కాన్‌లో ట్రాకియాలో గడ్డ గుర్తించబడింది. మొదట ఇది ట్రాకియల్ అడినోకార్సినోమా అని అనుమానించగా, ఆపై వివరమైన ఇమ్యునోహిస్టో కెమిస్ట్రీ పరీక్షలు ఇది పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా అని నిర్ధారించాయి. పీఈటీసీటీ స్కాన్‌లో శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి లేనందున, శస్త్రచికిత్సే ఉత్తమ చికిత్స అని తేల్చారు. ఆంకాలజీ, పాథాలజీ, రేడియాలజీ, సర్జరీ నిపుణులు బృందం మణిపాల్ ట్యూమర్ బోర్డు సమీక్ష అనంతరం, శస్త్రచికిత్స జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించింది. ట్యూమర్ శ్వాసనాళంలోకి విస్తరించినప్పటికీ, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యింది. హిస్టోపాథాలజీ రిపోర్ట్ ప్రకారం ఇది అధునాతన దశలోని పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాఅని నిర్ధారించబడింది. మణిపాల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఇది తాము చేసిన అత్యంత క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఒకటి. పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాలో ట్రాకియల్ ఇన్‌వాల్‌మెంట్ చాలా అరుదు. శస్త్రచికిత్స నైపుణ్యంతో పాటు బహుళ విభాగాల సమన్వయం కలగలిసి పూర్తి ట్యూమర్ తొలగింపునకు, దీర్ఘకాలిక జీవనావకాశాలకు దోహదపడ్డాయి. రోగి వేగవంతంగా కోలుకోవడంలో, మా సమగ్ర క్యాన్సర్ సేవల నైపుణ్యాన్ని చూపిస్తుంది" అని అన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి త్వరగా కోలుకున్నారు. ఆపై మిగిలి ఉండే సూక్ష్మ కణాలను నాశనం చేయడానికి అధిక మోతాదు రేడియోధార్మిక అయోడిన్ (ఐఠి) చికిత్స అందించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత అరుదైన, అధునాతన స్థాయి క్యాన్సర్ కేసులను కూడా సుదీర్ఘ ప్రణాళిక, కచ్చితత్వంతో చికిత్స చేయగల సామర్థ్యం తమకు ఉందని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు.



# కూష్మాండ అలంకారంలో దుర్గమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్సవాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు, అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి విశేష సంఖ్యలో మహిళా భక్తులు హాజరౌతారని భావించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో సమీక్షించారు. చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఈశ్వరయ్యలకు సూచనలు చేస్తూ వచ్చిన భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే ప్రసాదాలు పుష్కలంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు. ఆలయాలు కళకళ లాడుతున్నాయి.

## నారా బ్రాహ్మణి రాహు, కేతు పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం నారాబ్రాహ్మణి మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. రాష్ట్ర ఐటి శాఖ నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కుమారుడు వేవాన్ష్‌లు స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ దక్షిణ గోపురం వద్ద డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్ సారథ్యంలో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి శ్రీకాళహస్తిలోని శిల్పకళను చేసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇక క్షేత్ర ప్రాశస్త్యం గురించి పూజారులను, వేదపండితులను అడిగి తెలుసుకున్నారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద ఆమెకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. తరువాత ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డిచే స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, ఏపీఆర్‌వో రవి, హరియాదవ్, వేదపండితులు కరుణాకర్ గురుకుల్, అర్ధగిరి ప్రభాకర్‌శర్మ, శ్రీనివాస గురుకుల్, అవినాష్‌లు తదితరులు పాల్గొన్నారు.



నారా బ్రాహ్మణికి స్వామి వారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## జీవనశైలి వ్యాధుల చికిత్సకు
# రూం నంబరు 222

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బోధనాస్పత్రుల్లో వైద్యసేవల కోసం వెళ్ళేవారు ఓపీ(అవుట్ పేషెంట్) గది నంబర్ల ఆధారంగానే ఆయా విభాగాలకు చేరుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో ఓపీ గది కేటాయిస్తుంటారు. అయితే జీవనశైలి సంబంధిత వ్యాధుల చికిత్సకు వెళ్ళే వారి కోసం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా '222' అనే ప్రత్యేక ఓపీ నెంబరుతో సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో ఉన్న బోధనాస్పత్రులన్నింటా ఈ సంఖ్యతోనే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లను నిర్వహిస్తున్నారు. అసంక్రమిత వ్యాధి బాధితులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, అస్పత్రులకు వచ్చేవారు గందరగోళానికి గురికాకుండా ఇలా చేస్తున్నారు. ప్రతి సోమ, బుధవారాల్లో ఊబకాయం, పోషకాహార లోపం, బీపీ, మధుమేహం తదితర జీవనశైలి సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందిస్తారు. వాటి బారిన పడకుండా వివిధ రకాల థెరపీలపై అవగాహన కల్పిస్తారు. ప్రతి మంగళ, గురువారాల్లో నోటి గర్భాశయ ముఖద్వార, రొమ్ము క్యాన్సర్ బాధితులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన క్యాన్సర్ అనుమానితులను నేరుగా ఇక్కడికి పంపించి నిపుణులతో పరీక్షిస్తున్నారు. ఈ యూనిట్‌లో సేవల కోసం బోధనాస్పత్రిలో ఓపీ చీటీ రాయించుకోనవసరం లేదు. ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన వారికి పీహెచ్‌సీ వైద్యులు ఓ పింక్ రిఫరల్ స్లిప్ ఇస్తారు. దానిని పట్టుకంని నేరుగా వచ్చేస్తే వైద్యులు చికిత్స అందిస్తారు.



విలేకరులతో మాట్లాడుతున్న చిత్తూరు ప్రీతం, వేలూరు నర్వీ ఆస్పత్రుల వైద్యులు

# చిత్తూరులో వేలూరు నర్వి ఆస్పత్రి వైద్య సేవలు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** తమిళనాడు వేలూరులో ప్రసిద్ధి చెందిన నర్వి ఆస్పత్రి వైద్య సేవలు ఇకపై చిత్తూరులో అందుబాటులోకి రానున్నాయని ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రీతం ఆస్పత్రిలో గురువారం వేలూరు నర్వి ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె రోగులు, గుండె సంబంధిత వ్యాధులు వున్న వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, నర్వీ హాస్పిటల్ కార్డియాక్ సర్జన్లు డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రేజార్జ్, నరంబిల్ సర్జన్ డాక్టర్ డాక్టర్ లోకేష్, విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పరిసర ప్రాంతాల నుండి తమిళనాడు వేలూరులోని నర్వి ఆస్పత్రికి అత్యధిక రోగులు చికిత్స కోసం వస్తుంటారని, వారి సౌలభ్యం కోసం ప్రీతం ఆస్పత్రిలో నర్వి ఆస్పత్రి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రతి నెలలో రెండు రోజులు నర్వి ఆస్పత్రి వైద్యులు ప్రీతం ఆస్పత్రిలో ఓపిలు నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. ఆపరేషన్లు వేలూరు నర్వి ఆస్పత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్వి ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, ప్రీతమ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరమట్టపల్లెలో హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్

**గంగవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి గురువారం చిత్తూరు జిల్లా గంగవరం మండలం సరమట్టపల్లెలో హెరిటేజ్ ఫుడ్స్ చిల్లింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం హెరిటేజ్ సంస్థ ద్వారా రోజుకు 18 లీటర్ల పాలను దేశంలోని 9 రాష్ట్రాల్లో 9వేల గ్రామాల నుండి 3లక్షల మంది రైతుల ద్వారా సేకరిస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లాలోనే రోజుకు 2 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామని వివరించారు. పలమనేరు, పరిసర ప్రాంతాల రైతుల సంక్షేమం కోసం ఈ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది మొదట 10 వేల లీటర్ల సామర్థ్యంలో ప్రారంభమై త్వరలో 20 వేల లీటర్లకు పెరుగుతుందన్నారు. మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టితో ఈ సెంటర్‌లో 100 శాతం మహిళలే పనిచేస్తారని ప్రారంభ దశలో 26 గ్రామాలకు సేవలు అందించి త్వరలో 60 గ్రామాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. గత 33 ఏళ్ళుగా హెరిటేజ్ సంస్థ ద్వారా సమయానికి పాల బిల్లులు చెల్లిస్తున్నామని, ఒక్క చిత్తూరు జిల్లాలోనే ఏడాదికి రూ.300 కోట్లకు పైగా పాల బిల్లులు అందజేస్తున్నట్లు వివరించారు. రైతు సంక్షేమం కోసం కంపెనీ ఉచిత జిపిఎ బీమా, పశుబీమా సేవలు, ఉచిత వైద్యశిబిరాలు, పశుదాణా సరఫరా, రుణ సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 27 కుటుంబాలకు బీమా క్లైమ్ రూపంలో రూ.32.11 లక్షల సహాయం అందించామన్నారు. హెరిటేజ్ పాలసేకరణ శాఖ అధిపతి రామ్మోహన్‌రావు, జోనల్ హెడ్ గోపాల క్రిష్ణన్, రైతు సంక్షేమ అధికారి భానోత్ శ్రీను, రీజనల్ హెడ్ సర్వోత్తమరెడ్డి ఆపరేషన్ హెడ్ హరిబాబు, ఏరియా మేనేజర్ ఆదినారాయణ, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

# పర్యాటక ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు

**- కొత్త పర్యాటక విధానం అమలుకు మార్గదర్శకాలు**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అనుసరించి పర్యాటక ప్రాజెక్టులను మొత్తం ఆరు క్యాటగిరీలుగా ప్రభుత్వం విభజించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా పేర్కొంది. రూ.కోటి నుంచి రూ.500 కోట్లకు పైగా పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని ఈ వర్గీకరణం చేసింది. ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాజెక్ట్‌ల్లో కనీసం 25శాతం స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. ఇప్పటికే ఉన్న ప్రాజెక్ట్‌లో కనీసం 25శాతం కొత్త స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. పెంపు జరిగితే వైవిధ్యమైన ప్రాజెక్టుగా పరిగణిస్తారు. ఈ ఉద్యోగాలు తప్పనిసరిగా ఏపీలోనే ఉండాలి. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మార్గదర్శకాల వివరాలతో పుస్తకాలు ఆవిష్కరించనున్నారు. పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం గత 15 నెలల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. పర్యాటక విధానాన్ని ప్రకటించడంతో పాటు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించింది. పన్నులు, విద్యుత్తు రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ తదితర అంశాల్లో పెద్ద ఎత్తున రాయితీలు ప్రకటించింది. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారు రాయితీలు ఎలా వినియోగించుకోవాలి. ఇందుకోసం జత చేయాల్సిన పత్రాలు, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందేందుకు అనుసరించాల్సిన విధానం తదితర వివరాలను మార్గదర్శకాల్లో పర్యాటక శాఖ పేర్కొంది.

# భయాన్ని తరిమివేయండి

**చీకటి అంటే భయం.జంతువులను చూస్తే భయం,గట్టిగా మాట్లాడితే భయం ఈ భయం అనే పదం మనం ప్రతి రోజు ఎవరి నోటనో వింటూ ఉంటాం.అసలు భయం అంటే ఏమిటి? దీనిని ఎలా అధిగమించాలి?**

భయం అనేది మనిషిలో చిన్నప్పటి నుండి కొన్ని విషయాలలో గూడుకట్టుకుని ఉండేదే తప్ప బయట నుంచి పనిచేసే శక్తి కాదు .భయం వలన మనిషి ఎన్నో అవకాశాలను కోల్పోతాడు. ప్రతి చిన్న విషయానికి భయపడే వ్యక్తి ఏ పని చేయాలన్నా అందుకు అనువైన వంకలు వెతుక్కుని ఆ పని చేయకుండా ఉంటాడే తప్ప తాను ఏమి నష్ట పోయాడో గ్రహించడానికి ప్రయత్నించడు.కొందరికి లిఫ్ట్ ఎక్కాలంటే భయం. నేటి ఆధునిక కాలంలో దాదాపు ప్రతి



అపార్ట్మెంట్లో లిఫ్ట్ ఉంటుంది. మరి భయం ఉందని ప్రతి సారి ఎవరు తోడు వస్తారు. దాని నుంచి బయట పడటానికి ప్రయత్నించాలి. ఎప్పుడైతే ప్రయత్నం మొదలు పెడతాడో క్రమంగా ఆ భయం అనేది పోతుంది. ఫలానా పని చేయాలని మనిషి మనసులో ఎప్పుడైతే దృఢంగా అనుకుంటాడో, అందుకు ప్రయత్నిస్తాడో అప్పుడతనికి అతనిలోని సపోర్ట్ సిస్టం సహాయపడుతుంది. కొందరు తమలోని భయాలు పోగొట్టుకోవడానికి ప్రయత్నం చేయరు. తమకు దీనివల్ల భయమో, ఎందుకు భయపడు తున్నామో తెలిసినప్పటికి వాటిని వదలలేని ఆసక్తత. తమ భయాలను వీడకుండా వాటిని సంతృప్తి పరుచుకుంటూ వుంటారు. నిరంతరం ఏదో ఒక భయంతో ఉండే వ్యక్తులు దేనిమీద ఆసక్తి లేకుండా నీరసంగా ఉంటారు. ఎవరినీ కలవకుండా పొడిపొడిగా మాట్లాడుతూ నిరాశావాదిగా ఉంటారు. మనిషిలో నెలకొనే అర్థం లేని భయాలు సాధారణంగా చిన్నతనంలోనే తల్లిదండ్రుల ద్వారా సంక్రమిస్తాయి. వయసు పెరిగేకొద్దీ,చదువు ,స్నేహితుల వల్ల కొందరిలో భయాలు పటాపంచలు అవుతాయి. సమాజంలో ఉండే మూఢనమ్మకాలు తోడై భయాలు పెరుగుతాయి తప్ప సమసిపోవు. భయాలతో వణికిపోయే వారు ప్రధానంగా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. అదేమిటంటే మనిషిలో అంతర్గతంగా శక్తి ఉంటుంది. దానిని పరీక్షించుకోనిదే ఆ శక్తి బయటపడదు. మనిషి తనకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి సిద్ధపడితేనె తన శక్తి సామర్థ్యాలు వెలికి వస్తాయి. మనిషి పూర్తిగా నిర్వీర్యం చేసే భయాల్ని పారదోలితే జీవితంలో కొత్త వెలుగులు కనిపిస్తాయి. కొత్త శక్తి వస్తుంది. ముఖ్యంగా మనిషిలో ఉండే సపోర్టింగ్ సిస్టం సంపూర్ణంగా సహకరిస్తుంది. అందుకే భయం మిమ్మల్ని జయించకముందే, మీరే భయాన్ని జయించండి. మనలోని భయాన్ని పారదోలి హుషారుగా ఈ పాట పాడుకుందాం...జయమ్ము నిశ్చయమ్మురా భయమ్ము లేదురాజంకు బొంకు లేక ముందు సాగిపొమ్మురా సాగిపొమ్మురా..

**- పాలపర్తి సంధ్యారాణి**

# స్ఫూర్తి నింపిన లెఫ్టినెంట్లు ..



ధైర్యం, శౌర్యం, సాహసం.. ఈ లక్షణాలన్నీ కనిపించేది సైనికుల్లోనే అవి తమలోనూ ఉన్నాయని నమ్మడమే కాదు, నిరూపించారీ మహిళలు. కుటుంబ స్ఫూర్తి అందుకుని ఒకరు, గుండెనిండా బాధని దిగమింగుకొని మరొకరు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ (ఓటిఎ)లో శిక్షణ పూర్తిచేసుకున్నారు. 155 మందిలో 25మంది మహిళలున్నారు. వాళ్లలో ఇద్దరు లెఫ్టినెంట్ల స్ఫూర్తి ప్రయాణమిది !

**అయిదో తరం:**

నాకు స్ఫూర్తి మా కుటుంబమే. మా ముత్తాతల నుంచి అందరూ దేశసేవకే అంకితమయ్యారు. ప్రస్తుతం నాన్న కేఎస్ ధడ్వాల్ మేజర్ జనరల్గా, అన్నయ్య ధనంజయ్ కెప్టెన్ హోదాలో కొనసాగుతున్నారు. రెండూ '20 సిఖ్‌లు' పనిచేస్తున్నాయి. వారి సమక్షంలో గోల్డ్ మెడల్ తీసుకోవడం, నా తండ్రి నుంచి సెల్యూట్ అందుకోవడం మరిచిపోలేను. ఆర్మీ అధికారిగా దేశానికి ఉత్తమ సేవలందించడం ఒక్కటే నా ముందున్న లక్ష్యం.

కుటుంబం నుంచి వచ్చిన తరం ఆర్మీ అధికారిగా ఆమె చరిత్రకెక్కారు. ఇలాంటిది ఆర్మీలో చాలా అరుదంటూ అధికారులూ ప్రకటించారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన తొలి మహిళా అధికారి కూడా పారుల్నే. చదువు తర్వాత పలు కెరియర్లవైపు ఆలోచనలు వెళ్లినా... ఏవీ ఆమెకు సంతృప్తిని ఇవ్వలేదు. వంశపారంపర్యంగా వస్తున్న దేశ సంరక్షణ సేవే ప్రధానమని ఆమెకు అనిపించింది. షార్ట్ సెలక్షన్ కమీషన్ ద్వారా ఆర్మీకి ఎంపికయ్యారు. శిక్షణలో తన బ్యాచ్ 155మందిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిడెంట్స్ గోల్డ్‌మెడల్ సాధించారు.

**. వీరనారి' కోటాలో....** 'వీర నారి' కోటాలో ఆర్మీ శిక్షణకు ఎంపికై చెన్నై ఓటీఏకు వచ్చాను. ధ్యాన సాధనతో ఆ జ్ఞాపకాలు, కుంగుబాటు నుంచి బయటికి రాగలిగాను. ఇప్పుడు లెఫ్టినెంట్ హోదాలో ఆర్మీలోకి వెళ్తున్న విషయం.. ఎంతో ఆనందం కలిగిస్తోంది. ఇది ఆషామాషీగా రాలేదు. నా బిడ్డను మా అత్తదగ్గర వదిలి శిక్షణ పూర్తిచేశా. శిక్షణ సమయంలో తెలుసుకున్న విషయ

పారుల్ ధడ్వాల్.. పంజాబ్ హోషియార్పూర్ జిల్లా జనౌరి గ్రామం. ఈ ఊరుకో ప్రత్యేకత ఉంది. దేశానికి సేవ చేసే సైనికులను అందించడంలో ముందుంటూ వస్తోంది. అక్కడి యువతకు ధడ్వాల్ కుటుంబీకులే స్ఫూర్తి. ఎందుకంటే ఈ కుటుంబం నుంచే ఎంతోమంది సైన్యంలోకి వచ్చారు. మరో అరుదైన విషయమేంటంటే తన

మేంటంటే.. విధిని నిందించకూడదు, ఎందుకంటే అది మన చేతుల్లో ఉండదు. దాన్ని అంగీకరించాల్సిందే, లేకపోతే భవిష్యత్తు ఉండదు. ముందుకెళ్తేనే విజయం సాధ్యం. ప్రియాం "మహారాష్ట్ర కొల్హాపూర్ జిల్లాలోని ఓ చిన్న గ్రామం నుంచి చెన్నై ఓటిఎకు ఎంపికై లెఫ్టినెంట్ అయ్యారు.. ప్రియాంక నీలేష్ ఖోట్. ఈమె గాథ ఆర్మీ అధికారుల్ని సైతం కదిలిస్తోంది. కదిలిస్తోంది. భర్త నాయక్ నీలేష్ ఖోట్. ఆర్మీ హెడ్క్వార్ట‌ర్స్‌లో సిగ్నల్స్ కార్ప్స్‌గా 13ఏళ్లపాటు ప్రయాణించారు. 2022లో గుండెపోటుతో మరణించారు. వారి జీవితం మీద కారుమబ్బులు ఉన్నాయి.అత్త సాయంతో స్థానిక పాఠశాలలో చేరారు ప్రియాంక. పిల్లలతో



మమేకమై తన బాధను మర్చిపోవాలని అనుకున్నారు. భరనత చనిపోకముందు తను సివిల్స్ రాయాలని అనుకున్నారు. ఆ ప్రయత్నంలో ఉండగా విధి అడ్డుకుది. టీచర్గా చేస్తున్నా, ఆలోచనలు ఆర్మీ చుట్టూనే తిరిగేవి. భర్తతో కలుసున్న మూడేళ్లలో సైన్యానికి సంబంధించి చాలా విషయాలు తెలుసుకున్న ప్రియాంక.. సైన్యంలో చేరితేనే తన జీవితానికీ ఓ అర్థం అనుకున్నారు.

## నేటి అలంకరణ

# శ్రీ మహాలక్ష్మి దేవి



"లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం త్రైలోక్య
కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియాం"

శ్రీ మహాలక్ష్మీ దేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి. ఈ తల్లి క్షీరాబ్ధి పుత్రిక, చంద్రుని సహోదరి, శ్రీహరి పట్టపురాణి, డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిన దేవత. శక్తిత్రయంలో ఈమె మధ్య శక్తి. ఈ దేవిని ఉపాసిస్తే ఫలితాలు శీఘ్రంగా కలుగుతాయని పురాణాలు చెపుతున్నాయి. 'యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ స ంస్థితా' అంటే అన్ని జీవులలోను ఉండే లక్ష్మీ స్వరూపమే దుర్గాదేవి అని చండీసప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రులలో మహాలక్ష్మీదేవిని పూజిస్తే సర్వమంగళ మాంగల్యాలు కలుగుతాయి.

**అలంకార వస్త్రము :** గులాబి రంగు చీర

**పుష్పములు :** ఎరుపు రంగు పూలు

**నివేదన:** పూర్ణాలు, తామర పేలాల పాయసం, శొంఠి అన్నం

**మంత్రం:** "ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**- నట్టిప్రోలు నటరాజకుమార్**

# నేడు ముద్దపప్పు బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** శనగపప్పు, బెల్లం, పాలు

# దుర్గామాత మెచ్చే నైవేద్యాలు



**చిట్టిగారెలు :** తొమ్మిది రోజులు దుర్గమ్మ మహిషాసురుడితో యుద్ధం చేస్తుంది. అలసట రాకుండా 'మాష చక్రములు' అంటే చిట్టి గారెల్ని పెడతారు. అమ్మ వారికి ఇష్టమైన మినుములతో వీటిని చేస్తారు.



**కట్టెపొంగలి:** పెసరపప్పు బియ్యం, జీలకర్ర, అల్లం, పచ్చి వేసి తయారు చేసే కట్టె పొంగలిని భవానీ మాత, ఎంతో ఇష్టంగా ఆరగిస్తుందాట.

**నువ్వులన్నం :** నువ్వులు, కొబ్బరి ఉప్పు, కారం వేసి ఈ అన్నాన్ని వండుతారు. అసురులతో పోరాడే కాళికకు నువ్వుల్లో ఉండే విష్ణుశక్తి తోడవ్వాలని కోరుకుంటూ ప్రసాదంగా నివేదిస్తారు.





**దద్యోజనం : శాం**తి రూపాన్ని కోరుకుంటూ, అందరికీ చల్లని దీవెనలు అందించమంటూ అన్నపూర్ణాదేవికి పెరుగుతో చేసిన దద్యోజనం ప్రసాదంగా నివేదిస్తారు.




**చిత్రాన్నం :** దుర్గమ్మ మెచ్చే ప్రసాదాల్లో నిమ్మకాయ పులిహోర కూడా ఒకటి. పోపు సామగ్రి వేసి రుచికరంగా చేసే దీన్ని అమ్మ వారు ఇష్టంగా ఆరగిస్తారనేది నమ్మకం.



**గుడాన్నం :** లలితా సహస్రనామాల్లో 'గూడాన్నః ప్రీత మానస' అంటూ చదువుకుంటాం ఇది అమ్మవారికి ఎంతో ఇష్టమైన ప్రసాదం. పెసరపప్పు, బియ్యం ఉడకబెట్టి బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి, నెయ్యి, ఎండు ఫలాలను వేసి తయారు చేస్తారు. సకల శుభాలూ అందించమని కోరుతారు.



**అప్పాలు :** అమ్మవారి క్షేత్రపాలకుడు ద్రవ్యాల పొడి వాడి వీటిని చేస్తారు.



**శాకాన్నం :** తొమ్మిది రకాల కూరగాయలు, తొమ్మిది రకాల సుగంధ ద్రవ్యాలపొడి వేసి నవశక్తికి నైవేద్యంగా అమ్మకు పెడతారు.



**కదంబర ప్రసాదం :** దశమిరోజున పదకొండు రకాల కూరగాయలు, పప్పు, బియ్యంతో చేసిన కదంబాన్ని అమ్మవారికి నైవేద్యంగా నివేదిస్తారు.

# థైరాయిడ్‌ను తగ్గించే బ్రెజిల్ నట్స్

బాదం, పిస్తా, జీడిపప్పుల్లా బ్రెజిల్ నట్స్ కూడా మంచి పోషకాహారం. రోజుకు ఒకటి లేదా రెండు గింజలు నానబెట్టి తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో చూడండి.



1. బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరానికి ప్రొటీన్లు, పీచు, సెలీనియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, భాస్వరం, పొటాషియం, క్యాల్షియం, జింక్, ఐరన్ బి1, బి6 ఇ విటమిన్లు అందుతాయి. 2. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. 3. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు విస్తారంగా ఉన్నాయి. 4. థైరాయిడ్‌ను తగ్గించటంలో సాయపడతాయి. 5.కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుతాయి. 5 మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉద్వేగాలను నియంత్రింటంలో తోడ్పడతాయి. 5. క్రమం తప్పకుండా తింటుంటే ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. 6. మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. అలర్జీ సమస్య ఉననవారికి ఇవి సరిపడవు అలాంటివారు వీటికి దూరంగా ఉండాలి. అలాగే వీటిని మోతాదుకు మించి తింటే పేగుల్లో సమస్య, మగత, విసుగు, మూత్రపిండాలు దెబ్బతినటం, గుండెజబ్బులు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కనుక వైద్యుని సలహాతో తినటం శ్రేయస్కరం.

# అవెన్ పేలాలు

పాప్ కార్న్ ఇష్టపడని వాళ్లుంటారా? ఇవి కొని తినడమే గానీ ఇంట్లో చేసుకోవడం కష్టం కదూ! కానీ ఇప్పుడా బాధ లేదు. అవెన్ పాప్‌కార్న్ పాపర్ వచ్చేసింది. ఎండిన మొక్కజొన్న గింజలను ఈ జార్‌లో వేస్తే మూడు నిమిషాల్లో పేపేలాలైపోతాయి. నూనె లేదా నెయ్యి జోడించ నవసం లేదు కనుక ఆరోగ్యానికి మంచిది. బోరోసిలికేట్ గ్లాస్‌తో రూపొందిన ఈ పరికరం ప్రమాదాలకు తావీయదు, ఎక్కువకాలం మన్నుతుంది. కబోర్డ్‌లో పెద్దగా స్థలం కూడా ఆక్రమించదు. దీన్ని డిషవాషర్‌తోనూ శుభ్రం చేయొచ్చు.

# గునుగులో ఔషధాలు

**ప్రకృతి పచ్చగా కళకళలాడుతున్నప్పుడు** వచ్చే పూల పండుగే బతుకమ్మ. దసరా నాటికి పడ్డ వర్షాలతో బీడుభూముల్లో పూల తివాచీలా పరచుకుంటాయి గునుగు పూల మొక్కలు. ఇవి పేరుకి గడ్డి జాతి పువ్వులే కానీ బతుకమ్మ అలంకరణలో శోభంతా వీటిదే. గాలికి ఊగుతూ తెలుపు, గులాబీ రంగులతో మెరిపోతూ కనిపిందు చేస్తాయివి. గునుగు పూలను ప్రపంచవ్యాప్తంగా అలంకరణకోసం ఉపయోగిస్తారు. ఈ పూల మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువే.



ముఖ్యంగా యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ డయాబెటిక్,యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు దీనిలో పుష్కలంగా ఉంటాయి. వీటి ఆకులు చర్మంపై గాయాలు, పండ్లను తగ్గించగలవట. అధిక రక్తపోటుని నియంనరతించగలవట. యూరినరీ ఇన్ఫెక్షన్లు, మలబద్ధకం నివారణలోనూ ఈ మొక్క ఉపయోగపడుతుందని చెబుతోంది ఆయుర్వేదం.

# లావొక్కటే కారణం కాదు !

**అమ్మాయిల రజస్వల వయసు అంటే టీనేజీ ప్రారంభం. కానీ కొన్నేళ్లుగా ఈ వయసు తగ్గుతోంది. పదేళ్లలోపు చిన్నారుల్లోనూ నెలసరి మొదలవుతున్న పరిస్థితి. అయితే ప్రాచుర్యంలో ఉన్నట్టు దీనికి అధిక బరువుఒక్కటే కారణం కాదనీ, అంతకు మించి ఉన్నా యంటున్నారు పరిశోధకులు.**

స్థూలకాయం, అధిక బరువు కారణంగా అమ్మాయిల్లో రజస్వల వయసు తగ్గుతోందని నమ్ముతూ వస్తున్నారు పరిశోధకులు. అది వాస్తవమేనని చెబుతూనే..దీని వెనక మరెన్నో కారణాలు ఉన్నాయంటున్నాయి. తాజా పరిశోధనలు. హార్మోన్లపైన నేరుగ ప్రభావం చూపే రసాయనాలు వాతావరణంలో పెరగడం, చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండే పానీయాలు తీసుకోవడం, బాల్యంలో ప్రతికూల అనుభవాలు ఎదురవ్వడం, ఒత్తిడి..ఇవన్నీ కారణాలు కావొచ్చని



తాజా లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో తెలిపారు హార్వర్డ్- ఎన్విరాన్మెంటల్ హెల్త్ విభాగం పరిశోధకులు. ఈ కోణాల్లో పరిశోధిస్తే రజస్వల ప్రక్రియను ఆలస్యం చేయొచ్చు లేదంటే నెమ్మది కావచొచ్చంటున్నారు. ఒత్తిడి, గ్రంథుల వ్యవస్థను ధ్వంసం చేసే రసాయానలతో పాటు మరికొన్ని గణించలేని అధ్యయనం చేయని అంశాలూ ఉన్నాయని కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. ఆహారపుటలవాట్లలో మార్పులు, శారీరక శ్రమని తగ్గించే పరిసరాలు, ఒత్తిడిని పెంచే సోషల్ మీడియా, రంగుని దృష్టిలో పెట్టుకుని వచ్చే క్రీముల్లో ఉండే హానికర రసాయనాలు.. ఇవన్నీ అందుకు కారణాలుగా నిలుస్తున్నాయనేది వీరు చెప్పే మాట.

# ఫేస్‌ప్యాక్‌లో పసుపు

**ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపజేయడంలో పసుపుది కీలక పాత్ర. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. ఇందులోని సుగుణాలు, ఔషధ గుణాలు పలు చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసి మోముకు మెరుపును అందిస్తాయి.** అయితే దీన్ని వాడే క్రమంలో మనం చేసేకొన్ని పొరపాట్లు చర్మ అందాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఇంతకీ అవేంటో తెలుసుకొని సరిదిద్దుకుందాంరండి.

**20 నిమిషాలకు మించి వద్దు .......**

పసుపు రోజ్‌వాటర్, పాలు, నీళ్లు.. వంటి పదార్థాల్లో కలుపుకొని ముఖానికి పూతలు వేసుకోవడం మనకు అలవాటే? అయితే ఈ క్రమంలో కొంతమంది ఎక్కువ మెరుపు రావాలన్న ఉద్దేశంతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు ఆ ప్యాక్ తొలగించకుండా అలానే ఉండిపోతారు. నిజానికి పసుపు కలిపిన ఫేస్‌ప్యాకన/ స్క్రబ్ ఏదైనా సరే. 20 నిమిషాలకు మించి ఉంచుకోవద్దని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అంతకంటే ఎక్కువ సమయం పాటు శుభ్రం చేసుకోకుండా ఉండిపోతే.. ముఖంపై పసుపు రంగు మాదిరి మచ్చలు ఏర్పడడంతో పాటు మొటిమలు కూడా వచ్చే ప్రమాదం ఉందట.

**సబ్బు వాడద్దు ! ....** సాధారణంగా ముఖం కడుక్కోవాలనుకున్నప్పుడు సబ్బు ఉపయోగించడం మనకు అలవాటే! ఫేస్‌ప్యాక్/స్క్రబ్ వేసుకున్నా. తొలగించుకునే క్రమంలో సబ్బుతో రుద్దుకొని మరీ శుభ్రం చేసుకుంటాం. అయితే పసుపుతో వేసుకున్న ఫేస్‌ప్యాక్/స్క్రబ్.. వంటివి తొలగించుకునే క్రమంలో సబ్బు వాడద్దంటున్నారు నిపుణులు. అయితే మూడు నాలుగ్గంటల తర్వాత మాత్రం గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహాలుంటే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. అలాగే ముఖం కడుక్కున్నాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకండి.

**ఈ విషయంలో జాగ్రత్త!...** కళ్ల కింద నల్లటి వలయాలు,క్యారీ బ్యాగుల్ని దూరం చేసుకోవడానికి..కంటి అలసటను తగ్గించడానికి కొంతమంది కొన్ని ఐ ప్యాక్స్ వేసుకుంటారు. అయితే ఇలాంటి వాటిలో పసుపు వాడకపోవడమే మంచిదం టున్నారు నిపుణులు. వీటితో పాటు పసుపు ఉపయోగించి తయారు చేసి ఫేస్‌ప్యాక్స్ ముఖంపై సమానంగా పరచుకునేలా వేసుకోవడం, పూర్తి తొలగి పోయేలా శుభ్రం చేసు కోవడమూ ముఖ్యమే! అలాగే ఈ క్రమంలో వేడినీటి కంటే చల్లటి/గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న నీటినే వాడమంటు న్నారు నిపుణులు.

26-09pg10 final.qxd:26-09pg10 final.qxd 1/1/02 6:07 AM Page 1



ఆట

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్: హార్విందర్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** పారాలింపిక్ ఛాంపియన్ హార్విందర్ సింగ్ ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌ల నుంచి వైదొలిగాడు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో గురువారం జరిగిన 2025 ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌లో అనారోగ్యం కారణంగా పారాలింపిక్ ఛాంపియన్ హార్విందర్ సింగ్ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్ నుండి నిష్క్రమించాడు. రెండుసార్లు పారాలింపిక్ పతక విజేత రికర్వ్ ఆర్చర్ తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు, అతను పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అలాగే పురుషుల మరియు మహిళల వ్యక్తిగత విభాగాలలో ఆదిల్ మొహమ్మద్ అన్సారీ, శ్రియ జోషి ఇద్దరూ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోవడంతో డబ్ల్యూ1 విభాగంలో భారత్ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది. గ్వాంగ్జులో అంతర్జాతీయ అరంగేట్రం చేస్తున్న శ్రియ, చ్ఛియాకు చెందిన రెండవ సీడ్ సరికా ముసిలోవా చేతిలో ఓడిపోగా, ఆదిల్ చైనాకు చెందిన టాప్ సీడ్ టియాక్సిన్ జాన్ చేతిలో ఓడిపోయింది. శీతల్ దేవి మరియు రాకేష్ కుమార్‌తో సహా అగ్రశ్రేణి భారత కాంపౌండ్ ఆర్చర్లు, అలాగే మహిళల రికర్వ్‌లో పూజా జత్యన్ కూడా రోజు తర్వాత తమ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్లను ప్రారంభిస్తారు.

## ఫుట్‌బాల్ ఆసియా కప్‌లో భారత్ విజయం

### 1-4 తేడాతో మంగోలియా ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్‌లో మంగోలియాను ఓడించి భారత్ తొలి ఫుట్సల్ విజయం సాధించింది. కువైట్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్ భారత్‌కు అగ్ని పరీక్ష లాంటిది. ఆతిథ్య కువైట్ చేతిలో 1-4 తేడాతో ఓడిన తర్వాత, ఆస్ట్రేలియా చేతిలో 1-10 తేడాతో పరాజయం పాలైంది. కానీ నేడు జరిగిన చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో ఫుట్‌బాల్ టైగర్స్ మంగోలియాను 3-0 తేడాతో ఓడించి పట్టికలను తిప్పికొట్టింది, ఇది భారత్ యొక్క అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మొట్టమొదటి విజయంగా నమోదైంది. మంగోలియాపై, ఫుట్‌బాల్ టైగర్స్ తన పూర్తి శక్తియుక్తిలను ఉపయోగించి ఆట 17వ నిమిషంలో సియోన్ డిసౌజా గోల్ ఖాతా తెరిచాడు. తదుపరి 33వ నిమిషంలో మరో గోల్ చేశాడు. రెండు నిమిషాల తర్వాత, అన్మోల్ అధికారి మంగోలియన్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ మొట్టమొదటి ఫుట్‌బాల్ విజయం అయినప్పటికీ, 14 సంవత్సరాలకు పైగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ అనుభవంతో 110వ స్థానంలో ఉన్న మంగోలియన్ జట్టుపై ఈ విజయం భారత్‌కు కీలకంగామారింది.



## జూనియర్ వరల్డ్ కప్‌లో.. భారత్‌కు తొలి రోజు 5 పతకాలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. తొలి రోజు గురువారం ఐదు పతకాలతో, స్వదేశంలో భారత్ తన ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ పోడియంను భారత్ కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో రజత, కాంస్య పతకాలను గెలుచుకుంది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు మూడు పోడియం స్థానాలను కైవసం చేసుకున్నారు. డాక్టర్ కర్ణి సింగ్ రేంజ్స్‌లో జరిగిన ఈవెంట్ ప్రారంభ రోజున పురుషులు రజతం మరియు కాంస్య పతకాలను జోడించారు. యువ అనుష్క థోకూర్ 621.6 స్కోరుతో మహిళల టైటిల్‌ను గెలుచుకుంది. 18 ఏళ్ల ఈ థోకూర్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో జూనియర్ స్వర్ణం సాధించింది. ఆమె తర్వాతి స్థానంలో 18 ఏళ్ల అన్షిక 619.2 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 20 ఏళ్ల ఆధ్యా అగర్వాల్ 615.9 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఆతిథ్య జట్టు క్లీన్ స్వీప్ చేసింది. పురుషుల ఈవెంట్ కూడా భారతదేశానికి విజయాన్ని తెచ్చిపెట్టింది, దీపేంద్ర సింగ్ షెకావత్ మరియు రోహిత్ కన్యన్ తమ తొలి అంతర్జాతీయ పతకాలను సాధించారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో పోటీ పడిన దీపేంద్ర, 10 షాట్‌ల ఆరు సిరీస్‌లలో 617.9 పాయింట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. రోహిత్ 616.3 పాయింట్లతో కాంస్యం సాధించాడు. 11 షూటర్ ఫీల్డ్‌లో 618.9 పాయింట్లు సాధించిన ఇండివిజువల్ న్యూట్రల్ అథ్లెట్ షూటర్ కమిల్ నురియాఖ్మెటోవ్‌కు బంగారు పతకం దక్కింది. ఇతర భారతీయులలో, కజకిస్తాన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నితిన్ వాగ్మారే (615.6) ఐదవ స్థానంలో నిలిచారు, కుషాగ్రా సింగ్ (611.6), కునాల్ శర్మ (590.9) వరుసగా ఎనిమిదవ మరియు పదకొండవ స్థానంలో నిలిచారు.

## ఆసియా కప్: నేడు భారత్, శ్రీలంక ఢీ






### సూపర్ ఫోర్‌లో 6వ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025, సూపర్ ఫోర్‌లో భాగంగా ఇండియా శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నెల 26వ తేదీ, శుక్రవారం దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఆసియా కప్ సూపర్ ఫోర్స్ దశలోని ఆరవ మ్యాచ్‌లో భారత్ లంకేయులతో తలపడనుంది. అయితే టీమిండియా ఇప్పటికే ఫైనల్‌కు చేరుకోగా, శ్రీలంక పోటీ నుండి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌పై 41 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించిన భారత్, సూపర్ ఫోర్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేసి, అగ్రస్థానంలో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ బౌలింగ్ తో జట్టు అజేయంగా నిలిచింది. నాలుగు పాయింట్లు, మంచి నెట్ రన్ రేట్ తో సూర్యకుమార్ యాదవ్ సేన శ్రీలంక మ్యాచ్‌లో తమ కాంబినేషన్లను మెరుగుపరుచుకునే అవకాశంగా ఉంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ ఇప్పటివరకు అత్యుత్తమ బ్యాట్స్‌మన్. అతను ఆడిన ఐదు ఆటలలో, శర్మ 49.60 సగటు మరియు 206.66 స్ట్రైక్ రేట్‌తో 248 పరుగులు చేయగలిగాడు. భారత జట్టు ఫైనల్ పోరుకు వెళ్లే ముందు తదుపరి ఆటలో మరో అద్భుతమైన ఆటతీరును కనబరిచే అవకాశం ఉంది. అలాగే శ్రీలంక మ్యాచ్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ జాగ్రత్తగా ఆడాల్సిన బౌలర్ కావచ్చు. ఐదు ఇన్నింగ్స్‌లలో యాదవ్ 8.08 సగటుతో 12 వికెట్లు పడగొట్టి 5.65 ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. రాబోయే మ్యాచ్‌లో కూడా ఈ చైనామన్ ఆటగాడు ఇదే జోరును కొనసాగించనున్నాడు. మరోవైపు శ్రీలంక జట్టు నిరాశతో ఉంది. లంకేయులు ఆడిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ రెండింటితోనూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలయింది. రెండు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో, శ్రీలంక అధికారికంగా పోటీ నుండి నిష్క్రమించింది. ఈ నిరుత్సాహంతో ఉన్న లంక టీమిండియాతో ఏ మేరకు విజయం సాధించుతుందనేది అనుమానమే. ఇక పిచ్ గూర్చి చూస్తే దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఇటీవల జరుగుతున్న కాంటినెంటల్ పోటీలలో బ్యాట్స్‌మెన్‌కు అనుకూలమైన వేదికగా మారింది. మిడిల్ ఓవర్లలో గోల్ చేయడం సవాలుతో కూడుకున్నప్పటికీ, పవర్‌ప్లే మరియు డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్ స్వేచ్ఛగా ఆడటం సులభంగా ఉంటుంది. ఇక్కడ ఛేజింగ్ చేసే జట్లకు పిచ్ మరింత సహాయకారిగా ఉంటుందని భావిస్తున్నారు.

## కొరియా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ

### అనుపమ, ఆయుష్, కిరణ్ ఓటమి



**న్యూఢిల్లీ:** కొరియా ఓపెన్ 2025లో హెచ్‌ఎస్ ప్రణయ్ మధ్యలోనే టోర్నీ నుండి నిష్క్రమించడంతో భారత్ ప్రచారం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. దక్షి ణ కొరియాలో జరిగిన కొరియా ఓపెన్‌లో ప్రణయ్‌తో సహా అందరు షట్లర్లు ముందుకు సాగకపోవడంతో భారత నిరాశపరిచింది. ప్రణయ్ ఆటమధ్యలో వైదొలగగా, మిగిలిన ఆయుష్ శెట్టి, కిరణ్ జార్జ్, అనుపమ ఉపాధ్యాయ వంటి ఇతర భారతీయులు కూడా ప్రారంభంలోనే నిష్క్రమించారు. ఇక పురుషుల సింగిల్స్ ప్రారంభ మ్యాచ్ ప్రారంభమైన 12 నిమిషాలకే, ఇండోనేషియాకు చెందిన చికో ఆరా ద్వి వార్డోయోతో జరిగిన మ్యాచ్‌లో ప్రణయ్ గాయం కారణంగా టోర్నీ నుండి వైదొలగాడు. ప్రణయ్ 8-16తో వెనుకబడిన సమయంలో క్రాస్‌కోర్ట్ స్మాష్ భారత ఆటగాడు ఆఫ్ గార్డ్‌కు క్యాచ్ ఇవ్వడంతో అతను మ్యాచ్‌ను మధ్యలో వదిలివేయాల్సి వచ్చింది. పురుషుల సింగిల్స్‌లో, శెట్టి 18-21, 18-21 తేడాతో సు లి యాంగ్ చేతిలో ఓడిపోగా, కిరణ్ జార్జ్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూ చేతిలో 55 నిమిషాల్లో 14-21, 22-20, 14-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో అనుపమ ఉపాధ్యాయ ఇండోనేషియాకు చెందిన నాల్గవ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో 16-21, 15-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్ మరియు లక్షి త జగ్లాన్ జంట కూడా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. భారత జంట యుచి షిమోగామి మరియు సయాకా హోబారా జంట చేతిలో 7-21, 14-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది.



వాణిజ్యం

## రూ.13 వేల కోట్ల నిధుల సమీకరణకు ఐపిఒ రూటులో 15 కంపెనీలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** భారత్‌లోని పార్మారంగం హెల్త్‌కేర్ ఫరిశ్రమలు ఐపిఒలకు సిద్ధం అవుతున్నాయి. సుమారు 12 వేల కోట్లనుంచి రూ.13 వేల కోట్లవరకూ ఐపిఒలు జారీచేసి నిధులు సమీకరించుకోవాలని నిర్ణయించాయి. రానున్న ఆరునుంచి తొమ్మిదినెలల్లోనే మొత్తం 15 కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఈ కంపెనీలన్నీ కూడా సెబీ వద్ద డ్రాఫ్టరెడ్ హెర్రింగ్‌ప్రాస్పెక్టస్‌లను దాఖలుచేసాయి. ఇందిరా ఐవిఎఫ్ గత జులైలోనే రూ.3500 కోట్లమేర సేకరించాలని నిర్ణయిస్తే సహజానంద్‌మెడికల్ టెక్నాలజీస్ రూ.1500 కోట్ల ఇష్యూతో వస్తోంది. ఇతర ఫైలింగ్స్ చూస్తే నెఫ్రోప్లస్ సుమారు రు.2వేల కోట్లు, మాల్‌బయో డయాగ్నస్టిక్స్ రూ.200 కోట్లు, కోటెక్ హెల్‌నతకేర్ రూ.500 కోట్లతో వస్తుండగా సుదీప్ ఫార్మా రూ.95 కోట్లకు సెబీవద్ద దరఖాస్తులుచేసాయి. ఇక గాడియమ్ ఐవిఎఫ్, వుమన్ హెల్త్ కూడా రూ.500 కోట్లతో ఐపిఒలకు వస్తున్నాయి. కొన్ని కంపెనీలు ఇప్పటికే సెబీనుంచి అనుమతులు సాధించాయి. రుబికాన్ రీసెర్చ్ 1085 కోట్లు, కరోనా రెమిడీస్ రూ.800 కోట్లు, ఇతర ఆమోదం పొందిన సంస్థల్లో పరమేవుబయోటెక్ రూ.600 కోట్లు, ఆల్‌కెమ్ లైఫ్‌సైన్సెస్ రూ.190 కోట్లు, పరాస్ హెల్త్‌కేర్ రూ.900 కోట్లు, వీడా క్లినికల్ రీసెర్చి రూ.500 కోట్లు, గుజరాత్ కిడ్నీ, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి రూ.128 కోట్లకు ఐపిఒలు జారీచేసేందుకు ఇప్పటికే అనుమతులు సాధించాయి. శామ్‌కో సెక్యూరిటీస్ రీసెర్చి అనలిస్టు సౌరవ్ చౌబే మాట్లాడుతూ పునరుత్పత్తి విభాగంలో వ్యూహాత్మక మార్పులు వస్తున్నాయని ఇన్వెస్టర్‌ల ఆసక్తికూడా ఈ రంగంపై పెరుగుతోందని అన్నారు. దీనికితోడు నపుంసకత్వం కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఎఆర్‌టి వైద్యవ్యవస్థకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ రంగం సమిష్టిగా 15 శాతంమేర వృద్ధికి అవకాశం ఉందన్నారు. ఇందిరా ఐవిఎఫ్, గాడియమ్ ఐవిఎఫ్‌లు రహస్యరూటులో ఐపిఒలకు వస్తున్నాయి. కొవిడ్‌కాలంనుంచే ఎక్కువగా భారత్, ఇండియాలు ఈ రెండురంగాల్లో పెట్టుబడులనుప్రోత్సహిస్తున్నట్లు ఆనంద్‌రాఠి సలహాసంస్థ సిఇఒ సమీర్ బెహల్ అన్నారు.




## 95% సంపద దాతృత్వానికే!

### ప్రపంచ దిగ్గజ బిలియనీర్ ఎల్లిసన్



**ముంబయి, సెప్టెంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సంచలన నిర్ణయం ప్రకటించారు. తన మొత్తం సంపదలో 95 శాతాన్ని దానం చేయాలని నిర్ణయించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీలోచూస్తే లారీ ఎల్లిసన్ సంపద ప్రస్తుతం 393 బిలియన్ డాలర్లు (రూ. 34.6 లక్షల కోట్లు). ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వచ్చిన అనూహ్యమైన వృద్ధి కారణంగా 2025లో ఒరాకిల్ షేర్ల విలువ భారీగా పెరిగింది. కంపెనీలో ఇప్పటికీ 41 శాతం వాటా ఉన్న ఎల్లిసన్ సంపద ఒక్క రోజులోనే అమాంతం పెరిగింది. దీనికి తోడు టెస్లాలో కూడా ఆయనకు గణనీయమైన వాటాలు ఉన్నాయి. ఇక తన సంపదను దాతృత్వానికి వినియోగిస్తానని 2010లోనే ఎల్లిసన్ 'గివింగ్ ప్లెడ్జ్' తీసుకున్నారు. ఇందులో భాగంగా తన సంపదలో 95 శాతం విరాళంగా ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. అయితే, ఆయన ఇతర బిలియనీర్లలా సంప్రదాయ స్వచ్ఛంద సంస్థల వైపు మొగ్గు చూపడం లేదు. దానికి బదులుగా తన సొంత సంస్థల ద్వారానే ఈ బృహత్కార్యాన్ని చేపట్టాలని ఎల్లిసన్ భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్లిసన్ తన దాతృత్వ కార్యక్రమాల్ని ప్రధానంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన లాభాపేక్ష లేని సంస్థ ఎల్లిసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా కొనసాగిస్తున్నారు. ఇది ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, వాతావరణ మార్పులు, ఏఐ పరిశోధన.. ఈ నాలుగు కీలకమైన ప్రపంచ సవాళ్లపై దృష్టి సారిస్తోంది.



## ఒక్కరోజులో రూ.3 లక్షలకోట్లు ఆవిరి!

**ముంబయి, సెప్టెంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. మెటల్ సూచీలు మినహా మిగతా రంగాల్లో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ హెచ్1బీ పాలసీ నేపథ్యంలో మరోసారి ఐటీ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,574.31 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ 81,840.73 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరగా 555.95 పాయింట్లు పతనమై.. 81,159.68 వద్ద స్థిరపడింది. ఒక్కరోజులోనే బిఎస్ఇ మూడు లక్షలకోట్ల మేర టర్నోవర్ లాస్ అయినట్లు తేలింది. ఎన్ఎస్ఇ నిఫ్టీకూడా 166.05 పాయింట్లు తగ్గి 24,890.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు దాదాపు 1,405 షేర్లు లాభపడగా.. 2,586 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్, పవర్ గ్రిడ్ నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే మెటల్ 0.22 శాతం లాభపడగా.. మిగతా అన్ని సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, పవర్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సర్కారు ఇటీవల హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను పెంచింది. ఇప్పటివరకు వరుసగా ఐదు సెషన్లలో నష్టాలను నమోదు చేయడంలో ఈ ఇండెక్స్ ఇప్పుడు 6శాతానికిపైగా పడిపోయింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (గిడిళీ) షేర్లు ఇండెక్స్‌లో అత్యధికంగా నష్టపోయాయి. 2.5 శాతానికి పైగా పడిపోయి 52 వారాల కనిష్ట స్థాయి రూ.2,956.90కి చేరుకున్నాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు దాదాపు 2శాతం తగ్గాయి.

## రూ.40వేలకోట్లతో ఫుడ్‌ప్రాసెస్ ఇండస్ట్రీస్

### ఒకటి కర్నూలు, 2 మహారాష్ట్రలో.. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో రిలయన్స్ ఒప్పందం

**ముంబయి, సెప్టెంబరు 25:** రియలన్స్ కన్స్యూమర్ ఉత్పత్తులవిభాగం కేంద్ర ఆహారమంత్రిత్వశాఖతో ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఒడంబడికపై ఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో సంతకాలు జరిగాయి. గత ఆగస్టులోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇందుకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఫుడ్ పార్కులు ఎఐ ఆధారిత యాంత్రీయకరణ, రోబోటిక్స్, అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తామని ప్రకటించింది. రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రిలయన్స్ రిటైల్‌నుంచి వచ్చిందే. రిలయన్స్ గ్రూప్‌తో నేరుగా అనుబంధ సంస్థగా నిలుస్తోంది. స్థాపించిన మూడేళ్లలోనే రూ.11వేలకోట్ల రాబడులుసాధించింది. ఎంఒయుప్రకారం రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రూ.1500 కోట్లకుపైగా నిదులతో ఇంటిగ్రేటెడ్ వనరులున్న ఫుడ్ పార్కులు ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, కాటోల్ వద్ద ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులోను ఈ పార్కులు ఏర్పాటుచేస్తుంది. రిలయన్స్ డైరెక్టర్ ఇషా అంబాని మాట్లాడుతూ గ్రూప్ గ్రోత్ ఇఇజిన్‌లలో ఈ ఆర్సీపిఎల్ ఒకటని ఐదేళ్లలో లక్షకోట్ల రాబడులు సాధించే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు.

## వచ్చే ఏప్రిల్ నుంచే డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో చెల్లింపులకు రెండంచెల ధృవీకరణ వ్యవస్థ!

### తప్పనిసరిచేస్తూ ఆర్బీఐ మార్గదర్శకాలు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా కొనసాగించేందుకువీలుగా ఆర్బీఐ రెండంచెల ధృవీకరణను తప్పనిసరిచేస్తోంది. కొత్త వ్యవస్థను వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుచేయాలనినిర్ణయించింది. అన్ని చెల్లింపుల వ్యవస్థ కంపెనీలు పేమెంట్ వ్యవస్థల కల్పన సంస్థలు ఈ రెండంచెల ధృవీకరణ వ్యవస్థను విధిగా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్‌కంపెనీలు కూడా వీటిని అమలుచేయాల్సి ఉంటుంది. అన్ని లావాదేవీల్లోను ఎస్ఎంఎస్ ఆధారిత ఒటిపిని రెండంచెల ధృవీకరణలో అమలుచేస్తాయి. ఈ మార్గదర్శకాలు అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులతోపాటు కార్డ్‌నాట్‌ప్రెజెంట్, క్రాస్ బోర్డర్ అంటే అంతర్జాతీయ లావాదేవీలకు సైతం వర్తిస్తాయి. అంతర్జాతీయ లావాదేవీలకు కార్డు కస్టమర్లు ఈ చెల్లింపుల వ్యవస్థను 2026 అక్టోబరు ఒకటినుంచి అమలుచేయాలి. కార్డు సిద్ధంగాలేనిపక్షంలో ఈ లావాదేవీల్లో ఒటిపిలు తప్పనిసరి అవుతాయి. చెల్లింపులు విఫలం అయితే అందుకు కస్టమర్లకు చెల్లింపు వ్యవస్థల కంపెనీలే బాధ్యత వహించాలి. ఈ మార్గదర్శకాలు డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం 2023 ప్రకారం కూడా అమలుచేస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది.

## రూ. 62,370 కోట్ల వ్యయంతో 97 తేజాస్ యుద్ధ విమానాలు

### రక్షణ మంత్రిత్వశాఖతో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఒప్పందం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** రక్షణమంత్రిత్వశాఖ 62,370 కోట్ల రూపాయల వ్యయంకాగల 97 తేజాస్ మార్క్ 1ఎ యుద్ధవిమానాలను తయారుచేసి ఇచ్చేందుకు ఒప్పందంచేసుకుంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఈ విమానాలను తయారుచేసి రక్షణ మంత్రిత్వశాఖకు సరఫరాచేస్తుంది. ఎయిర్‌క్రాఫ్ట్ తయారీలో మొట్టమొదటి భారీస్థాయి స్వదేశీ డీల్‌గా ఈ ఒప్పందంరికార్డయింది. రక్షణరంగ వ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఆగస్టులోనే ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఐఎఎఫ్‌వద్ద ఉన్న మిగ్ 21 స్క్వాడ్రన్ విమానాలకు వీడ్కోలు చెప్పడం వాటిస్థానంలో 87 తేజాస్ యుద్ధవిమానాలను కొనుగోలుచేయాలని ఆనాడే నిర్ణఇంచారు. ఈ కొత్త విమానాలకు గగనతల రక్షణ వ్యవస్థతోపాటు మారిటైమ్ సామర్ధ్యంతోపాటు శతృవిమానాలను తుదముట్టించే సామర్థ్యం కూడా ఉంటుంది. మొత్తం 68 సింగిల్ సీట్ యుద్ధవిమానాలు 29 రెండు సీట్ల శిక్షణ యుద్ధవిమానాలు తయారవుతాయి. 2027-28నుంచి వీటి డెలివరీలు ప్రారంభం అయి ఆరేళ్లలో మొత్తం తేజాస్ విమానాలను రక్షణ వ్యవస్థకు అప్పగిస్తారు. పన్నులు మినహాయించి ఈ ఒప్పందం 62,370 కోట్ల విలువైనదిగా ఉంది. కొత్త ఒప్పందం గతంలో చేసుకున్న 83 తేజాస్ ఎంకె 1ఎ యుద్ధవిమానాలు 48 వేల కోట్లతో నిర్మించి ఇవ్వాలన్నది కూడా ఉంది. అయితే ఈ ఒప్పందం అమలులో జాప్యం జరిగింది. తాజా కొనుగోళ్లతో భారత్ విదేశీ రక్షణ వ్యవస్థలపై ఆధారపడటం కూడా తగ్గించుకోగలుగుతుంది. తేజాస్ విమానం తయారీ 105 భారత సరఫరాదారులనుంచి అందుతుంది. దీనివల్ల 11,750 ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించినట్లవుతుంది. స్వయంరక్షాకవచ్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థను కూడా ఈ తేజాస్‌లో అమరుస్తున్నారు. ఉత్తమ్ ఏసా రాడార్ వ్యవస్థలు కూడా ఉంటాయి. తయారీ మొత్తం దేశీయ విడిభాగాలతోనే ఉంటుంది. కొత్తగా 67 స్వదేశీ పరికరాలు కూడా వీటిలో అమరుస్తున్నారు. వీటితో ఇప్పటివరకూ ఉన్న మిగ్21 విమానాలు క్రమేపీ తొలగిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

## 'ఓజీ' సినిమా మహా అద్భుతం..




కుటుంబ సమేతంగా సంగం శరత్ థియేటర్లో ఓజీ సినిమా వీక్షించిన ఎమ్మెల్యే వంశీ -సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో అభిమానుల సందడి

## పోర్టులో ఏక్‌దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

పోర్ట్ ఆధ్వర్యంలో ఏక్‌దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ నిర్వహించారు. స్వచ్ఛత పఖ్యాడ అవార్డ్స్ లో దేశంలో 1వ స్థానాన్ని సాధించిన విశాఖ పోర్ట్ అథారిటీ స్వచ్ఛత పఖ్యాడ 2025 కార్యక్రమాలను 17సెప్టెంబర్ నుంచి 2 అక్టోబర్ వరకు నిర్వహిస్తోంది. ఈ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా పోర్టు పరిసర ప్రాంతాల్లో 10వ పేజీలో

## మీ దగ్గరకు వస్తాను..
# సమస్యలు తెలుసుకుంటాను..

### పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడుతాను : రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత



(నక్కపల్లి-ప్రభాతవార్త)

అసెంబ్లీ సమావేశాలు ఉండటం కారణంగా మీ దగ్గరకు రాలేకపోతున్నానని సమావేశాలు ముగిసిన అనంతరం మీ దగ్గరకు వస్తానని నేరుగా మీతో సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత వీడియో ద్వారా బల్క్ డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మత్స్యకారులకు వీడియో మెసేజ్ ను గురువారం సాయంత్రం పంపించారు. గత వారం రోజులుగా బల్క్ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు వారికి మద్దతుగా సిపిఎం, వైకాపా చేస్తున్న ఆందోళనపై స్పందించిన రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత వీడియో ద్వారా సందేశం అందజేశారు. చేస్తున్న ఆందోళన ప్రతిరోజు అడిగి తెలుసుకుంటున్నానని, పూర్తిస్థాయిలో తెలుసని, ఆ వీడియో ద్వారా తెలియజేశారు. ఇప్పటికే బల్ డ్రగ్స్ విషయమై రెండు, మూడుసార్లు మీ అందరితో సమావేశం కూడా పెట్టడం జరిగిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజయ్యపేట గ్రామం అన్న అక్కడ ప్రజలు 10వ పేజీలో

## ఏపీఈపీడీసీఎల్‌తో ఎంఓయు కుదుర్చుకొన్న ఫ్లూయెంట్‌గ్రిడ్, సీసీఎఫ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

విద్యుత్ రంగంలో ఆధునీకరణ, ఎనర్జీ ట్రాన్సిషన్ వేగవంతం దిశగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఒక కీలకమైన అడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఏర్పాటైన సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (సీఓఈఈటీ) కింద ఫ్లూయెంట్‌గ్రిడ్, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ (సీసీఫ్) సంస్థలు ఏపీఈపీడీసీఎల్ తో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ (సీసీఫ్) ఎలక్ట్రాన్ వైబ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టనుంది. ఇందులో ఏపీఈపీడీసీఎల్ ముఖ్య భాగస్వామిగా వ్యవహరించనుంది. విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ ఆధునీకరణ, డీకార్బనైజేషన్ లక్ష్యంగా కొత్త స్టార్టప్‌లను గుర్తించడం, ప్రోత్సహించడం చేపడుతుంది. సెంటర్ 10వ పేజీలో

## రీతూ సాహు మృతి కేసులో
# కేజీహెచ్‌లో సీబీఐ సోదాలు





### పోస్టుమార్టం డేటాను పరిశీలించిన అధికారులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నీట్ విద్యార్థిని మృతి చెందిన ఘటనపై సీబీఐ విచారణకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే..ఈ మేరకు రీతూ సాహు అనుమానాస్పద మృతి కేసులో సిబిఐ దూకుడు పెంచింది..పశ్చిమ బెంగాల్‌కు చెందిన మైనర్ బాలిక విశాఖలోని ఆకాశ్ బైజూస్ ఇన్‌స్టిట్యూట్‌లో నీట్ కోచింగ్ కోసం చేరింది. 2023 జూలైలో హాస్టల్ భవనం మూడో అంతస్తు నుంచి కింద పడి మరణించింది. దీనిపై ఆమె తండ్రి సుఖ్‌దేబ్ సాహా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసుల దర్యాప్తులో అక్రమాలు జరిగాయని, సీసీ ఫుటేజీ దాచిపెట్టారని, వైద్యుల నిర్లక్ష్యంతో తన కుమార్తె మరణించిందని, సీబీఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీన్ని సుఖ్‌దేబ్ గతేడాది ఏప్రిల్ 22న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుదీర్ఘ వాదనల అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తుది తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన ధర్మాసనం, సీబీఐ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు గురువారం 10వ పేజీలో

# ప్రతి విద్యార్థి స్వయంశక్తితో ఎదగాలి



### విశాఖ ఎంపీ శ్రీ భరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఉన్నత విద్య పూర్తయ్యేసరికి.. వారి సొంత కాళ్లపై నిలబడే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ సూచించారు. గురువారం ఎన్ఏడి సమీపంలో గల మహతి డిగ్రీ కాలేజీలో ఆ కాలేజీ విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ కాలేజీలో క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ద్వారా మహతి కాలేజీ వాళ్ళు అందిస్తున్న ఏ ఐ ఎండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఫర్ క్లైమేట్ చేంజ్ కోర్సు గురించి విద్యార్థులు యొక్క అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కష్టపడే పిల్లలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని ఆశిస్తారని, మంచి కళాశాలలో మరింత ఉన్నత చదువులు అభ్యసిస్తే ఉన్నత ఉద్యోగాలు వస్తాయని ఉద్దేశంతో తల్లిదండ్రులు మంచి కళాశాలలో చేర్పిస్తున్నారని, విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి వచ్చిన ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం 10వ పేజీలో

## మునగాడ తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి కంపు

### ఏసీబీ వలలో మండల సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ -సర్వే రిపోర్ట్ నిమిత్తం రూ.30 వేలు లంచం తీసుకొంటూ చిక్కిన వైనం




ఆరోగ్య రంగం సవ్యంగా నడవాలంటే..

## ఫార్మాసిస్ట్ పాత్ర చాలా కీలకం

### అవంతి కళాశాల అధినేత, మాజీ మంత్రి ముత్తంశెట్టి




## 'గ్రేటర్'లో జోన్ల పునర్వ్యవస్థీకరణ

### 8 జోన్ల పరిధిని 10 జోన్లుగా మార్పు -ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం -జోనల్ పునర్వ్యవస్థీకరణ కార్యచరణపై విభాగాధిపతులతో జీవీఎంసీ కమిషనర్ సమీక్ష





## వాట్సాప్ ఫార్వర్డ్ ఖరీదు ఒక నిండు ప్రాణం

### అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్ ఫార్వర్డ్ చేసినందుకు తన మిత్రుడి నిండు ప్రాణాన్ని వైసీపీ ప్రభుత్వం గతంలో బలి తీసుకుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అసెంబ్లీలో వైసీపీ వేధింపులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో అమెరికా నుంచి ఫార్వర్డ్ అయిన వాట్సాప్ మెసేజ్ ను తన మిత్రుడు, టీడీపీ సానుభూతిపరుడు నలంద కిషోర్ ఇతర మిత్రులకు ఫార్వర్డ్ చేశారన్నారు. అప్పటి వైసీపీ ఇంచార్జ్ కి సంబంధించి ఈ మెసేజ్ కొంత డ్యామేజింగ్‌గా ఉండడంతో 10వ పేజీలో



యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాత ఆర్ఆన్‌బి పార్క్ సీతమ్మధారలో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో యూనియన్ బ్యాంకు డిప్యూటీ జనరల్ హెడ్ శంకర్ 10వ పేజీలో

'సీతంరాజు' సహకారంతో...

## 36వ వార్డులో ఘనంగా గర్భిణీలకు 'సీమంతం' కార్యక్రమం






సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో

## విజిలెన్స్ అవగాహన వాక్‌థాన్




విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో గురువారం విజిలెన్స్ అవగాహన వాక్‌థాన్ నిర్వహించారు. పారదర్శకత, నిజాయితీ ప్రజా జీవితంలో నైతిక విలువలను ప్రోత్సహించడం బ్యాంక్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని జాగ్రత్త బాధ్యతాయుత ధోరణుల 10వ పేజీలో

## 'సీతంరాజు' సహకారంతో...

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ సహకారంతో 36 వార్డ్ టీడీపీ క్లస్టర్ ఇంచార్జి, సౌత్ మహిళ ప్రెసిడెంట్ కేదారి లక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం 36వ వార్డులో గోడారిగోతుల కమ్యూనిటీ హాల్లో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది గర్భిణీ స్త్రీలకు కులమతాలకతీతంగా ఒకే వేదికపై 'సీమంతం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు చీరలు, గాజులు, పసుపు, పండ్లు, సంప్రదాయ వస్తువులు అందజేసి, ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీ స్త్రీలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. "మా జీవితంలో ఇంత ఘనంగా సీమంతం జరుగుతుందని ఎప్పటికీ ఊహించలేదని, సీతంరాజు సుధాకర్ మా ఇంటి పెద్ద అన్నయ్యలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు మరపురాని అనుభూతి. ఇది జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకం అని కొనియాడారు. అనంతరం సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు వార్డ్ మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, బీజేపీ నాయకులు కొప్పుల రాంజి, స్టేట్ డైరెక్టర్ గణపతి, రెడ్డి రమణ, కుర్రు రమణ, వాడమోదుల శ్రీను , రాంబాబు, భద్రరావు, శ్రీధర్, అచియమ్మ, సుశీల, నసిఫ్,ఆదిలక్ష్మి, రవనమ్మ, అలమండ విజయ్, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్‌తో ఎంఓయు కుదుర్చుకొన్న ఫ్లూయెంట్‌గ్రిడ్, సీసీఎఫ్

9వ పేజీ తరువాయి ..

ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ గ్రిడ్ ల్యాబ్‌లో ఎఐ ఆధారిత పరిష్కారాలను పరీక్షించి, మెరుగులు దిద్దుతుంది. యూనిజా, గ్రయిల్ వంటి అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల సహాయంతో నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సంయుక్త పరిశోధన పత్రాల ప్రచురణకు తోడ్పడుతుంది. అదేవిధంగా విశాఖపట్నం ఎనర్జీ సమ్మిట్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లను నిర్వహిస్తూ, పరిశ్రమ నేతలు, స్టార్టప్‌లు, నిపుణుల ప్యానెల్ చర్చలు, ఉద్యోగ అండ్ నైపుణ్య మేళాలు ఏర్పాటు చేస్తోంది. ఫ్లూయెంట్‌గ్రిడ్ ఎంఓయు లో భాగంగా సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ లో స్మార్ట్ గ్రిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పైలట్ ప్రాజెక్ట్‌గా స్థాపించనుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత యాక్టిలిజెన్స్ గ్రిడ్ మోడరనైజేషన్ ప్లాట్ ఫామ్ (జీఎంపీ)ను వినియోగించి ఎస్ఎఐడిఐ/ ఎస్ఎఐఎఫ్ఐ అంచనాలు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు నిర్వహణ, డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ రిసోర్స్ మేనేజ్మెంట్ (డిర్మ్స్), రియల్‌టైమ్ డేటా యాక్సెస్‌కు ఏఐ అసిస్టెంట్ వంటి వినూత్న పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. విపత్తు నిర్వహణలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల గుర్తింపు, వాటికి అనుగుణంగా నెట్‌వర్క్ ను పటిష్టపరిచేందుకు సూచనలు అందిస్తుంది. ఏపీఈపిడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ ఇమ్మడి మాట్లాడుతూ,"ఈ భాగస్వామ్య ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్ ను పునరుత్పాదక ఇంధన రంగంలో, ఎనర్జీ ట్రాన్సిషన్‌లో జాతీయస్థాయిలో ప్రముఖ పాత్ర పోషించేందుకు తొడ్పడతాయి" అని పేర్కొన్నారు. అలాగే సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో మరిన్ని సంస్థలను త్వరలోనే భాగస్వామ్యంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫ్లూయెంట్‌గ్రిడ్ సంస్థ ప్రతినిధులతోనూ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ప్రతినిధులతోనూ జరిగిన వేర్వేరు ఒప్పందాల్లో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ ఇమ్మడి, డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, సీజీఎం డి.సుమన్ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ విద్యార్థిని ..

9వ పేజీ తరువాయి ..

సీబీఐ అధికారులు విశాఖ కేజీహెచ్‌లో సోదాలు నిర్వహించారు. మరణ ధ్రువీకరణ పత్రం మంజూరీపై ఆరా విద్యార్థిని మరణ ధృవీకరణ పత్రం మంజూరీపై సీబీఐ అధికారులు ఆరా తీశారు. అప్పట్లో ఆరుగురు వైద్యుల బృందం ఇచ్చిన తప్పుడు రిపోర్టుపై ధృవీకరణ పత్రం ఎలా మంజూరు చేశారంటూ ప్రశ్నించినట్లు తెలిసింది. డీసీఎస్-ఆర్ఎంవో ఇవ్వాల్సిన నివేదికను ఒక జూనియర్ వైద్యుడు ఇవ్వడంపై ప్రశ్నల వర్షం కురిపించినట్టు సమాచారం. అప్పటి సూపరింటెండెంట్ పేషీలో ఉన్న ఒక జూనియర్ డాక్టర్ ఏ విధంగా సంతకం చేశారంటూ విచారించినట్టు తెలుస్తోంది. మరో మారు పూర్తిస్థాయిలో సీబీఐ అధికారులు నివేదిక కోరినట్టు తెలిసింది. అదే విధంగా ప్రాథమిక వైద్యం అందించిన ఆస్పత్రిని ఎందుకు తనిఖీ చేయలేదంటూ ప్రశ్నించారని సమాచారం. ఇంటర్ విద్యార్థిని రీతూ సాహూ పోస్టుమార్టం డేటాను కూడా సీబీఐ అధికారులు పరిశీలించారని తెలిసింది.

## మీ దగ్గరకు వస్తాను..

9వ పేజీ తరువాయి ..

అన్న ఎంతో గౌరవం అని మీ అందరూ అభిమానంతో గెలిపిస్తేనే ఎమ్మెల్యేను అయ్యాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం లో హోం మంత్రి అయ్యానని కానీ నియోజకవర్గ ప్రజలు సమస్యలను పరిష్కరించే దిశలోనే పనిచేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. బల్క్ డ్రగ్స్ కు సంబంధించి మీ సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు అసెంబ్లీ సమావేశాలు అయిన వెంటనే నేనే నేరుగా రాజయ్యపేట గ్రామానికి వస్తానని, మీరందరూ నా కుటుంబ సభ్యులు అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ,యోగక్షేమాలు తెలుసుకుంటారని ఆ వీడియో ద్వారా తెలియజేశారు. నేరుగా మీ సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అనిత ఈ వీడియో ద్వారా గ్రామస్తులకు తెలియజేశారు. ఒక కమిటీగా మనందరం ఏర్పడి మీ అందరి సాధక బాధకాలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## 'ఓజీ' సినిమా మహా అద్భుతం..

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రాన్ని సంగం శరత్ సినిమా థియేటర్లో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, సినిమా మహా అద్భుతంగా ఉందని, పవన్ కళ్యాణ్ చిత్రాలలో 'ఓజీ' చిత్రం మైలురాయిగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు తీసిన సినిమాలకు భిన్నంగా సినిమా ఉందని పలికారు. ఓజీ సినిమా రికార్డులు తిరగరాస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి స్వయం శక్తితో ఎదగాలి

9వ పేజీ తరువాయి ..

చేసుకోవాలన్నారు. ఉన్నత విద్య పూర్తయ్యేసరికి మంచి ఉద్యోగాలు పొందే స్థాయికి విద్యార్థులు ఎదగాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ మహతి కాలేజ్ అనుబంధంగా ఏర్పాటుచేసిన క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ద్వారా క్లైమేట్ చేంజ్ పై ఏఐ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రతి ఒక్కరు ఆ కోర్సు చదవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు కూడా వచ్చే అవకాశం ఉన్నాయని ఆయన తెలియజేశారు. విద్యార్థులకు పార్ట్ టైం జాబ్స్ చేసుకోవడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహతి డిగ్రీ కాలేజ్ చైర్మన్ జివిఎల్ఎన్ రాజు, ప్రిన్సిపల్ మధుసూదన రావు, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సీఈవో ప్రతాప్ రాజు పాల్గొన్నారు.

## ఆరోగ్య రంగం సవ్యంగా నడవాలంటే..

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ప్రాచీన కాలంలో ఔషధం అనే పదం వినగానే గుర్తుకు వచ్చే పేరు దన్వంతరి అని అవంతి కళాశాల అధినేత, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు తగరపువలస, అవంతి ఇంజీనీరింగ్ కళాశాల లోని ఫార్మసీ సైన్సెస్ విభాగం అధ్వర్యంలో గురువారం ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి, ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ, ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం ప్రతీ ఏటా సెప్టెంబర్ 25న ప్రపంచ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మాసిస్ట్‌ల సేవలను ప్రోత్సాహించా లనే ఉద్దేశంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, ఈ దినోత్సవాన్ని టర్కీలోని ఇస్తాంబుల్‌లో జరిగిన ఇంటర్నేష నల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ కాంగ్రెస్ (ఎఫ్ఐపి) 2009లో స్థాపించారని వివరించారు. ఈ దినోత్సవం ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణలో ఫార్మాసిస్ట్‌ల ముఖ్యమైన పాత్రను, వారి సేవలను గుర్తించడంతో పాటు ఔషధాల సురక్షితను, ఔషదాలు సరైన విధానంలో వినియోగించే విధానాన్ని తెలియజేసి ఆరోగ్యాన్ని సంరంక్షించడంలో తోడ్పటనిస్తోందాన్నారు. ఆరోగ్య రంగం సవ్యంగా నడవాలంటే ఫార్మాసిస్ట్‌ల అవసరం ఏంతో ముఖ్యమన్నారు. అనంతరం ఫార్మాసీ అధ్యాపకులను అవంతి, ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. విజయనగరం డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆర్.లలిత, అపోలో హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.అనురాధ, చెన్నై క్లీనికల్ రీసెర్చ్ జెనరల్ మెడిసిటీ డా.హరిహరన్ సుకుమారన్, ఫార్మాసి కళశాల ప్రిన్సిపాల్ కే.పూర్ణ నాగశ్రీ, కశాశాల యాజమాన్యం తథిథరులు పాల్గొన్నారు.

## పోర్టులో ఏక్‌దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్

9వ పేజీ తరువాయి ..

శుభ్రతపై అవగాహన కల్పించడం శుభ్రత అలవాట్లును అలవరకుచుకోవడం సరైన వ్యర్ధ నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం కోసం పోర్ట్ పలు కార్యక్రమాలను రూపొందించింది. పోర్ట్ షిప్పింగ్ అండ్ వాటర్వేస్ మంత్రిత్వ శాఖ అదేశాల మేరకు పోర్ట్‌లో ఏక్‌దిన్ ఏకగంటా ఏక్ సాథ్ కార్యక్రమాన్ని ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం సాలిగ్రామపురంలో నిర్వహించింది. ఏక్‌దిన్ ఏక్ గంటా ఏక్ సాథ్ కార్యక్రమం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శుభ్రత ఉద్యమం అని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా దైనందిన జీవితంలో శుభ్రత ప్రాముఖ్యతను తెలియజేయడం విద్యార్ధులు ఉద్యోగులు, అధికారులు పౌరులు అందరూ చురుకైనా పాత్రపోషించేలా ప్రోత్సహించడం సమాజం మెఉత్తం కలిసి శుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రేరణ ఇస్తోంది. ఈకార్యక్రమంలో దుర్గేష్‌కుమార్ దూభే, ఐఆర్డీఎస్ , డిప్యూటీ ఛైర్‌పర్సన్ , విభాగాధిపతులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'గ్రేటర్'లో జోన్ల పునర్వ్యవస్థీకరణ

విశాఖపట్నం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

జీవీఎంసీలో 8 జోన్లగా పరిధిని 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో.. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఆయన ఛాంబర్‌లో విభాగాధిపతులతో జోనల్ పునర్వ్యవస్థీకరణ కార్యాచరణపై కమిషనర్ కేతన్ గార్గ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతం ఉన్న జోన్ల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రస్తుతం ఉన్న 8 జోన్లను 10 జోన్లుగా ఏర్పాటు చేస్తూ అనుమతిని ఇచ్చిందన్నారు. క్రొత్త జోన్ల వివరాలను కూడా ఆయన వివరించారు.

### జీవీఎంసీ కొత్త జోన్ల వివరాలు

భీమునిపట్నం జోన్.. వార్డులు: 1, 2, 3, 4- మొత్తం 4 వార్డులు - 58.884 చ.కి.మీలు.

### మధురవాడ జోన్..

వార్డులు: 5, 6, 7, 8, 98, మొత్తం 5 వార్డులు-95.668 చ.కి.మీలు.

### ఈస్ట్ జోన్..

వార్డులు: 9, 10, 11, 12, 13, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 28, మొత్తం 15 వార్డులు - 48.527 చ.కి.మీలు.

### నార్త్ జోన్..

వార్డులు: 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55, మొత్తం 17 వార్డులు - 19.928 చ.కి.మీలు

### సౌత్ జోన్..

వార్డులు: 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41, మొత్తం 13 వార్డులు - 9.698 చ.కి.మీలు.

### వెస్ట్ జోన్..

వార్డులు: 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92, మొత్తం 14 వార్డులు - 72.937 చ.కి.మీలు.

### పెందుర్తి జోన్..

వార్డులు: 88, 93, 94, 95, 96, 97, మొత్తం 6 వార్డులు - 75.038 చ.కి.మీలు.

### గాజువాక జోన్..

వార్డులు: 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, 87, మొత్తం 15 వార్డులు - 108.115 చ.కి.మీలు.

### అగనంపూడి జోన్..

వార్డులు: 77, 78, 79, 85, మొత్తం 4 వార్డులు - 102.830 చ.కి.మీలు,

### అనకాపల్లి జోన్..

వార్డులు: 80, 81, 82, 83, 84, మొత్తం 5 వార్డులు- 41.079 చ.కి.మీలుగా విభజించారు. నూతనంగా ఏర్పడిన జోన్లకు కావలసిన కార్యాలయాలకు అవసరమగు ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు అందుకు తగిన అధికారులను, సిబ్బందిని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఉన్నతాధికారులను కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు.

## దసరా సందర్భంగా ఆపరేషన్ లంగ్స్ 2.0కు తాత్కాలిక విరామం

### ఆక్రమణల తొలగింపుపై జీవిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు వెల్లడి



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా ఆపరేషన్ లంగ్స్ 2.0 ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌కు తాత్కాలిక విరామం ఇవ్వడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధి దిశగా జీవీఎంసీ పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 2.0 కొనసాగుతోందని, అయితే దసరా వేడుకల దృష్ట్యా ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆక్రమణదారులు స్వయంగా వారి ఆక్రమణలను తొలగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరంలో పలువురు వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలు పాటించకుండా టిఫిన్ సెంటర్లు, ఫుడ్ స్టాల్స్, తినుబండారాలు నడుపుతూ, ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నారని, హోటల్స్, రెస్టారెంట్లలో జీవీఎంసీ "షీ" టీమ్స్ ఇప్పటికే తనిఖీలు నిర్వహిస్తూ, ఆహార పదార్థాలలో కార్సినోజెన్స్ ఉన్నట్లు తేలడంతో చట్టపరమైన చర్యలు ప్రారంభించడం జరిగినదని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. ఇంకా, కొన్నిచోట్ల తొలగించిన ఆక్రమణల వద్ద మరలా వ్యాపారులు ఆక్రమణలను ప్రారంభిం చినట్లు గుర్తించామని, ఇలాంటి ఆక్రమణలను వెంటనే, స్వచ్ఛందంగా తొలగించాల్సిన అవసరం ఉందని జీవీఎంసీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం అర్హులైన వీధి విక్రయదారుల జీవనోపాధిని, సంక్షేమాన్ని కాపాడుతూ, వారి ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి, అలాగే నగరంలోని ఫుట్‌పాత్‌లు, రహదారులు, జంక్షన్లను అందంగా, ప్రజలకు మరియు వాహనదారులకు అనుకూలంగా మార్చేందుకు చేపడుతున్నామని తెలిపారు .వెండర్ జోన్లు ఏర్పాటు చేసి, అర్హులైన విక్రయదారులను గుర్తించి, నిర్దేశిత ప్రదేశాల్లో అవసరమైన అనుమతులతో వ్యాపారం చేయడానికి అవకాశం కల్పించబడుతుందని పేర్కొన్నారు.

## ఏక్ దిన్, ఏక్ సాథ్, ఏక్ ఘంట కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ పీలా



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

నగర పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ 18వ వార్డు అప్పు ఘర్ వద్ద స్వచ్ఛత హి సేవ - 2025లో భాగంగా ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గొలగాని మంగవేణి, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి ఈ.ఎన్.వి నరేష్ కుమార్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ 2025 తో సమన్వయం చేసుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛత పఖ్వాడ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నేడు ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. నగర పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిరోజు ప్రతి ఒక్కరూ ఒక గంట తమ ఇల్లు తో పాటు తమ పరిసరాలు పరిశుభ్రతకు సమయం కేటాయించి శ్రమదానం చేసేందుకు కృషి చేయాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో నివాసిత సంక్షేమ సంఘాలు, యువత, ఎన్జీవోస్ భాగస్వాములై ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని పారిశుధ్య నిర్వహణపై ప్రజలలో చైతన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి వ్యర్థాలను వేరుచేసి తమ ఇంటి వద్దకు వచ్చే క్లాప్ వాహనాలకు అందించాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అధికారులు నిత్యం పారిశుద్ధ్యం పనులపై పర్యవేక్షణ చెయాలన్నారు. అనంతరం రోప్ వే ఎదురుగా ఉన్న బీచ్ ప్రాంతాన్ని పరిశీలించి వ్యర్థాలను వెలికి తీసి పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ప్రధాన వైద్యాధికారికి మేయర్ ఆదేశించారు. 18 వ వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణకు నిరంతరం ప్రజలను భాగస్వామ్యం చేసి కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టామని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, వారు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించాలని తెలిపారు. ప్రజలు తమ ఇంటి వ్యర్థాలను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని తెలిపారు. తదుపరి జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో నగర ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని పారిశుద్ధ్య నిర్వహణకు, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని తెలిపారు. ప్రజల సహకారం లేనిదే పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఉన్నా నగరం పరిశుభ్రత చెందదని అందుకు ప్రజలు తమ వ్యర్థాలను డస్ట్ బిన్ లేదా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మునగాడ తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి కంపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మునగాడ తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి కంపు కొడుతుంది. అక్కడి అవినీతి ఉద్యోగులు ప్రతి పనికి లంచం తీసుకుంటూ అక్రమార్జనకు అలవాటు పడి జేబులు నింపుకుంటున్నారు. తాజాగా మునగాడ తాసిల్దార్ కార్యాలయంలో ఇద్దరి అవినీతి ఉద్యోగుల బాగోతం బట్టబయలైంది. అర్జీదారునికి సర్వే సర్టిఫికేట్ ను ఇవ్వడానికి, ఎండార్స్ మెంట్ సర్టిఫికేట్‌ను ప్రాసెస్ చేయడానికి గాను లంచం డిమాండ్ చేశారు. బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించడంతో సదరు అవినీతి ఉద్యోగుల వ్యవహారం ఏసీబీ అధికారులు బయటపెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి విశాఖపట్నంకు చెందిన బొడ్డేపల్లి రవితేజ, తన ఇంటికి సంభందించి సర్వే నెంబరు తప్పుగా వుండగా, దానిని సర్వేచేసి సరైన సర్వే రిపోర్టును ఇవ్వమని విశాఖపట్నం జిల్లా, మునగాడ తహసిల్దారు కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆ మేరకు సర్వే చేసి రిపోర్టు ఇచ్చేందుకు గాను సదరు తహసిల్దారు కార్యాలయంలో మండల సర్వేయర్‌గా పనిచేయుచున్న రంగోలి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కర్రి నగేష్‌లు సదరు దరఖాస్తు దారుడు రవితేజ వద్దనుండి రూ.30 వేలు లంచంగా డిమాండు చేశారు. అయితే బాధితుడు బొడ్డేపల్లి రవితేజకు ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక, ఎ.సి.బి. టోల్ ఫ్రీ నెం.106కు ఫోన్ చేసి సదరు ఇద్దరు అధికారులపై ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ కేసు నమోదు చేసి నిఘా వేశారు. మండల సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ లు పంజాబ్ హోటల్ జంక్షన్, మహాత్ కాలనీలో వున్న సచివాలయం వద్ద ఫిర్యాదు దారుడి వద్దనుండి గురువారం లంచం డబ్బులను తీసుకుంటుండగా డిఎస్పి నాగేశ్వరరావు తమ బృందంతో కలిసి సదరు ఇద్దరు అవినీతిపరులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు..అనంతరం వారిని అరెస్ట్ చేసి అరెస్టు చేసి విశాఖపట్నం లోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో..

9వ పేజీ తరువాయి ..

హేమ్‌రామ్, రీజనల్ హెడ్ జె సింహాచలం, ఇతర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాథ్ అనే నినాదంతో ఈకార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవ 2025 అనేది స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద దేశవ్యాప్తంగా నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమం సెప్టెంబర్ 17న ప్రారంభమై గాంధీ జయంతి అక్టోబర్ 2న ముగుస్తుందని తెలిపారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ..

9వ పేజీ తరువాయి ..

పట్ల తమ కట్టుబాటును వివరించారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో స్వచ్ఛోత్సవ్‌లో భాగంగా విశాఖలోని ఆర్కె బీచ్ వద్ద సముద్రతీర శుభ్రతకార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఉద్యోగులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొని పర్యావరణ బాధ్యత స్థిరమైన జీవన శైలుల ప్రాముఖ్యతను తెలిపారు. ప్రాంతీయ ప్రధాన అధికారి ఏవి రమణమూర్తి మాట్లాడుతూ జాగ్రత్త, శుభ్రత రెండూ సమాజ అభివృద్ధికి తప్పనిసరిని అని అన్నారు. పాలనలో పారదర్శకతను జాగ్రత్త బలపరుస్తుందన్నారు. అదే విధంగా ఆరోగ్యకర మైన పర్యావరణానికి పునాదులను బలపరుస్తుందని చెప్పారు. సామాజిక, నైతిక పర్యావరణ సంబంధిత కార్యక్రమాలలో చురుకైనా భాగస్వామ్యంతో రాష్ట్ర నిర్మాణానికి సార్ధకంగా తోడ్పడేందుకు కట్టుబడి ఉందన్నారు.

## వాట్సాప్ ఫార్వర్డ్ ఖరీదు ఒక నిండు ప్రాణం

9వ పేజీ తరువాయి ..

సీఐడీ కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని ముందు విశాఖలోని స్టేషన్ కు, ఆ తర్వాత చిన్న ఇండికా కారులో ఇరుక్కుని కర్నూలు జిల్లాకు తరలించారని తెలిపారు. విశాఖ, విజయనగరం జిల్లాల్లో కేసును విచారించే అవకాశమున్నా, పీక్ కోవిడ్ లో కర్నూలు వరకూ తీసుకువెళ్లడం, కోవిడ్ ఎటాక్ అయ్యి కిషోర్ చనిపోవడం జరిగిందని గుర్తు చేశారు.

## ఇంటర్వ్యూకి వెళ్లిన డాక్టర్ రాజస్థాన్‌లో మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరానికి చెందిన ఓ వైద్యుడు రాజస్థాన్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశాఖకు చెందిన న్యూరో సర్జన్ కిరణ్ కుమార్ (38) రాజస్థాన్ బార్మేర్లోని హోటల్లో మృతిచెందాడు. ఒక ఇంటర్వ్యూ నిమిత్తం ఆయన గుజరాత్ లోని ఓ ఆసుపత్రికి వెళ్లాడు. ఈ మేరకు బుధవారం హోటల్ సిబ్బంది పలుమార్లు డోర్ తట్టినా స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని తలుపులు తీయగా డాక్టర్ లోపల విగత జీవిగా పడి ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలంలో మందుల ప్యాకెట్లను గుర్తించారు. డాక్టర్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భద్రపరిచారు. కేసు నమోదు చేసి ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతుని బంధువులకు సమాచారం అందించారు.

## ప్రతిభతో మైమరపించిన యువత

### టాలెంట్‌తో మెప్పించిన నర్సింగ్ విద్యార్థులు -ఘనంగా ముగిసిన నర్సింగ్ విద్యార్థుల రెండు రోజుల రాష్ట్ర సదస్సు

విశాఖపట్నం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా 31వ ఎస్ఎన్ఏ ఐద్వైవార్షిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సు 2025 ఘనంగా ముగిసింది. ట్రైన్డ్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ టుడే లీడింగ్ టుమారో ద జర్నీ ఆఫ్ ఏ నర్సింగ్ స్టూడెంట్ అనే అంశంపై సదస్సును నిర్వహించింది. ముందుగా ఫ్లోరెన్స్ నైటేంగిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన దాదాపు మూడు వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా రెండు రోజుల రాష్ట్ర సదస్సులో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు డాక్టర్ సి.ఆర్ షంషీర్ బేగం మాట్లాడుతూ విశాఖ వేదికగా నిర్వహించిన రెండు రోజుల సదస్సు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భాగస్వామ్యం, వారి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధానం ఎంతో అభినందనీయమ న్నారు. సదస్సును సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను ప్రదర్శించిన తీరును అభిలష నీయమన్నారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యదర్శి ఏపీ ఎన్.ఎం.సి రిజిస్ట్రార్ ఆచార్య కె. సుశీల మాట్లాడుతూ నిత్యం పుస్తకాలతో మమేకమై ఉండే విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక, మేధో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారన్నారు. పోటీలలో పాల్గొనడం, ప్రతిభ చూపడం వారిలో సామర్థ్యాలను వెలుగులోకి తెచ్చాయన్నారు. భవిష్యత్ తరం నాయకత్వానికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నారన్నారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్రప్రదేశ్ ఎస్.ఎన్.ఎ సలహాదారు డా.ఎం.సత్యవల్లి అసోసియేషన్ తరపున భాగస్వాములైన కళాశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగోలి, పేపర్ ప్రజెంటేషన్, క్రీడలు, సాంస్కృతి అంశాలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూ టివ్ సభ్యులు కె.ఝాన్సీ లక్ష్మీభాయి, డి.ఉష పన్నగ వేణి, డాక్టర్ టి. అన్నమ్మ, కె.పద్మావతి, ఆచార్య బి.అనంతమ్మ, కె.వి శ్రీ దేవి, జె.లీల, ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్ పర్సన్ ప్రీతం లూక్స్, కో చైర్ పర్సన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DHARMALA GUNAVATHI W/O DHARMALA SUNDARA REDDY previously called DARMALA GUNAVATHI R/O 65-3-1/F, HANUMAN SANJEEV COLONY, SRIHARIPURAM, VIZAG now changed my name from DARMALA GUNAVATHI to DHARMALA GUNAVATHI. Henceforth I will be called as DHARMALA GUNAVATHI for all purposes.
(Ro.24021)

★ I, DHARMALA SUNDARA REDDY S/O DHARMALA APPA RAO previously called DARMALA SUNDARA REDDY R/O 65-3-1/F, HANUMAN SANJEEV COLONY, SRIHARIPURA, VIZAG now changed my name from DARMALA SUNDARA REDDY to DHARMALA SUNDARA REDDY. Henceforth I will be called as DHARMALA SUNDARA REDDY for all purposes.
(Ro.No.24024)

★ I, DHARMALA RAMANAMMA W/O DHARMALA APPA RAO previously called DARMALA RAMANAMMA R/O 65-3-1/F, HANUMAN SANJEEV COLONY, SRIHARIPURAM, VIZAG now changed my name from DARMALA RAMANAMMA to DHARMALA RAMANAMMA. Henceforth I will be called as DHARMALA RAMANAMMA for all purposes.
(Ro.No.24022)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## కాత్యాయనీ దేవిగా దుర్గమ్మ

మాధవధార, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సీతాన గార్డెన్స్‌లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు అమ్మవారిని కాత్యాయనీ దేవి అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్దఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కీర్తి తెలిపారు. ఈనెల 30వ తారీఖున మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5000 భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన 113 పోలీస్ సిబ్బందికి రివార్డులు

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ప్రతిభ కనబరిచిన విశాఖ సిటీ పోలీస్ సిబ్బందికి నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి రికార్డులను అందజేశారు. సోమవారం ఆయన క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించి గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 113 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేశారు. నగర పోలీసు శాఖ నందు హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి శంఖబ్రత చర్యలు తీసుకున్న విషయం విధితమే.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 113 మంది, హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇచ్చారు. స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రత బాగ్చికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పదోన్నతి పొందిన సిబ్బందికి సత్కారం..

### - ర్యాంకులతో పాటు పోస్టింగ్ ఆర్డర్స్ అందజేత

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా గురువారం పోలీసు కమిషనరేట్ కు చెందిన 12 మంది సిబ్బందికి పదోన్నతులు అందజేశారు. వీరిలో ఏడుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళు ళ్లగా, ఐదుగురు హెడ్ కానిస్టేబుళ్ళకు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా, పదోన్నతి అందజేశారు. సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి శంఖబ్రత పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సదరు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్)కు ఆహ్వానించి, నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్వయంగా అందజేశారు.

## 234 బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహే సేవ కార్యక్రమం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



234 బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యం లో స్వచ్ఛతహే సేవ సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందనీ కమాండెంట్ మహేశ్వరయ్య తెలిపారు. అందులో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకి ప్రైమరీ హెల్త్ సెంటర్ మధురవాడ దగ్గర ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 234 బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యంలో 155 మందితో పాటు హాస్పటల్ స్టాఫ్, గ్రామ ప్రజలు, ఉద్యోగులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు.

## పద్మనాభం బిజెపి కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

పద్మనాభం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న బిజెపి కార్యాలయంలో గురువారం బిజెపి వైద్య విభాగ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ నాయకులు రూపాకుల రవికుమార్, కృష్ణారావు, మహేష్, శ్రీనివాసరావు, గౌరిరెడ్డి ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ మధురలో 1916 సంవత్సరం సెప్టెంబరు 25వ తేదిన జన్మించారని అన్నారు. దీన్ దయాళ్ గొప్ప మానవతా వాదం సిద్ధాంతకర్తని ఆర్ ఎస్ ఎస్ సంఘానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరావు, సోమేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రపంచ పరిశోధకుల జాబితాలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యులు

ఆరిలోవ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

స్టాన్ ఫోర్డ్/ఎల్సెవియర్ యూనివర్సిటీలు సంయుక్తంగా ప్రకటించిన ప్రతిష్ఠాత్మకమైన -2025 జాబితాలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు ఉత్తమ పరిశోధకులకు స్థానం సంపాదించుకున్నారని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల యాజమాన్య వర్గం సగర్వంగా ప్రకటించింది. స్టాన్ఫోర్డ్/ఎల్సెవియర్ ర్యాంకింగ్స్ ప్రపంచ వ్యాప్తంగా రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలను తమ జీవితకాల కృషి ఆధారంగానూ, వార్షిక సైటేషన్ డేటా ఆధారంగానూ గుర్తిస్తాయి. 2025 సంవత్సరానికి గాను 61 మంది భారతీయ నేత్రవైద్య శాస్త్రవేత్తలు వార్షిక ర్యాంకింగ్స్‌లో స్థానం సంపాదించుకోగా, వీరిలో 15 మంది ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందినవారు కావటం విశేషం. ఈ పరిశోధనా గుర్తింపు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అంకిత భావంతో చేసే విశిష్టమైన పరిశోధనా శక్తిని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిబింబిస్తుంది. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ మరోసారి తన నేత్ర వైద్య పరిశోధనలలో ప్రపంచ నాయకత్వాన్ని ప్రదర్శించింది. ప్రతిష్ఠాత్మక 2025 స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితాలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ కు చెందిన ఏడుగురు శాస్త్రవేత్తలు జీవితకాల ర్యాంకింగ్ మరియు పదిహేను మంది శాస్త్రవేత్తలు 2025 వార్షిక ర్యాంకింగ్ లలో స్థానం పొందారు. ఈ జాబితా ప్రకారం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. గుళ్లపల్లి ఎన్ రావు భారతదేశంలో నేత్రవైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్ లో రెండవ స్థానంలో నిలిచారు. ఆయన జీవితకాల పరిశోధనా ప్రభావంతో పాటు, 2024 సంవత్సరానికిగాను ఆయన కనబరిచిన వార్షిక పనితీరు ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. భారతదేశ నేత్రవైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్ పొందినవారిలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ చెందిన డా గుళ్లపల్లి ఎన్. రావ్, డా సావిత్రి శర్మ, ప్రొ బాలసుబ్రమణియన్ డి, డా మహ్మద్ జావిద్ అలీ, డా ప్రశాంత్ గార్గ్, డా తారాప్రసాద్ దాస్, డా.స్వాతి కలికి ఏడుగురు పరిశోధకులు నేత్రవైద్య జీవితకాల ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించుకున్నారు. ఇది ప్రపంచస్థాయి ర్యాంకింగ్స్‌లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థను మరియు భారతీయ నేత్రవైద్యుల నిరంతర పరిశోధనా కృషిని మరియు వినూత్న విజ్ఞానాన్ని పరిశోధనా కేంద్రంగా భారతదేశ స్థానాన్ని నొక్కి చెబుతున్నాయి.

## చిన్నాపురం గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు

పద్మనాభం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



మండలంలో చిన్నాపురం గ్రామంలో సర్పంచ్ ఈగల అరుణకుమారి ఆధ్వర్యంలో గురువారం ఐ సి డి ఎస్ సిబ్బంది పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపం ఉన్న బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యమని ఆమె అన్నారు. స్థానికంగా దొరికే లభ్యమయ్యే ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను గ్రామ ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరామమూర్తి,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 9వ వార్డు లో 'ఏక్ దిన్ - ఏక్ గంట - ఏక్ సాత్'



ఆరిలోవ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి పాటుపడాలని జూన్-2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, టిడిపి వార్డు ఇంచార్జ్ బుడుమూరు గోవింద్ లు అన్నారు. ఈ మేరకు గురువారం తొమ్మిదో వార్డ్ జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రక్కన ఉన్న పార్కులో ప్రధాని నరేంద్ర మోడీ 'ఏక్ దిన్ – ఏక్ గంట – ఏక్ సాత్' పిలుపుమేరకు దేశంలో ప్రతి పౌరుడు రోజులో ఒక గంట కలిసికట్టుగా తమ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో శుభ్రం చేసుకోవడం ద్వారా దేశంలో అన్ని నగరాలు పరిశుభ్రతలో ముందు ఉంటాయని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ 2025లో భాగంగా జీవీఎంసీ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు చీపురు పట్టి అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం చిన్నాజీ రావు, శానిటరీ సూపర్వైజర్లు, బాదర బాలరాజు, ఒమ్మి రాజు, కందుల దుర్గా, సీర ఆనంత్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో ఘనంగా ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమం

పద్మనాభం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



మండలం కేంద్రమైన పద్మనాభం గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏక్ దిన్, ఏక్ గంట,ఏక్ సాత్ కార్యక్రమం ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్‌పై ఎంపీపీ కె.రాంబాబు, జెడ్పిటీసీ గిరిబాబు, మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, ఇన్‌చార్జి ఎండి ఒ.జయ ఉమ, ఎపిఎం రమణ, గ్రామ పెద్దలు తాలాడ పద్మనాభం, పరిశుభ్రతపై ర్యాలీ, మానవహారం, ప్రతిజ చేసారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల కార్యకలాపాలపై నిఘా పెంచండి

### అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించండీ -లాంగ్ పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించండి -రివ్యూ మీటింగ్‌లో సీపీ శంఖబ్రత బాగ్చి

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ఈ నెల రివ్యూ మీటింగ్‌లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. విజయదశమి పురస్కరించుకుని నగరంలో పండుగ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతముగా జరిగేలా అన్ని పోలీసు స్టేషన్ అధికారులకు సీపీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డిపిఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్డిపిఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు.నగరంలో పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. సిపి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. వి ఎం ఎస్(విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్‌లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు.కోర్టు కేసుల్లో ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు, సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-2 (ఎల్ అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, డి.సి.పి (అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్ నగర ఏ.డి.సి.పిలు, ఏ.సి.పిలు, స్టేషన్ ఎస్.హెచ్.ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవధార, ఎన్ఏడి పరిధిలో రేపు పవర్ కట్

మాధవధార, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్‌లో విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం ఎన్ ఏ డి ఫీడర్,ఎయిర్ పోర్ట్ ఫీడర్‌లో శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార, సాయి నగర్,పార్వతి నగర్, టాటా మోటార్స్ ఏరియా,జాకీర్ హుస్సేన్ నగర్, ఎన్ ఏ డి, గణేష్ నగర్, కరాసా,గౌరి నగర్, విమాన్ నగర్,సాకేత పురం, కాకాని నగర్,దుర్గ పురం పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## జీఎస్టీ సంస్కరణలు, మారిన ధరలపై వినియోగదారులకు అవగాహన

### డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సమావేశంలో జేసీ మయూర్ అశోక్



విశాఖపట్టణం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

జీఎస్టీ సంస్కరణలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, మారిన ధరలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. ఈ మేరకు గురువారం డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులతో కలెక్టరేట్ వీసీ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతు బజార్లు, రేషన్ దుకాణాలు, ఆర్టీసీ, ఆర్టీవో, ఏపీఈపీడీసీఎల్, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల పరిధిలో చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. సభ్యుల నుంచి అధికారుల నుంచి వివిధ అంశాలపై సలహాలు, సూచనలు స్వీకరించి పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. జీఎస్టీ సంస్కరణలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు ఉండాలని, వాటిపై పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అధికారులు, వినియోగదారుల సంక్షేమ సంఘాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని హితవు పలికారు. నిబంధనల ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, సివిల్ సప్లైస్ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

విశాఖపట్నం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త




పెద్ద వాల్తేరు దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని వేదమంత్రములతో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు జరుగుతున్నాయి. ఈరోజు అమ్మవారు కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో అర్చనలు, విశేష పూజలు, ఉత్సవమూర్తికి అభిషేకములు నిర్వహించారు. వేద పండితుల సారధ్యంలో చండీ హోమం జరిగింది. ఈ రోజు సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన వేద పండితులు బ్రహ్మశ్రీ కందుకూరి సుబ్రహ్మణ్య శర్మ గారిచే చండీ పారాయణ విశిష్టత మరియు సంజన డాన్స్ అకాడమీ వారి కూచిపూడి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఆలయ ఈవో కే గాయత్రి చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సేవలు మరువలేనివి

గాజువాక,సెప్టెంబర్25,ప్రభాతవార్త:



పాతకర్నవానిపాలెం బిజేపి కార్యాల యంలో జన్ సంఘ్ పూర్వ అధ్యక్షులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యా య జయంతి వేడుకలు నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ఘనం గా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్ సంఘ్ పార్టీ అధ్యక్షులుగా పని చేసారని అన్నారు. ఆయన పార్టీ సిద్ధాంతకర్త అని అన్నారు. ఏకాత్మతా మానవతావాదం అన్న సిద్ధాంతాన్ని రూపొందించి విలువలతో కూడిన రాజకీయాలను చేయాలని సూచించారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, మండల అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు, పేర్ల అప్పారావు, వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ బ్లాస్ట్‌లో 4గురు కార్మికులు స్వచ్ఛంద పదవి విరమణ

గాజువాక,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నిచర్ ఎంసిఎస్ డిపార్ట్మెంట్లో నలుగురు కార్మికులు స్వచ్ఛంద పదవి విరమణ, ఒకరు ఉద్యోగ విరమణ చేసారు. రాజేంద్ర ప్రసాద్, మార్టూపూడి పరదేశి, ఇంటిబిల్లి ప్రకాష్, గంట్యాడ సత్య రావు, ఏ రమణలు ఎంసీఎస్ సెక్షన్లో,మెకానికల్, ఎలక్ట్రికల్ విధులు నిర్వహించి గురువారం పదవి విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఐఎన్టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. ఉక్కు అభివృద్ధికి వారు గత 37సం.లుగా చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, కేఎల్ ప్రసాద్, చంద్రశేఖర్, లక్ష్మణరావు, ఏ శ్రీనివాసరావు, మసన్ రాజు, మొలకలపల్లి అన్వేష్, పెట్టా రెడ్డి, బోరా శశిభూషణ్, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి పెంటారావు, అండి బోయిన అప్పారావు, నక్క వెంకటరమణ , గంట్యాడ సత్యారావు, గొందేశి అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవి అలంకారంలో శ్రీ దుర్గాలమ్మ



విశాఖపట్నం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త

పూర్ణా మార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం లో శ్రీ దేవీ శరన్నవరాత్రులు వైభవోపేతంగా జరుగుతున్నాయి. వచ్చే నెల రెండో తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు చెప్పారు.శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు గురువారం శ్రీ కాత్యాయిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారిని భవానీ మాలలు ధరించిన భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో దర్శించుకుని కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. శుక్రవారం శ్రీ అమ్మవారు లలితా త్రిపుర దేవిగా భక్తులకు దర్శనమిస్తారు.

### ప్రమాదాలు తగ్గేలా.. పరివర్తన కలిగేలా..

## ఏఐ సాయంతో ట్రాఫిక్ నిర్వహణ

### భవిష్యత్తు కార్యాచరణపై జిల్లా కలెక్టర్, సీపీలతో కలిసి సమీక్షించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఇటు పర్యాటకంగా.. అటు ఆర్థికంగా దినదిన వర్ధమానంగా ఎదుగుతున్న విశాఖ మహా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ సులభమైన పద్ధతుల ద్వారా సాగాలని, ప్రజల రాకపోకలు.. ప్రయాణాలు ప్రశాంత వాతావరణంలో సాగాల్సి ఉందని, దీనికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన పరిష్కారం కనుగొనాల్సి ఉందని స్థానిక ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించినట్లయితే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, నిర్వహణ కూడా సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖపట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ, నిబంధనల ఉల్లంఘన, అపరాధ రుసుం విధింపు, వసూళ్లు, ప్రజల పరివర్తన తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జీవీఎంసీ అధికారులు, వివిధ సాంకేతిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంపీ మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై ఆయన అభిప్రాయాలను వెల్లడించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీలు పలు అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడిస్తూ, సూచనలు అందజేశారు. ఈ క్రమంలో బృహస్పతి, అవిరోస్, ఆర్కడిస్, నయన్ అనే సాంకేతిక సంస్థల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు చేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఇండోర్, లక్నో, ఢిల్లీ ఇతర నగరాల్లో అవలంబిస్తున్న సాంకేతిక విధానాల గురించి తెలియజేశారు. సాంకేతిక సహాయంతో ఏ విధంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి వచ్చు, నిబంధనలు ఉల్లంఘించిన ఘటనలను ఏ విధంగా నమోదు చేయవచ్చు తదితర అంశాలపై ఇటీవల చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు నమూనాలను వివరించారు. నగరంలో ఎయిర్ పోర్టు రోడ్డు, ఆర్కే బీచ్, బిర్లా జంక్షన్, పంజాబీ హోటల్, ఆర్ అండ్ బి జంక్షన్లలో సేకరించి నమూనాలను ప్రదర్శించారు. విశాఖలో భవిష్యత్తు ట్రాఫిక్ సమస్య, సిగ్నలింగ్ వ్యవస్థ అనుసంధానం, డ్యాష్ బోర్డు నిర్వహణ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ అలెర్ట్స్, పార్కింగ్ రూల్స్ తదితర అంశాలపై విపులంగా ప్రజెంటేషన్ చేశారు.

### అక్టోబర్ చివరి నాటికి టెండర్ల ప్రక్రియ...

అనంతరం ఎంపీ మాట్లాడుతూ సాంకేతిక సహాయాన్ని సమృద్ధిగా వినియోగించినట్లయితే ప్రమాదాలు తగ్గటంతో పాటు, ప్రజల్లో పరివర్తన కూడా కలుగుతుందని, నిబంధనల ఉల్లంఘన తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు సులభంగా ప్రయాణాలు సాగించేలా ఆధునిక పద్ధతులు ఉండాలని, ఆ దిశగా అధికారులు, సాంకేతిక నిపుణులు చర్యలు తీసుకోవాలని సూచించారు.



Main tab page 12_Main tab page 12.qxd 9/25/2025 11:15 PM Page 1






## భవనాలు ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయండి

**- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ**

**పాడేరు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



పాడేరు మండలంలో పలు నిర్మాణం భవనాల ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయమని ఐ టి డి ఏ పిఓ తిరుమణి శ్రీ పూజ అధికారులు ఆదేశించారు. గురువారం రెగ్యులర్ ఇన్స్పెక్షన్ లో భాగంగా పాడేరు మండలం రణం పాడి గ్రామంలో మల్టీ పర్పస్ సెంటర్ ను, లెగిసి పల్లి గ్రామంలో గోకులం షడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా భవనము నాణ్యత, విస్తీర్ణ, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, వాష్ రూమ్, సదుపాయాలు పై ఆరా తీశారు. భవనాలు నిర్మాణం పూర్తయిందని, ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ పాడేరు డిఇ ఎస్ సింహాచలం, పాడేరు ఎఇ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సౌకర్యం కల్పించండి: ఎంపిపి అనూషదేవికు వినతి

**చింతపల్లి సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని కొమ్మంగిపంచాయతీ, కొమ్మంగి పెద్ద వీధి గ్రామం లో చేతి పంపు (బోర్ )మంజూరు చేసి, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చింతపల్లి మండల అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు మాట్లాడుతూ చింతపల్లి మండలం కొమ్మంగి పెద్దవీధి గ్రామం లో సుమారు 20 కుటుంబాలకు పైగా నివసిస్తున్నా మన్నారు. కొన్నేళ్ళ క్రితం గ్రామస్తుల సౌకర్యార్థం తాగునీటి అవస రాలు తీర్చేందుకుగాను మంచి నీటి ట్యాంకును నిర్మించి, అన్ని గృహాలకు సరఫరా జరిగేదని అన్నారు.. అయితే కొద్ది నెలలుగా ఆ మంచినీటి పథకం (ట్యాంకు) మరమ్మత్తు లకు గురి కావడంతో మంచి నీరు సరఫరా నిలిచి పోయిం దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో త్రాగు నీటి అవసరాలు తీర్చుకు నేందుకు తప్పనిసరి పరి స్థితుల్లో, సుదూర ప్రాంతం లో ఉన్న ఊటగెడ్డను ఆశ్రయించి, మంచినీరును తీసుకు వస్తు న్నట్లు గ్రామస్తులు ఎంపీపీ కి వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధు లు స్పందించి, కొమ్మంగి పెద్దవీధి గ్రామంలో ఏర్పడిన మంచినీటి సమస్య పై దృష్టి సారించి, తాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో :ఈగల్ బృందం ఇన్స్పెక్టర్ నాగార్జున

**చింతపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



చింతపల్లి గ్రామంలోని మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఐ జీ పీ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు ఈగల్ టీం గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఈగల్ బృందం ఇన్స్పెక్టర్ డి. నాగార్జున మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈగల్ చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లు – ఆపరేషన్ గరుడ (మెడికల్ షాపుల తనిఖీలు), ఆపరేషన్ ఈగల్ (రైలు మార్గంలో అక్రమ రవాణా అరికట్టడం), ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ (స్కూల్, కళాశాలల వద్ద పొగాకు ఉత్ప త్తుల విక్రయం అరికట్టడం) గురించి విద్యార్థులకు వివరించారు. ఎన్ డి పీఎస్ చట్టం కఠిన శిక్షలను కలిగి ఉందని, డ్రగ్స్ వాడిన, కొనుగోలు చేసిన, అమ్మిన లేదా రవాణా చేసిన వారిని కఠినంగా శిక్షిస్తారని అన్నారు. కేసుల్లో ముద్దాయిల ఆస్తులు, కుటుం బ సభ్యుల ఆస్తులు, జప్తు చేసే అవకాశం ఉందని విద్యార్థు లకు హెచ్చరికలు జారీ చేశారు.అలాగే, డ్రగ్స్ లేదా మత్తు పదార్థాలపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 1972 మరియు వాట్సాప్ నంబర్ 8977781972 కు తెలియ జేయా లని, సమా చార దాత వివరాలను గోప్యం గా ఉంచుతామని తెలిపారు.

## కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు

**చింతపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లి లోనీ, అన్ని డివిజన్ ల కార్మికులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా చిన్నయ్య పడాల్ మాట్లా డుతూ గత సంవత్సరం ఏపిఎఫ్‌డిసి యాజమాన్యానికి, కాఫీ కార్మిక సంఘం (సి ఐ టి యు) మధ్య చర్చలు జరిగాయన్నారు. అయితే జరిగిన ఒప్పంద చర్చలో భాగంగా ఇచ్చిన హామీలలో నివాస గృహాలు మరామ్మతులు వంటి సమస్యలను కంటి తుడుపుగా తప్ప, ఏ ఒక్క సమస్య పరి ష్కారం కాలేదని అన్నారు. ప్రధానంగా సంస్థ అభివృద్ధి కోసం గత సంవత్సరం జరిగిన చర్చల లో భాగంగా కూలీ రేట్లు కార్మికులుకు పెంచక పోయినప్పటికి, ఇతర సమస్య లు పరిష్కారం కాలేదన్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ప్లాంటేషన్ కండక్టర్ ల పోస్ట్ లను 3 నెల ల లోపు భర్తీ చేస్తామని ఒప్పం దం జరిగిందని,కానీ నేటి కీ ఏడాది పూర్తయినప్పటికీ పోస్టులు భర్తీ కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గిరి, నాగేశ్వర రావు ,నగేష్ బాబురావు తదితరులు పాల్గొన్నారు..

## విత్తన శుద్ధి, భూసార పరీక్షలపై రైతులకు ప్రత్యక్ష శిక్షణ

**హుకుంపేట, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**



మండలంలో రైతులు ఆరోగ్యవంతమైన, లాభదాయకమైన పంటల దిశగా రైతులు అడుగులు వేయాలని మండల వ్యవసాయ అధికారి కె.సుధాకర్ కోరారు. గురువారం పాతకోట పంచాయతీలోని మర్రిపాలెం గ్రామంలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో కలిసి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. ఆరోగ్యకర పంటలకు విత్తన శుద్ధి ఎంత ముఖ్యమో, అలాగే భూమిలో పోషకాల స్థితిని తెలుసుకోవడానికి భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. రైతులు ఎవరూ ఊహాగానాలతో అధిక ఎరువులు వాడొద్దని ఆయన సూచించారు. కార్యక్రమాన్ని వ్యవసాయ, ఉద్యాన సహాయకులు (ఎహెచ్ఓ ఎస్) మరియు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## వికలాంగుల హక్కులపై అవగాహన శిక్షణ

**హుకుంపేట, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**




సికింద్రాబాద్ భారత ప్రభుత్వం, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ వికలాంగుల సాధికారత విభాగం పరిపాలనా నియంత్రణలో, వికలాంగుల నైపుణ్యం, అభివృద్ధి మరియు పునరావాసం కోసం కాంపోజిట్ రీజినల్ సెంటర్ గురువారం అల్లూరి జిల్లా పాడేరు తలారిసింగి ఆశ్రమ పాఠశాలలోని ఇండోర్ స్టేడియంలో పీడబ్ల్యు డిల కోసం పర్పుల్ ఫెయిర్ విజయవంతంగా నిర్వహించారు.వికలాంగుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని వికలాంగుల పిల్ల సంరక్షణ,విద్య మరియు వారిలో ఆత్మస్థయిర్యం,వారి హక్కులు తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల విద్యా శాఖ అదనపు డైరెక్టర్ బాలకృష్ణ, వికలాంగుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కే.కవిత, ఐఈ శ్రీనివాసులు, పీ. భాస్కర్ రావు, సమగ్ర శిక్ష, కోఆర్డినేటర్,జి. రామంజులు, వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనాదు శ్రీను.క్లబ్ నెంబర్స్ వుడ్ త్రినాధరావు. ఎస్.సోమరాజు. ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్ కుమార్,పి సంతోష్. ఎస్ శిరీష. ఎస్ మని. బి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించవలసిన బాధ్యత మనందరిది

- సైబర్ నేరాలుపట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ









**పాడేరు,సెప్టెంబర్25, (ప్రభాతవార్త)**

ఆడపిల్లలను రక్షించవలసిన బాధ్యత మన అందరిదీ అని ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. గురువారం ఐటీడీఏ కాఫీ హౌస్‌లో జరుగుతున్న నవరాత్రి పోషణ మహ 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలు 2025 ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐటీడీఏనే జిల్లాలో దొరికే పోషకాహార ప్రదర్శన స్టాల్‌ను సందర్శించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన గర్భిణీ స్త్రీలకు ఐటీడీఏ పిఓ తిరుమణి శ్రీ పూజ తో పాటు ఆమె చేతుల మీదుగా శ్రీమంతం మరియు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడికి చేసిన మహిళలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సార్థకత కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు రూపొందించాయని అన్నారు. ప్రతి మహిళ ఈ పథకాలు ఉపయోగించుకొని ఒక వ్యాపారవేత్తగా ఎదగాలని సూచించారు. మహిళలందరూ తమ ఆరోగ్యంపట్ల తమకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపాలని పోషణ మహ కార్యక్రమానికి చేపట్టారని అన్నారు. ప్రత్యేకంగా ఈ జిల్లాలో శిశు మరణాలు, రక్తహీనత ఎక్కువ ఉన్నాయని తెలిసిందని అన్నారు. ఇక్కడ స్టాల్స్‌లో ప్రదర్శించే పోషకాహారాలు బట్టి ప్రకృతి లో మంచి పోషకాహారాలు ఉన్నాయని ఆ పోషకాహారాలు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న బాల సంజీవని బాల అమృతాన్ని ప్రతి మహిళ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీలు అందరూ పెద్ద పాత్ర పోషించి బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు. సీడ్ ఆర్గనైజేషన్ వాళ్ళ మహిళా తస్మాత్ జాగ్రత్త అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. మహిళ వ్యాపార వ్యక్తులైన కుంబిడి నిర్మల,పాంగి భవాని,అలాగే లక్ష్మీ, పూలమ్మ చిట్టెమ్మ శాలువా మొమెంటుతో సత్కరించారు. అనంతరం మీడియా కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా హెడ్ క్వార్టర్ పాడేరులో చాలా ఉపయోగకరమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాకి రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రావడం చాలా ఆనందకరమని అన్నారు. వివిధ మహిళలు, శిశువుల కోసం చాలా అవగాహన సదస్సులు జిల్లాలో చేపట్టామని పేర్కొన్నారు. మహిళలు పనిచేసే స్థాయిలో సమస్యలు ఏర్పడితే ఇంటర్నల్ సెంట్రల్ కమిటీ మరియు లోకల్ సెంట్రల్ కమిటీ ఫిర్యాదు చేయొచ్చు పేర్కొన్నారు. రాష్ట్ర స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ కలెక్టర్స్ అందరూ మహిళలు రక్షించే కమిటీ కమిటీలన్నీ ఉపయోగకరంలోకి ఉండాలని ఆధ్వర్యంలో ప్రభుత్వంతో పాటు మీడియా,ప్రజలు అందరూ అవగాహన కార్యక్రమాలు మరియు సహకారం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్, పిడిఐసిడిఎస్ పడాలి ఝాన్సీరామ్, డిఆర్డిఏ పిడి వి మురళి, 11 మండలాల సిడిపివోలు, సూపర్వైజర్లు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారితో రేషన్ సరకులకు దూరం.. భారం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



మండలంలో జాతీయ రహదారి నిర్మాణ సమయంలో అప్రోచ్ రోడ్డు వేయకపోవడం వల్ల నాలుగు గ్రామాలకు చెందిన వారు నాలుగు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. మండలంలో గల తంటికొండ గ్రామంలో జి. సి. సి. డిపో ఉంది. ఈ డిపోకు డి. మల్లవరం, తంటికొండ, గింజర్తి, ఎర్రంపాడు గ్రామాలకు చెందిన 300 రేషన్ కార్డుదారులు ఇక్కడ సరుకులను తీసుకోవడం జరిగేది. జాతీయ రహదారి నిర్మాణంతో ఈ డిపోకు వెళ్ళడానికి కనీసం దారి లేక దూరంగా ఉన్న వట్టిగడ్డ డిపోకు వెళ్లి సరుకులను తీసుకోవడంతో దూరంతో బాటు భారంగా మారింది. ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించిన జి. సి. సి. డిపో నిరుపయోగంగా మారింది. జి. సి. సి. డిపో ను వినియోగం లోకి తేవాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

## శిరగాంలో స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్"

**అరకు రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



అరకులోయ మండలం శిరగాం గ్రామపంచాయతీ కేంద్రంలో గురువారం స్వస్ట్ నారి సశక్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 100 మంది మహిళలకు వైద్య సేవలను అందించారు. మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వసంత ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎమ్యునైజసన్ వైద్యాధికారి డాక్టర్ కమల కుమారి, పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో మహిళలకు సాధారణ క్యాన్సర్లు, జీవన శైలి వ్యాధులపై స్క్రీనింగ్, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల పరీక్షలు, అవసరమైన చికిత్స/రెఫరల్ సేవలు, మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనత గుర్తింపు, తగిన చికిత్స, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, పోషకాహారం పై కౌన్సిలింగ్, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు అందించామని పి.హెచ్.సి వైద్యాదికారి తెలిపారు.కార్యక్రమంలో ఎస్ ఇ భద్రం, సి హెచ్ ఓ పిర్బు, హెచ్ వి ముత్యాలమ్మ. హెల్ అసిస్టెంట్ చిన్నబాబు. ఏఎన్ఎం నీలవేణి. ఏఎన్ఎం అరుణ. ఏఎన్ఎం కుమారి. ఎం.ఎల్.హెచ్.పి అలక్య. ఉప సర్పంచ్ రామనాయుడు. వార్డ్ మెంబర్ అప్పలమ్మ, గ్రామపంచాయతీ రోగులు పాల్గొన్నారు.

## హైడ్రో ప్రాజెక్ట్ అనుమతి రద్దు చేయాల్సిందే: సిపిఎం

**అరకు రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



పోడు భూమి పట్టాలకు ఉన్న ఆంక్షలు హైడ్రో ప్రాజెక్ట్ ఎందుకు లేదని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి జారీ చేసిన 13, 51 జిఓ రద్దు చేయవలసిందేనని సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స రధసారథి నాయకత్వంలో ఈనెల 22 సీలేరు నుండి 27 మజ్జివలస వరకు చేపట్టిన ఆదివాసి అరణ్య గర్జన జీపు యాత్ర గురువారం అరకులోయ మండలం లోతేరు పంచాయతీ తొరడంవలస గ్రామంలో చేరుకుంది. నవయుగ కంపెనీకి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అప్పగించిన తొరడంవలస ఆదివాసుల పోడు భూములను యాత్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తోరడంవలస గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షతన జరిగిన సభ వద్ద సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే అరకులోయ మండలం, లోతేరు, ఇరగాయి, మన్యం పార్వతిపురం జిల్లా పాచిపెంట మండలం,సతబి, తంగ్లం, గర్జిగుడి, ముట్టకుడు, గొటూరు, పంచాయతీ గ్రామాలకు చెందిన ఇరవై వేలు ఎకరాలు జిరాయితి భూములు, తోటలు పంట పొలాలు,15 వేల మంది గిరిజనులు జల సమాధి అయ్యే పరిస్థితి ఉందని, ఇలాంటి జల సమాధి అయ్యే ప్రాజెక్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జివలస గ్రామంలో ఆదివాసీ అరణ్య గర్జన యాత్ర ముగింపు సభను గిరిజనులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన పడాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పోరాట కన్వీనర్ కొర్ర స్వామి, కో కన్వీనర్ ఎస్ రాజు, పేసా కమిటీ కార్యదర్శి కిల్లో రామన్న, ఎ గెన్ను, అరణ్య గర్జన బృందం వరహాలు బాబు, సింహాద్రి, భగత్ సింగ్ పడల్, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభ

**పాడేరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త**




ఏయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వవిద్యాలయ స్థాయి యువ జన ఉత్సవాలలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభ కనబరిచారు. గత మూడు రోజులుగా నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీలో సాంస్కృతిక పోటీలలో సోలో గ్రూప్ డాన్స్‌లో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ద్వితీయ బహుమతి లభించింది. బహుమతిని అందుకున్న వలంటీర్లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీఎన్ రసూల్,ఐక్య సి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావుకు ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం. సుధాకర్ చేతులమీదుగా ప్రశంసా పత్రమును అందుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాల్యవివాహాలు, బాల కార్మికులు, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీలు, పర్యావరణ పరిరక్షణకు గౌరీ శంకర్ కృషి చేసినందుకు గాను, ఏయూ వీసీ ఆచార్య జిపి రాజశేఖర్, ఏయూఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డి. సింహాచలం అభినందించారు.

## ఊర్లకులపాడులో డెంగ్యూ కేసు నమోదు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయ్యింది. ఇటీవల జరిపిన పరీక్షల్లో రక్త పరీక్షల్లో నమూనాలను పంపగా ఒకరికి డెంగ్యూ నిర్ధారణ అయ్యిందని జడ్డంగి పి. హెచ్. సి డా. నాగార్జున తెలిపారు. ఫీవర్ సర్వే చేయిస్తున్నామని అన్నారు. వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.

## మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం హాయిగా ఉన్నట్లే

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



ఇంటికి దీపం ఇల్లాలని పెద్దలు చెప్పినట్లు, కుటుంబ సంరక్షకులాలు మహిళ ఆరోగ్యంగా ఉంటే, ఆ కుటుంబం హాయిగా ఉన్నట్లేనని జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ.రంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జీడిగుప్ప గ్రామంలో, రాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని జడ్.పి.టి.సి రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ.వేంకటేశ్వర రెడ్డి, డి.వై.డి.ఎం. అండ్.హెచ్.ఒ డాక్టర్ పుల్లయ్యలు ప్రారంభించారు. వైద్యశుభిరాన్ని ఉద్దేశించి రంగారెడ్డి మాట్లాడారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే,ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా పురోగతి చెందుతుందన్నారు. వైద్య శిబిరానికి సమీప గ్రామాల నుండి యుక్తవయస్సు బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్దులు మొత్తం 66 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు చేయించుకున్నవారికి అవసరమైన మందులను అందించారు. ఈ సందర్భంగా డి.వై.డి.ఎం.అండ్.హెచ్.ఒ డాక్టర్ పుల్లయ్య మాట్లాడారు. స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ కుమార్, డాక్టర్ హేమంత్, సబ్ యూనిట్ ఆఫీసర్ హీవీ, హెల్త్ అసిస్టెంట్లు, ఎ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పి లు, ఆశాలు పాల్గొన్నారు.

## 300 మంది మానసిక వికలాంగులకు భోజనం ఏర్పాటు

**పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త**




వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో మానసిక వికలాంగులకు కాళేశ్వరం అన్న దాన కమిటీ సహాయ సహకారాలతో మూడు వందల మందికి భోజనాలు గురువారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాదు శ్రీను,క్లబ్ సభ్యులు వుడా త్రినాథరావు, సత్యవరపుసోమరాజు,వై.రత్నం,పీ.సంతోష్, ఎస్.శిరీష,ఎస్. మణి, బి.యశ్వంత్,వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలి.. ఎంపిపి గోము వెంకటలక్ష్మీ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



వ్యాధులు పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. లాగరాయి గ్రామంలో గురువారం సర్పంచ్ మిరియాల గణలక్ష్మి అధ్యక్షతన డా. శరత్ చంద్ర ఆధ్వర్యంలో స్వస్థ నారీ స్వసక్ అభియాన్ కార్యక్రమం జరిగింది. మహిళల్లో వచ్చేనోరు, రొమ్ము, గర్భశయ కేన్సర్లపై డా. శరత్ చంద్ర అవగాహన కల్పించారు. కిషోర బాలికలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. డా. శరత్ చంద్ర 63 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. బి. పి, షుగర్, చెవి, ముక్కు, గొంతు వ్యాదులు,మాతా, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ వర్కర్స్ పోషకాహార స్టాల్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గణ లక్ష్మీ, ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, గంపా నాగరాజు, డా. శరత్ చంద్ర సి. హెచ్. ఓ విల్సన్ బాబు, హెల్త్ ఏడ్యూకేటర్ సత్యవతి, హెల్త్ అసిస్టెంట్స్ రాజబాబు, రామిరెడ్డి, యం. ఎల్. హెచ్. పి లు బాగ్య, సుష్మ, ఏ. ఎన్. యం. లు, ఆశ వర్కర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

## 600 కిలోలు పశుగ్రాసం విత్తనాలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో పశువులకు పశుగ్రాసం కొరత రాకూడదనే లక్ష్యంతో 600 కిలోలు పశు గ్రాస విత్తనాలు ( జొన్న ) మండల కేంద్రానికి రాగా 16 సచివాలయాల పరిధిలో గల 12 క్లస్టర్ల పశువైద్య సహాయకులుగా ద్వారా రైతులకు ప్రభుత్వ ధర 5 కిలోలు రూ 115 లు ప్రకారం ఇవ్వడం జరుగుతుందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా. తరుణ్ కుమార్ తెలిపారు. ఐదు కిలోలు విత్తనాల సంచులను ఇవ్వడం జరుగుతుందన్నారు. విత్తనాలు వేసిన 60 రోజులకు పశుగ్రాసం కోతకు వస్తుందన్నారు. తరువాత మరో 30 రోజులకు రెండోసారి కోతకు కోయవచ్చునని అన్నారు. ఐదు కిలోలు విత్తనాలు ఒక ఎకరం భూమిలో వేసి పెంచిన పశు గ్రాసం 15 పశువులకు మేతగా వాడుకోవచ్చునని అన్నారు. మండలంలో 3, 700 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను వేయడం జరిగిందన్నారు. ఇంకా తొమ్మిది వేల పశువులకు టీకాలు వేయాల్సి ఉందని వివరించారు.

## వర్గీకరణ పేరుతో రాజకీయ కుట్ర

**- మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**

**పాడేరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**



వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్తంగా చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్రకు బిజెపి మోడీ ఎస్సి వర్గీకరణకు తెరలేపారని మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ ఆరోపించారు. గురువారం విఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మాకర్ మాట్లాడారు. మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్‌గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అయన ఆన్నారు. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం మన మోడీ సాబ్ చేశారన్నారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందనీ ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు అని మోడీ గారు అని అయన ప్రశ్నించారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి.. మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం, శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని పద్మాకర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చెక్కా మోహన్ రావు, సియాద్రి,శ్రీనివాసరావు, వేచలపు గంగాధర్, వరలక్ష్మీ, కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/25/2025 11:15 PM Page 1






# రోడ్లు బాగు చేయండి మహా ప్రభో..సిపిఎం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో

**చోడవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

చోడవరం నుండి అనకాపల్లి వెళ్లే రోడ్డుతో పాటు బిఎన్ రోడ్డు గోతులు పూడ్చాలని, కూలిపోయిన బ్రిడ్జిలు వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం పార్టీ చోడవరం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు జంక్షన్ లో భారీ రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ చోడవరం అనకాపల్లి,బియన్ రోడ్డు అత్యంత అధ్వానంగా ఉన్నాయని ప్రయాణికులకు నరకయాతన చూడాల్సి వస్తుందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్లన్నీ గుంతల మయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదని దుయ్యబట్టారు.మూడు జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉన్న రోడ్లో విజయరామరాజుపేట వద్ద వడ్డాది వద్ద బ్రిడ్జిలు కూలిపోయి దారి మళ్లించి బస్సులు, వాహనదారులు వెళ్లాల్సి వస్తుందని నెలలు గడుస్తున్న ప్రజాప్రతినిధుల్లో, అధికారుల్లో చలనం లేకపోవడం అన్యాయమన్నారు. పెద్దపెద్ద గోతులు మయంగా మారిన రోడ్లో గోతులు పూడ్చాలని కనీస ధర్మాన్ని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు మరిచారన్నారు. పూర్తిగా పాడైన రోడ్లో ప్రయాణాలు చేస్తున్న వాహందారులు తరచూ ప్రమాదాలు గురై గాయాలు పాలవుతున్నారని అన్నారు. సంక్రాంతి నాటికి రోడ్లన్నిటిని గుంతల పూడుస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్ మాటలు నీటి మూటలుగానే మిగిలాయని మళ్లీ సంక్రాంతి వస్తుందని అయినా చోడవరం నుంచి అనకాపల్లి వెళ్లే రోడ్డు గాని బియన్ రోడ్డు గాని బాగుపడలేదని



అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్లు పునర్నిర్మాణం చేయాలని, కూలిన బ్రిడ్జిలు వెంటనే నిర్మించాలని, కల్వర్టుల వద్ద రక్షణ గోడలు కట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వి నాయుడు గూడూరు వరలక్ష్మీ, నాగిరెడ్డి సత్యనారాయణ వెంకటలక్ష్మి కృష్ణవేణి దేవుడమ్మ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం...

**ఎలమంచిలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా పక్షోత్సవాలలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలకు అత్యధికమైన వైద్యం అందించే ఉద్దేశంతో ఈ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలోని పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ, కంటి చూపు, న్యూరాలజీ, వ్యాధులకు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి నుండి వచ్చిన వైద్యులు పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, బిజెపి నాయకులు ఆడారి శ్రీధర్, మల్ల కొండబాబు, పప్పు ఈశ్వరరావు, కర్రి ఝాన్సీ, కర్రి శివశంకర్, ఆడారి భాస్కరరావు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ

**ఎలమంచిలి, సెప్టెంబర్ 25 ,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుని గురువారం అమరావతిలోని అసెంబ్లీ ఆవరణలోని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రత్నాకర్

**అనకాపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



గవరపాలెం శతకం పట్టు వద్దగల దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ దాడి రత్నాకర్ గారు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా దేవి శరన్నవరాత్రులను అతి వైభవంగా నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అలంకరణలలో భక్తులకు దర్శనమిస్తారని ఈ అమ్మవారిని దర్శించి భక్తులందరూ తరించాలని అన్నారు.

## ఏక్ దిన్, ఏ గంట, ఎక్ సాత్ కార్యక్రమం

### - పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హై సేవ 2025 స్వచ్ఛ ఉత్సవంలో భాగంగా గురువారం ఏ దిన్, ఎక్ గంట, ఎక్ సాత్ కార్యక్రమాన్ని స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానం నందు పిచ్చి మొక్కలను తొలగించడం, ప్లాస్టిక్ వేస్ట్ ను తొలగించడం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత లో భాగస్వాములు కావాలని, ప్రతి నెల ఒకసారి శ్రమదానం చేసి స్వచ్ఛ ఎలమంచిలి కోసం తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లను నిషేధించి అందరూ బాధ్యతగా తీసుకొని పూర్తిస్థాయిలో నిషేధానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లి శ్రీనివాసరావు, ఏఈ గణపతి సుబ్బారావు, మున్సిపల్ సిబ్బంది గణేష్ ,వార్డ్ క్లర్క్ అడ్మినిస్ట్రేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## మంత్రి నారాయణని కలిసిన ప్రగడ..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



పురపాలక, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ విజయవాడలోని అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి కి నిధులు కేటాయించాలని, ఇటీవల అకాల వర్షాల వలన పట్టణంలో దెబ్బతిన్న విద్యుత్, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు. దీనిపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## జానకయ్యపేటలో పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని జానకయ్య పేట గ్రామంలో గురువారం స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు మాజీ జడ్పిటిసి కురుదాసు సూరరాజు, సర్పంచ్ భర్త కురుదాసు సింహాద్రి, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కురుదాసు అప్పలరాజు, సచివాలయం సిబ్బంది భాగస్వాములై సచివాలయంలో స్లీపర్ గా పని చేస్తున్న వారందరికీ సన్మానించి సన్మానించి బియ్యం,పప్పులు బట్టలు, నగదు అందజేశారు.

## ఘనంగా సత్యసాయిబాబా నగర సంకీర్తన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నక్కపల్లి పట్టణంలో శ్రీ సత్య సాయి బాబా వారి ఆశిస్సులతో స్వామి వారి శత వర్ష జన్మ దినోత్సవ వేడుకలలో భాగంగా 41 వ రోజు నగర సంకీర్తన, సాయి గాయత్రి, సాయిరాం లిఖిత నామ జపము హారతి కార్యక్రమం దుర్గమ్మ మండపం వద్ద భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు.

## పోలవరం కాలువ నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**పాయకరావుపేట,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



పట్టణానికి సమీపంలో నిర్మాణంలో ఉ న్నపోలవరం ఎడమ కాలువ నిర్మాణం పనులను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు. జిల్లా పర్యటనలలో భాగంగా ఇక్కడకు వచ్చిన ఆమె సమీపంలో గల పోలవరం ఎడమ కాలువ నిర్మాణం పనులు జరుగుతున్న తీరు తెన్నుల గురించి సంబంధిత విభాగం ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విజయ కృష్ణన్ స్థానిక అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్వి మహేశ్వరరావు, ఆర్ఐ టి.త్రినాథ్, రెవెన్యూ సిబ్బంది,పోలవరం కాలువ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కాత్యాయనిదేవిగా భక్తులకు దర్శనం

**అగనంపూడి, ప్రభాతవార్త**



అగనంపూడి జంక్షన్లో వున్న శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా నాల్గవ రోజున అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈరోజు అమ్మవారిని చీర లతో అలంకరించడం జరిగింది.శ్రీ మాత దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో భవాని భక్తులకు 4వ రోజు 500 మందికి పైగా భవానీలకు బిక్ష ప్రసాదాన్ని అందజేశారు ఈ భిక్ష ప్రసాదాన్ని 85వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూర్ణానంద శర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బల్లపైడి రాజు గోక్యాడ ఉదయభాస్కర్ మడగల నూకరాజు బల్ల అచ్యుత్ వంగల శేఖర్ పలక అప్పలనాయుడు మడగల వసంత్ కొప్పాక కుమార్ పాల్గొన్నారు.

## తిరుమల క్షేత్రాన్ని గత వైసీపీ ప్రభుత్వం వ్యాపార కేంద్రంగా మార్చింది: పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో పవిత్రమైనదని, తెలుగుదేశం పార్టీ హాయంలో ఎన్నో సంస్కరణలు చేసి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో తిరుమల తిరుపతి దేవస్థానం ను ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా కాకుండా వ్యాపార సంస్థగా వినియోగించుకున్నారని, స్వామివారి ప్రసాదాలను లడ్డూలో కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, ప్రసాద వితరణ కేంద్రాల్లో నాణ్యత లేకుండా ప్రసాదం పంచిపెట్టారని, స్వామివారి విఐపి దర్శనం విషయంలో గత ప్రభుత్వానికి చెందిన నాయకులు అనేక అవకతవకలకు పాల్పడ్డారని, స్వామివారి పరకామణిలో దొంగతనం చేయడం తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో ఇదొక చీకటి మైలురాయని, దొంగతనం చేసిన నిందితులను పట్టుకునే వారితో భేరసారాలు మాట్లాడుకునే, వారితో లోకదాలతో కేసులు సెటిల్మెంట్ చేసుకుని వైసిపి నాయకులు లబ్ది పొందారని, దీనిపై కూటమి ప్రభుత్వం సిఐడి ఎంక్వయిరీ వేసి నిజాలు నిగ్గుచేస్తుందని తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కార్యనిర్వహ కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరరావు, కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, గొర్లె బాబురావు, ఎస్ రమణబాబు, దాడి రమేష్, శివ, అర్జునరావు పాల్గొన్నారు

## మీ అందరి కోసమే పరిశ్రమలు.. స్టీల్ ప్లాంట్ కు మద్దతు ఇవ్వండి: టిడిపి నేతకు "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మీ అందరూ బాగా చదువుకుంటే ఎక్కడికో వెళ్ళిపోకుండా ఉన్నతమైన ఉద్యోగాలు మనం పుట్టిన గడ్డమీద పొందేటట్లు మన ప్రాంతానికే పరిశ్రమలు స్తుంటే ఆ పరిశ్రమలను స్వాగతిస్తూ మీ అందరూ మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు ప్రజ్ఞ కళాశాలలో రాబోవు స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు సంబంధించిన ఈ నెల 27న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ విషయంలో మీరందరూ మీ తల్లిదండ్రులతో మాట్లాడి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారికి చెప్పాలని, మన ప్రాంత అభివృద్ధి చెందుతుందని, పూర్తిస్థాయిలో వారికి వివరించాలని ,అందుకోసం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కృషి చేస్తున్నారని తెలియచేయాలని వెంకటేష్ కోరారు. ఈనెల 27 తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు మద్దతు పలకడమే కాకుండా మీరందరూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణ రావు, పిఎసిఎస్ అధ్యక్షులు రాష్ట్ర టిడిపి యువ నాయకులు గుర్రం రామకృష్ణ, తోపాటు అల్లుడు నరసింహమూర్తి, వంగలపూడి గోవిందు, కోన అప్పలరాజులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మాకవరపాలెం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పంచాయతీలు సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సాయి సుధా అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీల సర్వతోముఖాఅభివృద్ధిపై మండల పరిషత్ సమావేశమందిరంలో మాకవరపాలెం మండలా లకు రెండు రోజులు ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు శిక్షణలో అవగాహన పెంచుకున్న విషయాలపై గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సాధరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మేరీ జోన్స్, కోటవురట్ల మాకవరపాలెం మండలాలకు చెందిన అన్ని పంచాయతీల సర్పంచులు కార్యదర్శులు రెండు రోజుల శిక్షణలో పాల్గొన్నారు.

## పెద్ద తీనార్లలో పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో గురువారం స్వచ్ఛత హే సేవ కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు తోపాటు ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు సర్పంచ్ మైలుపల్లి శ్రీను మాజీ సర్పంచ్ గోసల చిన్న తాతారావులు సచివాలయం, సిబ్బంది భాగస్వాములై వీధులను శుభ్రం చేస్తూ, సచివాలయంలో స్లీపర్గా పని చేస్తున్న వారందరికీ సన్మానించి సన్మానించి బియ్యం ,పప్పులు బట్టలు, నగదు అందజేశారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం. అందరూ సహకరించండి: ఎంపీడీవో" మీనా కుమారి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్లాస్టిక్ వాడకంతో పచ్చని పల్లెలు పాడవుతున్నాయని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో స్వస్తిపలికి సంపూర్ణమైన ఆరోగ్యం పొందేందుకు గ్రామాలు పచ్చగా ఉండేటట్లు ప్రజలందరూ సహకరించాలంటే తప్పనిసరిగా పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాలని ఎస్. రాయవరం ఎంపీడీవో పీ. మీనా కుమారి కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామం తో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛంద కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఆయా కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొని చెత్తను తొలగించారు. అనంతరం పంచాయతీలో పనిచేసే స్లీపర్లు కు వైద్య పరీక్షలతో పాటు ఘనంగా సత్కరించి దుస్తులు ,వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ, పలువురు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**



విజయవాడ కనకదుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు ఎమ్మెల్యే సోదరులు జన సేన ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్చార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్,సుందరపు రవి దంప తులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు.

## స్పేసెస్ డిగ్రీ కళాశాలలో జయాలనిచ్చే విజయదశమి వేడుకలు

**పాయకరావుపేట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. హిందువులు అత్యంత వైభవంగా నిర్వహించే పండగలలో దసరా ఒకటి. దసరా పండుగను విజయదశమి, దేవీ నవరాత్రులు, శరన్నవరాత్రులు అని కూడా పిలుస్తారు. అశ్వియుజమాసంలో శ్రవణ నక్షత్రమున ఖదశమి తిదినఖ ఈ దసరా పండగను జరుపుకుంటారు. చెడు మీద మంచి విజయం సాధించడం వలన ఈ పండగను విజయదశమి అని పిలుస్తారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులు ఉపాధ్యాయులచే లలితా సహస్రనామం పారాయణం చేసి, విద్యార్థులుచే బొమ్మల కొలువును ఏర్పాటు చేయడమైనది.అదేవిధంగా వివిధ సంస్కృతులను ప్రతిబింబించే కోలాటం, బతుకమ్మ, దాండియా, భరతనాట్యం, అష్టలక్ష్మి స్తోత్రం, గరుడ గమన, డోలి, వేయినామాలవాడు మొదలగు సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు విద్యార్థులచే ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ అగనంపూడి ప్రత్యేక జోన్గా ప్రకటించడం పట్ల హార్షం

### - జీవీఎంసీ 85 వార్డ్ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ జన్మదినం

**అగనంపూడి, ప్రభాతవార్త**



జీవీఎంసీ అభివృద్ధి కొరకు అధ్యయన యాత్రకు వెళ్లి తిరిగి వచ్చిన సందర్భంగా 85 వార్డు టిడిపి నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ఇదే రోజు అగనంపూడి ప్రత్యేక ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని మొదట 77 ,78 ,79,85 వార్డులు పెందుర్తి జోన్ 2 లో ప్రతిపాదన చేసేతిరి. స్థానిక ప్రజలకు చాలా దూరంగా ఉండటం వలన ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నందున పై వార్డులను గాజువాక జోన్ 2 అగనంపూడిలో ఏర్పాటు చేయమని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావుకి, నగర కమిషనర్ కి వినతిపత్రాలు అందజేశారు.

## జీవీ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

దసరా లో దేవీ నవరాత్రిలు సందర్భంగా 79 వ వార్డు పరిధి అగనంపూడిలో గల శనివాడ జాబిలి హిల్స్ లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో చిన్నారులను నవ దుర్గలుగా అనగా చైతన్య దేవతలుగా తయారుచేసి దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని హాజరయ్యారు, ఇక్కడ బ్రహ్మకుమారి అఖిల స్నేహం ప్రేమ ఆకర్షించాయని ఇక్కడికి రావడంతో ఒత్తిడి నుండి దూరమై మనశ్శాంతిని అనుభవం చేసినట్లుగా వారి యొక్క మాటల్లో వివరించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి ఈ ధ్యానం నిత్య జీవితంలో అత్యవసరం అని తెలియజేశారు. దీనికి గాజువాక ఇన్చార్జ్ అయినటువంటి బ్రహ్మకుమారి మనీ అక్కయ్య, శ్రీహరిపురం ఇన్చార్జ అయినటువంటి సింధు అక్కయ్య, భవాని అక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమైన మహిళతోనే అభివృద్ధి సాధ్యం

**మాకవరపాలెం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



ప్రతి కుటుంబంలో ఆరోగ్యవంతమైన మహిళ ఉంటేనే కుటుంబం అన్ని రంగాలలో అభివృద్ధి సాధనకు అవకాశం ఉంటుందని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈ మేరకు గురువారం పిహెచ్సి పరిధిలోని శెట్టిపాలెంలో డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం కొనియాడదగిన విషయం అన్నారు. కుటుంబంలోని మహిళా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సిడిపిఓ జి.వి. రమణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తల ద్వారా మహిళలకు పౌష్టికాహారం తీసుకునే పద్ధతిని అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. మహిళలు సాధారణంగా కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సేవలు చేస్తూ తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు. వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళలు ఆరోగ్యం పై దృష్టి సారించిందని, వీరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా శెట్టిపాలెం సచివాలయ పరిధిలోని గర్భిణీ మహిళలకు సర్పంచ్ రామునాయుడు సిడిపిఓ రమణి, వైద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్ గంగవరం సర్పంచ్ దుంగల రమణ సి హెచ్ ఓ రమేష్ అంగన్వాడి,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/25/2025 11:16 PM Page 1



## ఉద్యమించిన రాజయ్యపేట మత్స్యకారులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





రాజయ్యపేట వద్ద నెలకొల్పుతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలంటూ గత 12 రోజులుగా చేపట్టిన ఆందోళన ఉధృతంగా మారింది. మత్స్యకారులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ,సిపిఎం పార్టీలు మద్దతు పలికాయి. బుధవారం రాత్రి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి పార్క్ నిర్మాణం చేపట్టదని రాత్రంతా ఆందోళన శిబిరం వద్ద ఉండి నిరసన తెలిపారు. ఉదయకాల సమయంలో పనులు జరుగుతున్న ప్రదేశంలో బయట నుంచి ఆందోళన చేపట్టారు. అక్కడే టిఫిన్లు, మధ్యాహ్నం వంట వార్పు కార్యక్రమం చేపట్టి భోజనాలు చేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న ఆమె స్పందించి వీడియో ద్వారా రాజయ్యపేట మత్స్యకారులతో మాట్లాడారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ,సిఐ కుమార స్వాములు ఆందోళనకారులతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు ,జడ్పిటిసి గోశల కాసులమ్మ తోపాటు అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఆందోళన కార్యక్రమంలో ప్లే కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

## నేత్రపర్వంగా దుర్గమ్మ అంబలం పూజ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఎన్.నర్సాపురం గ్రామంలో బుధవారం దుర్గాదేవి అంబలం పూజ ఘనంగా జరిగింది. ఈ గ్రామంలోని దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో అరటి దొప్పలతో హంసను తయారు చేశారు. అందులో వినాయకుడు, శివపార్వతులు, దుర్గాదేవి అమ్మవారిని అలంకరించారు. ఈ గ్రామానికి చెందిన చొప్పా నాగరాజు, లక్ష్మి దంపతులు నిర్వహించిన అంబలం పూజను తిలకించేందుకు ఎన్.నర్సాపురం, ఉపమాక, పెట్టుగోళ్లపల్లి, నక్కపల్లి, గెడ్డపాలెం తదితర గ్రామాల నుంచి సుమారు 200 మంది భవానీదీక్షాపరులు వచ్చారు. ఉపమాక గురుభవానీ దవరసింగి రాంబాబు శ్రీసూక్త విధానంలో అమ్మవారి పూజ ను నిర్వహించారు. భవానీదీక్షా పరులు శరణుఘోష, పడిపాటలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అనంతరం గురుభవానీలు లోవరాజు, లక్ష్మీనారాయణ, రమణ, వినోద్ తదితరులను ఘనంగా సత్కరించారు. మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు గ్రామంలో దుర్గమ్మ వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాల ధారణ ధరించిన భక్తులు పెద్ద ఎత్తున గ్రామంలో బోనాలు నిర్వహించారు.

## ద్వారకానగర్‌లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్

**చోడవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీవారం ఉదయం ద్వారకా నగర్ హెల్త్ సెంటర్లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు గవరవరం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు పద్మ, మేఘన పాల్గొన్నారు ముందుగా చీపురుపల్లి సుదీప్తి ప్రతిజ్ఞ చేయించారు డాక్టర్ పద్మ మాట్లాడుతూ క్యాన్సర్ను ముందుగా గుర్తించి తదుపరి తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచాయతీ మెంబర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే ప్రతి ఇంటికి మహిళ మణిదీపమని, అలాగే ప్రతి ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉన్నట్లయితే కుటుంబమంతా ఆరోగ్యంగవంతంగా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, ఆశా కార్యకర్తలు బొద్దాన రామలక్ష్మి, ద్వారపురెడ్డి అరుణ, సానబోయిన లక్ష్మి, సింగంపల్లి సాయి అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, ఈశ్వరమ్మ, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాలి బోయిన దేవుడు నేమాల హరి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కాత్యాయిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి

**చోడవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



చోడవరం పాత బస్టాండ్ లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాల లో భాగంగా నాలుగో రోజు గురువారం అమ్మవారు కాత్యాయిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లతో అలంకరణ చేసి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, కాత్యాయినిదేవి హోమం నీరాజనం మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## క్లాస్ మిత్రాస్ కు సత్కారం.. మెడికల్ క్యాంప్ ఏర్పాటు..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వెంకటరావు సీతారామరాజు ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతి గ్రామ పర్యవేక్షణలో ఆయా పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వీధుల్లో ఉన్న చెత్తను తొలగించి తడి పొడి చెత్తను వేరు చేసే విషయమై గ్రామంలో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వేంపాడు గ్రామం తో పాటు పలు గ్రామాల్లో క్లాస్ మిత్రాస్ లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం వారికి ఘనంగా సత్కరించి కిరాణా సామాన్లతో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏడిద నూకరత్నం, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారురాజు (మణి రాజు) ,కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు వనంపూడి సురేష్ రాజు, ముత్యాల శ్రీను, ఏడిద సూర్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**మాకవరపాలెం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 104 వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మాకవరపాలెం అంబేద్కర్ కాలనీలో సర్పంచ్ చొరవతో 104 వైద్య సిబ్బంది వైద్య సేవలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వైద్య సదుపాయాలు కల్పిస్తుంది అన్నారు. దీనిలో భాగంగా 104 మొబైల్ మెడికల్ వాహనం ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 104 వైద్య సేవలు నిలిచిపోయిన విషయం గమనించాలన్నారు. దీనిపై తాను జిల్లా వైద్యాధికారి వైద్యసేవ అవసరాలపై తెలియజేయడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలతో ప్రతినెలలో 4వ గురువారం 104 వైద్య సేవలు అందించేందుకు అధికారులు అంగీకరించినట్టు తెలిపారు.

## జగన్ ను కలిసిన బొడ్డే

**అనకాపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను అరకు పార్లమెంటు పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంటు పరిధిలో పార్టీ విషయాలు జగన్ కు ప్రసాద్ వివరించారు. పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను ప్రసాద్ కు సూచించారు. అరకు పార్లమెంటు పరిధిలో పార్టీ కార్యక్రమాలు మరుకుగా జరుగుతుండడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ప్రసాద్ ను ఆయన అభినందించారు.

## పెదబయలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పెద బయలు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దర్ స్టేషన్ సిబ్బందితో పలు అంశాలపై సూచనలు చేసారు. మండలంలో కేసుల పరిష్కారం, మావోయిస్ట్ వారోత్సవాల సమయంలో భద్రత, అక్రమ గంజాయి సాగుపై దృష్టి సారించాలని ఎస్పీఆదేశాలు జారీ చేసారు. ప్రాథమిక స్థాయిలో సిబ్బందిని సిద్ధపరచరడం, సామర్థ్యాన్ని నిర్ధారించడానికి, ఎస్పీ అమిత్ బర్దర్ పెదబయిలు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శన చేసారు. పోలీస్ స్టేషన్ యొక్క పనితీరు మరియు జరుగుతున్న విచారణల పురోగతిని నేరుగా ఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ బలగాలు అత్యంత జాగ్రత్తతో ఉండి, పౌరులు భద్రత దృష్టిలో ఉంచుకొని సిబ్బంది నడుచుకోవాలని ఎస్పీ ఆదేశించారు. అక్రమ గంజాయి సాగు, రవాణాపై కఠిన చర్యలుంటాయన్నారు. అక్రమ గంజాయి సాగుపై ప్రత్యేక డ్రైవ్ నడపాలనీ తద్వారా ఈ రవాణా, సాగును ఆదిలోనే అరికట్టాలన్నారు. జిల్లాలోని ప్రధాన అధికారు ఈ ప్రత్యక్ష విధానం, స్పష్టమైన మార్గదర్శకత్వం, స్టేషన్ యొక్క కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత పెంపొందించాలన్నారు.

## అత్యంత వైభవంగా దుర్గమ్మ గరగలు ఊరేగింపు...

**కశింకోట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో దుర్గాలమ్మ పేటలో దుర్గాదేవి అమ్మవారిని గ్రామోత్సవంగా నిర్వహించే ఒక సంప్రదాయ వేడుక దుర్గమ్మ గరగలు ఊరేగింపు గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా కర్రి నూకినాయుడు కుమారుడు కర్రి అప్పలరాజు సహకారంతో నిర్వహించారు.దసరా శరన్నవరాత్రుల సమయంలో అమ్మవారిని గ్రామోత్సవంగా నిర్వహించే ఒక సంప్రదాయ వేడుక, ఇందులో గరగలను అమ్మవారిగా అలంకరించి, బాణాసంచా, డప్పులు, ఇతర సాంస్కృతిక కళాకారులతో నిర్వహించారు.కార్యక్రమంలో దుర్గాలమ్మ పేట ప్రజలు, భవానీలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా నిత్యాన్నదానంకు విశేష స్పందన

**చోడవరం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



చోడవరం మండలంలోని దామునాపల్లి గ్రామంలో శ్రీ పరదేశమ్మ తల్లి దేవాలయం వద్ద దసరా శరన్నవరాత్రులు సందర్బంగా భవాని భక్తులకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదానం నకు నాలుగవ రోజైనా గురువారం శ్రీ వరాహ సాయి సామిల్లు (దామునాపల్లి) యజమాన్యం బి. రమణాజి దంపతులు గురువారం ఆర్థిక సహకారం అందించినట్లు సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు. వేకువ జామునే ప్రత్యేక పూజలు జరిపి, భవానీ లకు భిక్ష ఏర్పాటు చేశారు. గ్రామంలోని భవాని దీక్షపరులే కాక ఇతరులకు కూడా అమ్మవారు అన్నప్రసాదాన్ని సంతృప్తిగా అందజేసినట్లు ఉత్సవ కమిటీ, గురు భవాని తలారి ఈశ్వరరావు తెలిపారు.

## క్రెబ్స్ కంపెనీలే ఆఫ్ ఎత్తివేయాలి

**కసింకోట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



కసింకోట మండలం తేగాడ వద్దగల క్రెబ్స్ కంపెనీ వద్ద గ్రేప్స్ స్టాప్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇటీవల క్రెబ్స్ యాజమాన్యంపై రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల నోటీసులు ఇచ్చి కంపెనీ మూసివేశారని. దీనివల్ల 350 కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని.గత ఐదు నెలల గడుస్తున్న కంపెనీ నేటికీ తెరిపించలేదని, ఉన్న కంపెనీ మూసేసి 350 మంది ఉద్యోగాలను ఉడగొట్టిందని కార్మికుల వాపోయారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ యాజమాన్యం శుద్ధి చేయకుండా వ్యర్థాలను బయట వదిలేస్తుందని కంపెనీ పై చర్యలు తీసుకున్నారని. నేటికీ పునరుద్ధరణ చేయకపోవ డం వలన కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కంపెనీ తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని క్రెబ్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. కంపెనీ వెంటనే తెరవాలని కార్మికుల ఉపాధిని కాపాడాలని పూర్తి జీతాలు చెల్లించాలని నిడదించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏవి. అప్పారావు,కార్యదర్శి బాబురావు, జి శ్రీనివాసరావు, ఓ అప్పారావు, కన్నబాబు తదితరులు ఆధ్వర్యంలో జరిగింది.

## ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబానికి రక్ష

**గొలుగొండ సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**



ప్రతి కుటుంబంలో మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం పురోగతి చెందుతుందని డాక్టర్ కీర్తి అన్నారు. పుత్తడిగైరంపేటలో ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ పత్తి రమణ, కూటమి నాయకులు ఆర్ పి నాయుడు తో కలిసి ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన మహిళ సురక్షితమైన కుటుంబం యొక్క కార్యక్రమం ఉద్దేశం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వస్థి నారి.. స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రూపొందించింది అన్నారు. ఈ వైద్య శిబిరంలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి లోపాలను గుర్తిస్తారన్నారు. మహిళలందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్ ను నాయకులతో కలిసి పరిశీలించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ గౌరీ మాట్లాడుతూ మహిళల్లో ప్రధానంగా పౌష్టికాహార లోపంతో రక్తహీనత ఏర్పడుతుందని ఆరోగ్యశాఖ సూచనలు పాటించి మెరుగైన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఓటమి నాయకులు సత్తిబాబు, అప్పలనాయుడు తో పాటు గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి, ఆశా వర్కర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు అందజేసిన రాజన్న వీర సూరి చంద్ర

**నర్సీపట్నం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**



నాతవరం మండలం గొలుగొండపేట గ్రామానికి చెందిన అయినవరపు సూరిబాబు పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర స్పందించి ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఆ కుటుంబా నికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను నియోజక వర్గం ఇంచార్జ్ రాజాన వీర సూరి చంద్ర తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి జనసేన పార్టీ తరపున సహాయం చేయడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆ కుటుంబానికి ఏ కష్టమొచ్చిన అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, గొలుగొండ పేట జనసేన నాయకులు చింతకాయల బాలరాజు, అంకం రెడ్డి నాయుడుమాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## పాయకరావుపేట పంచాయతీలో 11 వాణిజ్య షాపులకు వేలంపాట ఖరారు

**పాయకరావుపేట,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



మండల కేంద్రం పాయకరావుపే టపంచాయతీలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల 14 వాణిజ్య దుకాణాలు సహా ఒక క్యాంటీన్ కు సంవత్సరం కాలానికి నిర్వహించిన వేలంపాటలో 69556 రూపాయల అధికాదాయం లభించినట్లు నర్సీపట్నం డివిల్పిఓ ఎస్ఎస్ఎస్ ఎన్ మూర్తి తెలియజేశారు.గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక డిప్యూటీ ఎంపీడీవో,ఇన్చార్జి ఈవో కే.డేవిడ్ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించిన బహిరంగ వేలం పాటలో 4 షాపుల వేలం వాయిదా పడగా 5 పాత,మరో 5 కొత్త షాపులు సహా ఒక క్యాంటీన్ కు ఒక సంవత్సరం కాలానికి తాజాగా నిర్వహించిన వేలంలో వెరసి నెలకు 215014 రూపాయలకు పాట ఖరారైనట్లు డివిల్పిఓ మూర్తి తెలిపారు.ఇందులో ఉన్న 11 వాణిజ్య దుకాణాలకు గతంలో (రెండున్నర ఏళ్ల క్రితం) నిర్వహించిన వేలంలో నెలకు 145458 రూపాయలకు ఖరారు కాగా తాజాగా జరిగిన వేలంలో ఈ 11 షాపుల ద్వారా పంచాయతీకి నెలకు 69556 రూపాయల ఆదాయం అదనంగా పెరిగినట్లుతెలిపారు.ఇందులో పంచాయతీ సిబ్బంది పి.రత్నకుమార్,వరహాలు బాబు,శ్రీను పాల్గొన్నారు.

## గుమ్మకోటలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**అనంతగిరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



మండలంలోని గుమ్మకోట పంచాయితీ కేంద్రంలోని గురువారం భీమవరం పిహెచ్సి వైద్యాధికారి అనూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విశేష స్పందన లభించింది.. మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని అవగాహన కల్పించారు. అలాగే మహిళ ఆరోగ్యంపై కేంద్రప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, మహిళలు ఆరోగ్యంగా ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చేపట్టిందన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉండడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నెలకొల్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తౌటినాయుడు, సర్పంచ్ అప్పారావు హెచ్వీ. లక్ష్మీ, దాలన్నదొర, నందయ్య, ఇతర వైద్య సిబ్బంది అప్పలనాయుడు రత్నకుమారి స్వాతి గౌరి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలతో జామాయిల్ తరలింపు : రహదారులు ఛిద్రం..

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పెరిగిన జామాయిల్ వనాలు నరికి కలపను తరలింపలో రహదారులు ఛిద్రమవుతున్నాయి. జామాయిల్ వనాలను అప్రాంతంలో నరికి లాటులుగా కట్టి సంబందిత అధికారులు రవాణాకు పాటించాల్సిన పరిమితిలోపు కలపను లోడింగ్ చేసి తరలించాలి. పామాయిల్ వనాలను బ్లేడుతో తొలగించి ప్రజలు తిరిగే బి. టి. రహదారులు ప్రక్కకు చేరి అక్కడ యంత్రాలుతో తొక్కను తొలగించి బారీగా కలప లోడింగ్ వల్ల మొల్లిమెట్ల.. రాజవొమ్మంగి రహదారి బాగా పాడాయింది. కలప పైన తొలగించిన తొక్కలు కూడా ఎక్క కక్కడే వదిలి వేస్తున్నారు. రాజవొమ్మంగి నుండి రాయగడ కు ఒక్కో లారీ 20 నుండి 30 టన్నులు వరకూ లోడింగ్ చేసి తరలిస్తున్నారు. కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లు, వంతెనలు ధ్వంసమైపోతున్నాయి. లారీలకు అధిక లోడుతో వెళుతున్న వాహనాలను చూసి ప్రజలు భయపడిపోతున్నారు. అధిక లోడును అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు, చోద్యం చూస్తున్నారని విమర్శలు చేస్తున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. విశ్వేశ్వర నాయుడు

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. విశ్వేశ్వర నాయుడు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పి.హెచ్.సి పెదబయలు వైద్యాధికారితో మాట్లాడుతూ వైద్యం కొరకు వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీసారు. ఓ పి రిజిస్టర్ లో నమోదు చేస్తున్న రోగుల వివరాలను పరిశీలించారు, అనంతరం ల్యాబ్ గదిని పరిశీలించి జ్వర లక్షణాలు మరియు ఇతర వ్యాధులతో వచ్చే రోగులకు నిర్వహిస్తున్న వ్యాధి నిర్ధారణ పరిక్షల రికార్డులను తనిఖి చేసారు. సంబందిత ల్యాబ్ సిబ్బంది సకాలంలో వ్యాధి నిర్ధారణ పరిక్షలను నిర్వహించి వైద్య చికిత్సకు సహకరించాలని అన్నారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలు, అందించిన సేవలను పరిశీలించారు. పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న మందులను, అత్యవసర వ్యాక్సిన్ లను పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగునని హెచ్చరించారు. ఈ కార్యా క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు, పి.హెచ్.సి వైద్యాధికారి డా. పి. సత్యశ్రీ, జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారులు జి. సింహాద్రి, ఏం. సంజీవ పాత్రుడు, వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## యుటిఎఫ్ రణభేరికి తరలిన మండల నేతలు

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



గుంటూరులో జరుగుతున్న యూటీఎఫ్ రణభేరి సభకు మండలం నుండి యుటిఎఫ్ నేతలు గురువారం తరలివెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి 19 వరకూ బైక్ జాత నిర్వహించారు. యూటీఎఫ్ నేత కానెం శ్రీను మాట్లాడుతూ పిల్లలకు పాఠాలకు దూరం చేస్తూ, ఆన్లైన్ యాప్ వలన పెరిగిందన్నారు. భారాన్ని అదేవిధంగా ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్నటువంటి. పెండింగ్ 4 డిఏలను,పీఆర్సీ ప్రకటించే వరకు ఐఆర్ ని విడుదల చేయాలని. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ ఆధారంగా పదోన్నతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు జి శ్రీను, ప్రధాన కార్యదర్శి కె శ్రీను, మహిళ సహాధ్యక్షురాలు కె లోవరాజు, జిల్లా కార్యదర్శి ఎం రమేష్ బాబు, పత్రికా కార్యదర్శి టి బొజ్జియ్య, జిల్లా ఎఫ్ డబ్ల్యూ డైరెక్టర్ డి. పైడిమల్లి మహిళా కార్యదర్శి లక్ష్మీప్రసన్న, ఎం సత్యవతి.పత్రికా కార్యదర్శి టీ.వీ ఎల్ మూర్తి ఎల్ మూర్తి, సీనియర్ యుటిఎఫ్ కామ్రేడ్ కె. ఆర్. ఎస్ శాంతి పాప,జె. రాంబాబు,ఎన్, రాజుబాబు తదితర యుటిఎఫ్ సభ్యులు సుమారు వందమంది హాజరు కావడం జరిగింది.

## స్వస్త్ నారిసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్యం కోరకు నిర్వహించిన స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు హాజరై పరిశీలించారని .కిలగాడ పి.హెచ్.సి వైద్యాధికారి డా. పి శిరీష తెలియజేసారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు మాట్లాడుతూ ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వార 18 సం.లు పై బడిన మహిళలకు వైద్య సేవలు కలిపించుట, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించడం జరుగునని, అత్యవసర వైద్యం అవసరమైనవారికి రెఫరల్ సేవల ద్వార ఉన్నతాసుపత్రులలో చేర్పించి మెరుగైన వైద్యం అందించడం జరుగునని పోషకాహార సలహాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదని కావున మహిళలు, బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్య పరిస్థితి ముందుగానే తెలుసుకొని అవసరమైన చికిత్సలు పొందాలని తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు, పి.హెచ్.సి వైద్యాధికారి డా. పి శిరీష, మడలం యం.పి.పి. ఏ సీతమ్మ, సర్పంచ్ కే శివ శంకర్ రావు, సి.హెచ్.ఓ జే సొరప్పడు, ఆరోగ్య విస్తరణ అధికారులు గుల్లేలి సింహాద్రి, యం సంజీవ్ పాత్రుడు, యల్ వరహాలు నాయుడు, పి.యం.ఓ.ఓ వి కిశోర్ కుమార్, పి.హెచ్.సి పరిధి వైద్య సిబ్బంది ఏ.యన్.ఏంలు, సి.హెచ్.ఓలు, హెల్త్ అసిస్టెంట్ లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగిని మృతి జీర్ణించుకోలేనిది

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



పనసపుట్టు అంగన్వాడి కార్యకర్త గంపరాయి చంద్రమోళి అనారోగ్యంతో మృతిచెందగా సెక్టర్ పరిధిలోని సహాయ ఉద్యోగినిలు చంద్రమోళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన అంగన్వాడి కార్యకర్త చంద్రమోళి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రెండు నిమిషాలు మోనం పాటించారూ. మట్టి ఖర్చులతో పాటు కుటుంబ సభ్యులకు ఆదుకోవాలని, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు అందించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ ఉపాధి అవకాశ కల్పించాలని కోరారు. సరోజిని, దేవకి, శ్రీదేవి, పద్మ, కాంతమ్మ లతోపాటు 26 మంది అంగన్వాడి కార్యకర్తలు పరామర్శించారు.

## దూసరపాములో గొలుసు దొంగతనంపై కేసునమోదు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

దూసరపాము గ్రామంలో గత అర్ధరాత్రి మేడిశెట్టి అచ్చియమ్మ తన భర్త తాతారావు తో ఇంటి ఆరుబయట నిద్రిస్తుండగా గుర్తుతెలియని దుండగులు అచ్చియమ్మ మెడలో ఉన్న బంగారం తాడు తాడును గట్టిగా లాగి పట్టుకొని పోయాడు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌కు ఇచ్చిన పిర్యాదుపైకేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ కుమార్ మాట్లాడుతూ మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు గానీ అర్ధరాత్రుల్లో అనుమానంగా సంచరించే వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే అలాంటి వ్యక్తుల గురించి వెంటనే సమాచారం 9440900765 అనే ఫోన్ నెంబర్ కి ఇవ్వాలని ఇవ్వాలని తెలిపారు.




## వరల్డ్ ఫార్మసిస్ట్ డే ఘనంగా

బొబ్బిలి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వరల్డ్ ఫార్మసిస్ట్ డే కోమటపల్లి భాస్కర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు బొబ్బిలిలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఫార్మసిస్ట్ డే విశిష్టతను తెలియచెప్పారు. ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ తూముల భాస్కరరావు లాంఛనంగా జెండా ఊపి ర్యాలీలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ డా.కొంతాల రాజేష్ ఆధ్వర్యంలో ర్యాలీ బొబ్బిలిలో పలు వీధుల గుండా సాగింది. తమ చదువుకున్న విద్యను అందరికీ తెలిసే విధంగా ఫార్మసిస్ట్ పాత్ర స్లోగన్లు వినిపిస్తూ రాలి నిర్వహించారు. మందులు తయారీలో నాణ్యత విషయంలో గాని ఫార్మాసిస్టు పాత్ర ఎనలేనిదని ప్రతి ఒక్కరికి మందులు వాడకంపై అవగాహన కల్పించడం ఫార్మసిస్ట్ ముఖ్య ఇది అని అన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ సాయి కుమార్ కృష్ణవేణి అప్పలనాయుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గాన గంధర్వుడు ఎస్పీ బాలుకి ఘన నివాళులు

గరివిడి సెప్టెంబర్,25 ప్రభాతవార్త




గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంకి గరివిడి పట్టణ ప్రముఖులు, సహాయ్ ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. బాల సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సహాయ్ పార్కులో గల బాల సుబ్రహ్మణ్యం విగ్రహానికి గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీను,ప్రతినిధులు బొద్దూరు శంకర రావు, పక్కి శ్రీను, కల్లూరు శ్రీను, బలగ అప్పారావు, సరిది రాంబాబు తదితరులు పూలమాలలు వేసి వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాల సుబ్రహ్మణ్యం ఖ్యాతిని వక్తలు కీర్తించారు. సంగీతాభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే గొప్ప గాయకులు బాలు అని వక్తలు ఆయన ప్రతిభను కొనియాడారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం : ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు

గజపతినగరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు అన్నారు. గురువారం గజపతినగరం పంచాయతీలో "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమం ఎంపీడీవో బి.కళ్యాణి ఆధ్వర్యంలో చేపట్టారు. పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో ర్యాలీ చేపడుతూ అశుభ్రంగా ఉన్న వార్డులను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు బాధ్యతగా వ్యవహరించి తమ పరిసరాలను శుభ్రపరుచుకోవాలన్నారు. ఎంపీడీవో బి.కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో సి.హెచ్. సుగుణాకర రావు, ఎంఈఓ ఎస్.విమలమ్మ, ఉపాధి హామీ ఎపిఓ కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాస్, వెలుగు ఏపీఎం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి...పరిశుభ్రతకు శ్రీకారం చుట్టిన నాయకులు

గరివిడి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



గరివిడి పట్టణ నాయకులు చీపురు పట్టి పరిశుభ్రత కు శ్రీకారం చుట్టారు. కొండపాలెం( గరివిడి) మేజర్ పంచాయతీ రమేశ్వరి కాలనీలో స్వభవ్ స్వచ్ఛతా-సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా చెత్తను స్థానిక నాయకులు తొలగించారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగుని తొలగించి పారిశుధ్య మెరుగు ప్రాంతంగా రూపొందించారు. కార్యక్రమంలో కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, టీడీపీ నాయకులు తూట శ్రీను, సీరపు శ్రీను, బొడ్డేపల్లి ప్రసన్న కుమార్, ఎఎంసి డైరెక్టర్ దొర, పి.కుమార్, సూరప్పడు, వెంకటేష్, రెవెన్యూ, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలు కీలక భూమిక పోషించాలి.. వైసీపీ నాయకుల పిలుపు..

చీపురుపల్లి సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



బూత్ లెవల కమిటీల ఏర్పాటుతోపాటు గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యన్నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అదేశాల మేరకు వైస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం,జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడుల ఆధ్వర్యంలో చీపురుపల్లి మండలం కర్లాం, పీకే పాలవలస,పెదనడిపల్లి, చిన్ననడిపల్లి పంచాయతీలకు సంబంధించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కమిటీలు, మండలం స్థాయి అనుబంధ విభాగాలు కమిటీలు ఏర్పాటు చేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు కనీసం ఎమ్మెల్యే కళా వెంకటరావు పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. వైస్సార్ పార్టీ నాయకులు బాణాన శ్రీనివాసరావు, భాణన రమణ, ఈశ్వరావు, కొయ్యన రమణ, సింహాచలం, దాలినాయుడు, రెల్లి శివ, బైరెడ్డి లక్ష్మణరావు, బైరెడ్డి సూరిసత్యం, రెల్లి వెంకటేష్, పిసిని శ్రీను,రేగానఆదినారాయణ, సూర పాలరాజ్, గడి రాముానాయుడు, మురళీ, ప్రభాత్, వెంకీ పాల్గొన్నారు.

## పి ఎం సూర్య ఘర్ బహు ప్రయోజకరం

బొబ్బిలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పీఎం సూర్య ఘర్ పథకంతో విద్యుత్తు బిల్లు తగ్గించుకునే దీర్ఘకాలిక ప్రయోజనమని బొబ్బిలి సబ్ డివిజన్ ఎలక్ట్రికల్ ఈఈ బి రఘు అన్నారు. గురువారం స్థానిక ఎలక్ట్రికల్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై రూఫ్ టాప్ సోలార్ ఇస్తుందని దీనిపై అందరూ అవగాహన చేసుకోవాలని వన్ కిలో వాట్ సోలార్ సిస్టానికి రూ.30 వేలు రాయితీతో అందజేస్తుందని 2 కిలో వాట్ 60 వేల రూపాయలు 3 కిలో వాట్ రూ.78 వేలు రాయితీతో ఉన్న సొమ్ము బ్యాంకులోన్‌గా అందజేస్తుందని అన్నారు. ఒక సంవత్సరం ఈ పథకాన్ని ప్రారంభిస్తే 20 సంవత్సరాలు వరకు గ్యారెంటీ ఉంటుందని అన్నారు. సొంత ఖాళీ ఇంటి ప్యానలను అమర్చి వచ్చును అద్దె ఇంటిదగ్గర అదే విద్యుత్తుతో వాడుకోవచ్చని అన్నారు.

## మంత్రి లోకేష్ భాష తీరు మార్చుకోవాలి : వైసిపి ఎస్సీ సెల్ నేత రేగాన

నెల్లిమర్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



శాసనమండలిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వైసిపి ఎమ్మెల్సీలపై దురుసుగా చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజానికి సిగ్గుచేటని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు విమర్శించారు. నెల్లిమర్లలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి లోకేష్ మాట తీరు మార్చుకోవాలని హితవు పలికారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చావేదికను ప్రసార మాధ్యమాల ద్వారా రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజలు వీక్షిస్తున్నారని ఈ విషయాన్ని మంత్రి లోకేష్ తెలుసుకోవాలని అన్నారు. చట్టసభలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పైన, ఎంఎల్సి వరుదు కళ్యాణి పైన లోకేష్ మాట్లాడిన తీరు అభ్యంతరకరమని, 'ఏం పీక్కుంటావో పీక్కో 'అంటూ దురుసుగా వ్యాఖ్యానించడం అనైతికమని రేగాన పేర్కొన్నారు. ఈ తరహా వ్యాఖ్యానాలు ఇంకా కొనసాగితే వైసిపి ప్రజా ఉద్యమానికి సైతం వెనుకాడదని రేగాన శ్రీనివాసరావు అన్నారు.

## పాచిపెంట పిహెచ్సీ ఆవరణలో స్వస్త్ నారీ సశక్తి అభియాన్ వైద్య శిబిరం


పాచిపెంట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్వస్త్ నారీ సశక్త్ అభియాన్ పథకం సామాన్య ప్రజానీకానికి ఎంతో దోహదపడుతుందని ఎంపీపీ బి.ప్రమీల అన్నారు. ఈనెల 17వ తేదీ నుండి ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు మండలంలో గల గ్రామపంచాయతీలో నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం అధికారి డా.శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిబిరంలో 178 మంది వివిధ రకాలైన రోగుల హాజరైనట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవిచంద్ర తెలిపారు. స్థానిక ఎంపీటీసీ డి.ఏడుకొండలు ఉప సర్పంచ్ పల్లేడ వెంకటరమణ వైద్యులు డా.రవిచంద్ర కే.పుష్ప గైనకాలజీ, రాజశేఖర్ ఆయుష్, దంతవైద్యులు స్వర్ణలత, ఐసిడిఎస్ పి.ఓ అనంతలక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశం స్వశక్తితో ఎదగాలన్నదే బిజెపి లక్ష్యం


గుర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



భారతదేశం స్వసక్తితో ఎదగాలన్నదే బిజెపి పార్టీ ముందున్న లక్ష్యమని అదే స్ఫూర్తితో అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని రాష్ట్ర బిజెపి పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ కె సుహాసిని ఆనంద్ తెలిపారు. పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ 109 జయంతి వేడుకలు స్థానిక అమ్మాజమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.బిజేపీ పార్టీ నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 21 మంది యువకులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుహాసిని మాట్లాడుతూ 2047 నాటికి స్వశక్తితో దేశం అభివృద్ధి చెందాలనిదే బిజెపి పార్టీ ఉన్నత లక్ష్యం అని అన్నారు.

## ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా..104 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ

మక్కువ సెప్టెంబర్ 25 ప్రభాత వార్త



104 వాహనంలో ఉండే వైద్య సదుపాయాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల చర్యలు తీసుకోవాలని 104 జిల్లా మేనేజర్ ఎస్.కృష్ణ అన్నారు. మండలంలో మూలవలస గ్రామంలో గురువారం 104 వాహనం అకస్మాత్తుగా తనిఖీ చేసి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. పలు వివరాలను అడిగి వాహనంలో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనిఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేటివ్ ఎక్సిక్యూటివ్ మురళీకృష్ణ, వైద్య సిబ్బంది,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఓటర్ల జాబితా 2002పై సమీక్ష త్వరితగతిన పూర్తి చేయాలి

నెల్లిమర్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా 2002పై సమీక్ష ప్రక్రియను బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ) త్వరితగతిన పూర్తి చేయాలని తహసిల్దార్ కే.శ్రీకాంత్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అందరూ బిఎల్ఓ లకు ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ కే. శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలు శత శాతం సాధించేందుకు బిఎల్వోలు కృషి చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా 2002 సమీక్ష, ఆ జాబితాతో 2005 ఓటర్ల జాబితా బేరీజు ప్రక్రియలను శుక్రవారం నాటికి శత శాతం పూర్తి చేసి నివేదికలను తనకు అప్పగించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ జగన్నాథరావు, సీనియర్ అసిస్టెంట్ సత్తిబాబు, సిబ్బంది భాస్కరరావుపాల్గొన్నారు.

## నెల్లిమర్లలో చురుగ్గా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

నెల్లిమర్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



నెల్లిమర్లలో గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలోనూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. కార్యాలయాల చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను శుభ్రం చేసారు. స్థానిక ఈవిఎం గోడౌన్ వద్ద ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వివిఆర్ జగన్నాథరావు పర్యవేక్షణలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నగర పంచాయతీ పారిశుధ్య కార్మికుల నిర్వహించారు. నగర పంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ డి ఉమాభాస్కర్, వార్డు సచివాలయాల శానిటరీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాత్యాయని అవతారంలో జగన్మాత.. అమ్మవారికి ప్రత్యేక పూజలు..

శృంగవరపుకోట,సెప్టెంబర్25, ప్రభాతవార్త



దసరా ఉత్సవాలలో భాగంగా జగన్మాత దుర్గమ్మ తల్లి అమ్మవారు గురువారం నాలుగవ రోజు కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని కాత్యాయని దేవిగా ఘనంగా అలకరించారు. అలాగే తాటిపూడి శ్రీ ఉమారామ లింగేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దొంతుకుర్తి సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో రోజు హోమం కార్యక్రమంతో పాటు ఉదయం సాయంత్రం కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు.కాత్యాయని దేవి అవతారం సందర్భంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి.



## దివ్యాంగుల ఫించన్లు కొనసాగుతాయి : ఎంపీడీవో సతీష్

శృంగవరపుకోట,సెప్టెంబర్25,ప్రభాతవార్త

నోటీసులు అందుకున్న దివ్యాంగుల ఫించన్లు అక్టోబర్ నెలలో కూడా కొనసాగుతాయని ఎంపీడీవో సతీష్ తెలిపారు.మళ్లి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చే వరకు నోటీసులు అందుకున్న దివ్యాంగులకు యధావిధిగా ఫించన్లను అందజేస్తామని ఈవిషయంలో ఎవరు అపోహలు పడవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. మండలంలో 40శాతం తక్కువ వైకల్యం ఉన్న మొత్తం 280మంది వరకు దివ్యాంగులకు నోటీసులు అందజేశామని ఎంపీడీవో సతీష్ తెలిపారు.

## బాడంగి గ్రంథాలయంలో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

బాడంగి, సెప్టెంబర్25,ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధీనంలో గల బాడంగి గ్రంథాలయానికి శిక్షణ ఫౌండేషన్ డిఎంటి విజయనగరం జిల్లా వల్లిదేవి తమ శిక్షణా ఫౌండేషన్ ద్వారా చిన్న పిల్లల దగ్గర నుండి యువత పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, ఇంకా ఉపయోగపడే విషయాలు తెలుసుకోవడంతో పాటు ప్రజలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుటలో భాగంగా బాడంగి గ్రంథాలయానికి రూ.1,20,000 విలువ గల 2 కంప్యూటర్స్, ఒక డిజిటల్ టీవీ, 1 మొబైల్‌తోపాటు ఇంటర్నెట్ సదుపాయం కూడా అందించడం జరిగింది. బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు వై.రవిబాబు ఆధ్వర్యంలో బాడంగి గ్రంథాలయంలో డిజిటల్ ల్యాబ్‌ను గురువారం మండల అభివృద్ధి అధికారి, స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే స్కూల్ కొత్త ప్రిన్సిపల్‌గా కనకమహాలక్ష్మి

సాలూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

సాలూరు పట్టణ దండిగాం రోడ్‌లో ఉన్న మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల కొత్త ప్రిన్సిపల్‌గా ఎన్.కనకమహాలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటేషన్‌పై వచ్చిన ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించిన భార్గవిదేవి విజయనగరం జిల్లా జమ్మునారాయణ ఉన్న జ్యోతిరావు పూలే పాఠశాలకు ట్రాన్స్ఫర్‌పై వెళ్లిపోయారు.అలాగే సింహాచలంలో ఉన్న స్కూల్లో హిందీ టీచర్‌గా ఉన్న కనకమహాలక్ష్మి ప్రమోషన్‌పై ఇక్కడ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సత్యనారాయణ,టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## బిజేపి పార్టీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

శృంగవరపుకోట,సెప్టెంబర్25, ప్రభాతవార్త

మండలంలోని శివరామరాజుపేట, వెంకటరమణపేట గ్రామాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలలో భాగంగా మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్వడ్ కార్యక్రమం నిర్వహించారు.ఎస్.కోట కొలపర్తి ఆసుపత్రి సహకారంతో ఆసుపత్రి అధినేత డాక్టర్ వరలక్ష్మీ పర్యవేక్షణలో గురువారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా బిజేపి పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ 109వ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జిల్లా బిజేపి పార్టీ అధ్యక్షుడు ఉప్పలట రాజేష్ వర్మ, మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు మరియ శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, పార్టీ నాయకులు ఎల్.రామకోటి, డి.సూర్యారావు,జామి మండల అధ్యక్షులు ఆర్.లక్ష్మీ, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిన్నాంలో పోషకాహార మాసోత్సవాలు...

గజపతినగరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని జిన్నాం గ్రామంలో సచివాలయం వద్ద గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు.ప్రాజెక్ట్ అధికారి ఎం.రాజేశ్వరి ఆధ్వర్యంలో స్టాల్ పెట్టి పోషకాహార ఆవశ్యకతను వివరించారు. సర్పంచ్‌లు ఇజ్జిరోతు కళావతి, అరుణ, పర్యవేక్షకురాలు జానకి, అంగన్వాడి సిబ్బంది లక్ష్మీ, తిరుపతమ్మ, రమణమ్మ, నరసమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## 511 మందికి వైద్య పరీక్షలు

వేపాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్త

వేపాడ మండలం బొద్దాం పిహెచ్‌సి పరిధిలోని పాటూరు గ్రామంలో గురువారం ఎస్ఎన్ఎస్‌పిఏ కార్యక్రమంలో 511 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్టు వైద్యాధికారిణి డాక్టర్ రమా దేవి తెలిపారు. 132 మందికి బీపీ పరీక్షలు, 105 మందికి షుగర్ పరీక్షలు, ఇద్దరికి క్యాన్సర్, ఒకరికి టీబీ వ్యాధి అనుమానితులుగా గుర్తించి పెద్ద ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కె వెంకటలక్ష్మి ఎంపీటీసీ డి మంగమ్మ గ్రామ పెద్ద కె రమణమూర్తి, ఇఓపిఆర్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించాలి : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతంపేట మండలం మండ గ్రామంలో అంగన్వాడీ, వీడీవీకె కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన విద్యార్థుల హాజరుపట్టీతో పాటు స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పిల్లలతో కాసేపు ఆటలు ఆడించారు.పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఐసీడిఎస్ పథక సంచాలకులు టి.కనకదుర్గ,సీడీపీఓ,గిరిజన సంక్షేమశాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "మక్కువ శ్రీధర్ " జన్మదిన వేడుకలు

గజపతినగరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తల నడుమ గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కార్యకర్తల కేరింతల నడుమ కట్ చేశారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కాత్యాయనీ దేవిగా పూజలు అందుకున్న కనక దుర్గమ్మ

లక్కవరపుకోట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి సందర్భంగా బుధవారం దుర్గమ్మ అన్న పూర్ణ దేవిగా భక్తులచే పూజలు అందుకోగా గురువారం కాత్యాయనీ దేవిగా పూజలు అందుకుంది ఎల్ కోట మేజర్ పంచాయతీలోని శ్రీ సీతారామాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శ్రీ గురు బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని గురువారం కాత్యాయనీ మాతగా అలంకరణ చేసి వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ భక్తుల చే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంతాన పా శుపతి హోమం నిర్వహించారు.



# శ్రీకాకుళం వార్త

## ఏక్ దిన్ ఏక్ సాథ్ ఏక్ గంట ప్రోగ్రాంలో శ్రమదానం : కమీషనర్

సాలూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత్సవ్ స్వచ్ఛతా హి -22025 ప్రోగ్రాం ఏక్ థిన్, ఏక్ సాథ్, ఏక్ గంట (ఒకరోజు ఒక సమూహం ఒక గంట) కార్యక్రమంలో భాగంగా కమీషనర్ టిటి రత్నకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం అధికారులు సిబ్బంది స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. గురువారం ఉదయం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వైస్ చైర్మన్ అప్పలనాయుడు ప్రోగ్రాం ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో స్వచ్ఛందంగా అందరూ శ్రమదానం చేయడమే కాకుండా మొక్కలు నాటారు. కమీషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కోసం అందరూ శ్రమదానం స్వచ్ఛందంగా చేయాలని అంతే కాకుండా తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావర ణాన్ని కాపాడాలని కోరారు. డిఈ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మేనేజర్ శివప్రసాద్, గొర్లె.రమణ, శానిటేషన్ శక్రటరీలు,మేస్త్రీలు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

రామభద్రపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల కొట్టక్కి గ్రామం జాతీయ రహదారిపై నెల్కొల్పబడిన చెకపోస్ట్‌ను డీఎస్ పి ఇంచార్జి రాఘవులు, రూరల్ సిఐ ఎ నారాయణ రావు, ఎస్ఐ వి ప్రసాద్ రావు, ఆకస్మికంగా తనికిలు నిర్వహించారు. ఇటీవల కాలంలో ఒరిస్సా రాష్ట్రం నుంచి మధ్యప్రదేశ్ నుంచి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకొని కోర్టుకు తరలించడం జరిగింది అని అన్నారు ఇందుకై చెకపోస్ట్ నెలకొలిపి ప్రతి వాహనంను ముమ్మరముగా తనిఖీ చేస్తునట్టు చెప్పిరి రానున్న రోజులలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం పెట్టడం కాయం అని దృడ ముగా చెప్పిరి

## పరిసరాల పరిశుభ్రత ధ్యేయం: ఇంచార్జి ఎంపిడి ఓ.సన్యాసిరావు

రామభద్రపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమం మండల ప్రజా పరిషత్, రామభద్రపురం ఆవరణలో జరిగినది. గ్రామ పంచాయతీలలోనూ "ఏక్ దిన్, ఏక్ ఘంట, ఏక్ సాథ్" ప్రోగ్రాం జరిగినది. చెత్త అధికంగా పేరుకుపోయే ప్రదేశాల్లోనూ, ప్రజా ప్రదేశాల్లోనూ శ్రమదానంతో శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో ఇన్చార్జి సిహెచ్ సన్యాసిరావు, తాసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, డీటీ, ఏపీఓ మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పంటల నమూనాలతో కుటుంబ ఆహార భద్రత : రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్

గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



తోటపల్లి జట్టు సంస్థ కార్యాలయ ప్రాంగణంలో గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస, గుమ్మ లక్ష్మీపురం మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం యజమానుల శిక్షణ కార్యక్రమం పాల్గొనడం జరిగినది.వివిధ రకాల పంటల నమూనాలతో కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందని, ఆర్థికాభివృద్ధి సాధించడానికి అవకాశం ఉందన్నారు. ఏవిధంగా కాషాయలు, ద్రావణాలు, జీవామృతాలు తయారుచేయడం, ఉపయోగించే విధానం, ఏటిఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్స్, పలు పంటల విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.ఏ విధంగా పంటల నమూనాలు వేయడం, దిగుబడులు సాధించే విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షకులు సత్యం నారాయణ, కిరణ్, మాస్టర్ ట్రైనర్ బి.శ్రీరామ్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## పోషణ మా కార్యక్రమంలో పౌష్టికాహారంపై అవగాహన

### రక్తహీనత నివారణకు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి.బంగారమ్మలు

గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పోషణ మా కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరుగుతోందని...అదే విధంగా గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి, పెదగుడబ సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు అన్నారు. సంపూర్ణ పోషణ మా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని పెదగుడబ, రాయిందొరవలస గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం సన్యాసిరాజుపేటలో పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమమును నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతులక్ష్మి, పి.బంగారమ్మలు పౌష్టికాహారం గురించి వివరించారు. సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి.బంగారమ్మలు మాట్లాడుతూ పౌష్టికాహార నిర్వహణపై మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ వర్కర్‌లు పెదగుడబ అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ, సన్యాసిరాజుపేట అంగన్వాడీ వర్కర్ ఎం.హైమావతి, ఏ శ్రీలత, రాయిందొరవలస అంగన్వాడీ వర్కర్ కె వరలక్ష్మి పాల్గొన్నారు.

## బసవ కుటుంబానికి మాతృమూర్తి యువజన సంఘం చేయూత

కవిటి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలం కవిటి చింతామణి కాలనీలో నివసిస్తూ కరోనా సమయంలో మరణించిన ప్రజాశక్తి పాత్రికేయుడు బసవ జగన్ తల్లి ఆరోగ్య ఖర్చుల కోసం కుసుంపురం మాతృమూర్తి యువజన సంఘం రూ.10,000 ఆర్థిక సహాయం అందించింది. బసవ జగన్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని కొంతమంది పాత్రికేయ మిత్రులు తెలియజేయగానే సంఘం తక్షణమే స్పందించి, పెద్దల సమక్షంలో ఈ సహాయాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో పాండవ శేఖర్, ఆరంగి మధు, భావన రవి, మాతృమూర్తి యువజన సంఘ సభ్యులు, చింతామణి కాలనీ పెద్దలు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
బలగ బ్రాంచ్, బలగ, శ్రీకాకుళం జిల్లా,
ఫోన్: 08942-279792, Email: VJSRKU@BANKOFBARODA.CO.in

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, బలగ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 [illegible] ఋణగ్రహీత: గొర్లె సంతోష్ కుమార్, [illegible] బకాయి మొత్తం రూ.4,30,455/- [illegible] రూ.13,736.08 [illegible] తేది.10.04.2025 నుండి [illegible] తేది.20-06-2025 డిమాండ్ నోటీస్ [illegible]

[illegible] తేది.20-09-2025 [illegible] తేది.10.04.2025 నాటికి రూ.4,30,455/- [illegible]

ఆస్తి వివరములు

షెడ్యూలు-I : శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, బలగ రూరల్ రెవెన్యూ గ్రామం, సర్వే నెం.లు 166-1 నుండి 3, 166-5 నుండి 8, 166-17 నుండి 26, 170-1 నుండి 6, 170-1 నుండి 20, 166-1 నుండి 14, 169-1 నుండి 20 లోని మొత్తం ఎ.25.81 సెంట్ల విస్తీర్ణం గల భూమి. [illegible]

తేది: 20-09-2025
ప్రదేశం: బలగ
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# రికార్డుల ఊచకోత!

**ఓజీ ప్రీమియర్ షోల ద్వారా రూ.22.63 కోట్ల వసూళ్లు**





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన క్షణం రానే వచ్చేసింది. గత కొన్ని రోజులు క్రితం వరకూ ఎక్కడికి వెళ్ళినా ఓజీ.. ఓజీ.. ఓజీ ఈ పేరు వినిపించేది.. ప్రేక్షకుల వెయింట్ ఫలించి ఓజీ మూవీ బుధవారం రాత్రినుంచే ప్రీమియర్ షోలతో బాక్సాఫీస్ వద్ద కాసుల వేట మొదలు పెట్టగా గురువారం థియేటర్స్‌లో విడుదలైంది. గ్యాంగ్ స్టార్ డ్రామాగా రూపొందిన ఈ సినిమాపై పవన్ అభిమానుల్లో అంచనాలకు తగ్గట్లే సినిమా సూపర్ హిట్ రెస్పాన్స్‌తో దుమ్ములేపుతోంది. దీంతో ఫ్యాన్స్ మొదలు సెలబ్రిటీల వరకూ అందరూ పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. టాక్ ఎలా ఉందనేది పక్కన పెడితే.. బాక్సాఫీస్ దగ్గర ఓజీ ఊచకోత కనిపిస్తోంది.

సినిమా స్టోరీ అయినప్పటికీ.. అదిరిపోయే స్క్రీన్ ప్లే, బీజీఎం, కావాల్సినన్ని హై మూమెంట్స్‌తో పవన్ అభిమానులను కేరింతలు కొట్టించాడు డైరెక్టర్ సుజీత్. దీంతో ఓజీ థియేటర్స్ వద్ద పండగ వాతావరణం నెలకొంది. సుజీత్ స్క్రీన్ ప్లే, తమన్ బీజీఎం, పవర్ స్టార్ స్క్రీన్ ప్రజెన్స్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్కిస్తున్నాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక హై ఇస్తూ అరుపులు పెట్టించాడు డైరెక్టర్. పవన్ ఎంట్రీ సీన్లకు, డైలాగులకు థియేటర్లు విజిల్స్, అరుపులు, కేకలతో దద్దరిల్లిపోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓజీ క్రేజ్ ఊపేస్తోంది. అభిమానుల నుంచి సెలబ్రెటీల వరకు పవన్ ఓజీ వైబ్స్ ఎంజాయ్ చేస్తున్నారు.

పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సిన సరైన సినిమా వచ్చిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు.

ఈ చిత్రం ప్రీమియర్ షోలతో రికార్డులు బద్దలు కొట్టింది. నైజాంలో అత్యధికంగా 366 ప్రీమియర్ షోలు ప్రదర్శితమయ్యాయి. కేవలం ప్రీమియర్ షోల ద్వారానే భారతదేశంలో రూ.22.63 కోట్ల గ్రాస్ వసూలు చేసి, సరికొత్త రికార్డు నెలకొల్పింది. హరి హర వీరమల్లు రికార్డును కూడా ఓజీ అధిగమించడం విశేషం. మొత్తమ్మీద తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకి పైగా కలెక్షన్లు రాబట్టడం ఖాయంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ఏ తెలుగు సినిమాకు రానంత హైప్**

అయితే... ఓజీ సినిమా ఫ్యాన్స్ అండ్ యాక్షన్ మూవీస్‌ను ఇష్టపడే వారికి మాత్రమే నచ్చుతుందని, ఫ్యామిలీ ఆడియెన్స్ కోరుకునే కథ, వినోదం ఇందులో లేకపోవడం మైనెస్ అని కొందరంటున్నారు. అంతే కాకుండా పండగ సీజన్ లో వచ్చిన ఈ సినిమాకు ఎ సర్టిఫికెట్ ఇవ్వడం కూడా కొంత మేర నష్టాన్ని కలిగిస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే... ఈ మధ్య కాలంలో ఏ తెలుగు సినిమాకు రానంత హైప్ ఓజీకి వచ్చింది. దానికి తోడు తెలుగు సినిమా రంగం మొత్తం ఓజీ సినిమాను ఓన్ చేసుకుని, ప్రమోట్ చేయడం బాగా కలిసి వచ్చింది. ఓజీలోని పవన్ కళ్యాణ్ ఎలివేషన్ షాట్స్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తుంటే... ఈ యేడాది ద్వితీయార్థంలో ఓజీ మూవీ రావడం ఆనందాన్ని కలిగిస్తోందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.

**సీక్వెల్ ఖాయం**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా హరిహర వీరమల్లు. ఈ సినిమాను ఒక పార్ట్‌లో తీయలేమని గ్రహించిన నిర్మాత ఎ. ఎం. రత్నం విడుదలకు ముందే ఈ కథను రెండు భాగాలుగా తీస్తున్నామని, ప్రస్తుతం వస్తోంది కేవలం మొదటి భాగమే అని చెప్పేశారు. అయితే హరిహర వీరమల్లు కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో ఇప్పుడు పవన్ కళ్యాణ్ దానికి సీక్వెల్ చేస్తాడా? లేదా? అనే సందేహం నెలకొంది. చిత్రం ఏమంటే... హరిహర వీరమల్లు నిర్మాత ఎ. ఎం. రత్నం తమ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని ముందే ప్రకటించగా, ఓజీ నిర్మాత డీవీవీ దానయ్య మాత్రం సైలెంట్ కిల్లర్ మాదిరి ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా ఓజీ 2కి సంబంధించిన ప్రకటన చేశారు. ఓజీ సినిమా ఎండ్ టైటిల్‌లో ఓజీ 2 అంటూ టైటిల్ కార్డ్ వేయడంతో పాటు దర్శకుడు సుజీత్ ఓజీ సీక్వెల్‌కు లీడ్ ఇచ్చాడు. ఓజస్ గంభీరను ఒంటరిగా ఎదుర్కోలేనని గ్రహించిన జపాన్ అండర్ వరల్డ్ డాన్... దుబాయ్ లోనే కోబ్రాతో చేతులు కలిపి... ఓజీని అంతం చేయడానికి ప్రతిన బూనడంతో ఈ సినిమాకు ఎండ్ కార్డ్ పడింది . హరిహర వీరమల్లు సీక్వెల్‌ను ఒక వేళ పవన్ కళ్యాణ్ పక్కన పెట్టినా... ఓజీ సీక్వెల్ ను విస్మరించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందని సినీ విశ్లేషకులు అంటున్నారు. మరి ఇప్పటికే అంగీకరించిన సినిమాలను పూర్తి చేసి... ఓజీ సీక్వెల్‌ను పవన్ ఎప్పుడు పట్టాలెక్కిస్తాడో చూడాలి.

**పవన్‌ని అలా చూస్తుంటే మచ్చటేస్తోంది : చిరు**

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేస్తూ.. కళ్యాణ్ బాబును అందరూ ది ఓజీగా చూడటం ఆనందంగా ఉంది. సుజీత్, దానయ్య, థమన్, మొత్తం టీమ్‌కు అభినందనలు అన్నారు. ఓజీకి చిరంజీవి అభినందనలు తెలియజేయడంతో మెగా ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. మెగా బ్రదర్స్ మధ్య బాండింగ్ అద్భుతమని కొనియాడుతున్నారు.

**రూ. 92 కోట్లు ఓటీటీ డీల్**

థియేటర్స్‌లో విడుదలై ఒక్కరోజు కూడా కాకముందే.. అప్పుడే ఓజీ ఓటీటీ డీల్ వివరాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓజీ డిజిటల్ రైట్స్ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు రూ. 92 కోట్లు ఓజీ రైట్స్ అమ్ముడైనట్లు సినీ వర్గాల్లో టాక్. పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే ఇది అతి పెద్ద ఓటీటీ డీల్ అని తెలుస్తోంది. సాధారణంగా.. థియేటర్లలో విడుదలైన తర్వాత 4 నుంచి 8 వారాల మధ్య ఓటీటీలోకి వస్తుంది. లేదా అంతకంటే ముందే దీపావళి కానుకగా ఓటీటీలోకి వచ్చే ఛాన్స్ కూడా ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. స్ట్రీమింగ్ తేదీ ఎప్పుడనే దానిపై ఇంకా అధి కారిక ప్రకటన లేదు.

## థియేటర్లలో సెలబ్రిటీల హంగామా

పవన్ ఫ్యాన్స్‌తో పాటు సెలబ్రిటీలు సైతం ఓజీ సినిమాను వెండి తెరపై చూసేందుకు క్యూలు కట్టారు. ముఖ్యంగా సలార్, కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, విష్ణు తేజ్, కిరణ్ అబ్బవరం, రవితేజ వారసులు నిర్మాత ఎస్కేఎన్, మాస్ మహారాజ్ రవితేజ వారసులు, డైరెక్టర్ హరీశ్ శంకర్ ఇంకా చాలమంది వర్ధమాన హీరో హీరోయిన్లు అంతా ఓజీ ప్రదర్శితమవతున్న థియేటర్లలోనే సందడి చేశారు. పవన్ ఎంట్రీ సీన్లకు విజిల్స్, అరుపులు, కేకలతో హంగామా చేశారు. మరోవైపు హీరో వరుణ్ తేజ్ కూడా థియేటర్లు పేపర్లు విసిరేస్తూ ఫ్యాన్ బాయ్ మూమెంట్స్ ఎంజాయ్ చేశారు.

ఇంకా స్పెషల్ అట్రాక్షన్‌గా అఖిరా నందన్, ఆద్యలు సైతం బుధవారం రాత్రి బాలానగర్ విమల్ థియేటర్. మూసాపేట్ శ్రీరాములు థియేటర్లలో సినిమాను తిలకించారు. సెలబ్రిటీలు ఒకరి తర్వాత ఒకరు సినిమా చూడడానికి రావడంతో ఫ్యాన్స్‌లో ఊత్సాహం మరింత రెట్టింపు అయింది. వారితో ఫొటోలు దిగడానికి, చూడడానికి ఎగబడ్డారు. ఆపై అభిమానులతో కలిసి సెలబ్రిటీలు సైతం డ్యాన్సులు వేస్తూ.. పేపర్లు ఎగరేస్తూ, విజిల్స్ వేస్తూ సరికొత్త జోష్ తీసుకు వచ్చారు.

## మా నమ్మకాన్ని నిజం చేశారు



ప్రెస్ మీట్‌లో ఓజీ టీం

చాలా కాలం తర్వాత పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్, సుజీత్ దర్శకత్వ ప్రతిభ, తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసల కట్టిపడేసే కెమెరా పనితనం కలిసి.. ఓజీని హాలీవుడ్ స్థాయి చిత్రంగా మలిచాయి. అభిమానులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తున్న నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ సంతోషాన్ని పంచుకుంది. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ.. దాదాపు మూడేళ్ళ ప్రయాణం. ఓజీ కథకి ఇంతటి భారీతనం రావడానికి కారణమైన పవన్ కళ్యాణ్ గారికి థాంక్స్. నేను ఆయనకు వీరాభిమానిని. జానీ సినిమా సమయం నుంచి పవన్‌ని కలిస్తే చాలు అనుకునేది. అలాంటిది ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్ బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. విడుదలకు ముందు సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నాము. మా నమ్మకం నిజమై.. విజయం సాధించిన తర్వాత.. భయం, బాధ్యత పెరిగాయి. ఈ విజయంతో భవిష్యత్ లో మరింత బాధ్యతగా పని చేస్తాం అన్నారు. నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ.. "ఆనందంలో మాటలు కూడా రావడంలేదు. నేను మొట్ట మొదటిగా థాంక్స్ చెప్పాల్సింది త్రివిక్రమ్ శ్రీనివాస్ గారికి. ఆయన లేకపోతే ఈ ప్రాజెక్ట్ లేదు. పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేద్దాం అనుకున్నప్పుడు.. దర్శకుడు సుజీత్ పేరు త్రివిక్రమ్ గారే సూచించారు అన్నారు. కథానాయిక ప్రియాంక మోహన్ మాట్లాడుతూ..ఇంతకు మించి ప్రేక్షకుల నుంచి మేము ఏం కోరుకుంటాం. మా సినిమాని ఇంతలా ఆదరిస్తున్నందుకు పవన్ కళ్యాణ్ అభిమానులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు. ప్రముఖ నిర్మాత నాగవంశీ, నిర్మాత కళ్యాణ్ దాసరి, ఎడిటర్ నవీన్ నూలి తదితరులు పాల్గొని సినిమాకి వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**వంద కోట్ల డైరెక్టర్స్ సరసన..**

ఓ సినిమా వంద కోట్లు పోగేసిందంటేనే ఓ విశేషం! అలాంటిది ఓపెనింగ్స్‌లోనే హండ్రెడ్ క్రోర్ చూడడం మరింత స్పెషల్!. అలా వరుసగా రెండు సినిమాలతో ఓపెనింగ్స్‌లోనే నూరు కోట్లు కొల్లగొట్టేశారు కొందరు డైరెక్టర్స్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ డైరెక్షన్‌లో రూపొందిన ఓజీ సినిమా మొదటి రోజునే వంద కోట్లు ఓపెనింగ్ చేసిందని సమాచారం. దాంతో వరుసగా రెండు సినిమాలతో నూరు కోట్ల రూపాయల ఓపెనింగ్ చూసిన నాలుగో డైరెక్టర్‌గా సుజీత్ నిలచి పోయారు. ఇంతకు ముందు రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సుజీత్ రూపొందించిన సాహో సినిమా కూడా మొదటి రోజున హండ్రెడ్ క్రోర్స్‌కు పైనే పోగేసింది. అసలు ఈ ఫీట్‌ను సాధించిన మొదటి డైరెక్టర్ మన దర్శకధీర రాజమౌళి అనే చెప్పాలి. రాజమౌళి రూపొందించిన బాహుబలి2, ట్రిపుల్ ఆర్.. రెండు చిత్రాలు మొదటి రోజునే వంద కోట్ల రూపాయలకు పైగా ఓపెనింగ్స్ చూశాయి.

వరుసగా రెండు చిత్రాలతో వంద కోట్ల ఓపెనింగ్స్ చూసిన డైరెక్టర్స్‌లో ప్రశాంత్ నీల్, తమిళ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కూడా ఉన్నారు. ప్రశాంత్ నీల్ తన కేజీఎఫ్2తోనూ, తరువాత ప్రభాస్ సలార్‌తోనూ వరుసగా వంద కోట్ల ఓపెనింగ్ చూశారు. అలాగే లోకేశ్ కనగరాజ్ లియో, కూలీ మూవీస్‌తో ఈ తీరున మురిపించారు. ఈ నలుగురు దర్శకుల్లో ముగ్గురు తెలుగువారే ఉండడం విశేషం.

## నా ఫొటో వాడద్దు



ప్రముఖ తెలుగు సినీ నటుడు అక్కినేని నాగార్జున తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా తన ఫోటో మరియు పేరును వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నాగార్జున తన పిటిషన్‌లో, సోషల్ మీడియాలో మరియు వివిధ వస్తువులు, దుస్తులపై తన చిత్రాన్ని అనధికారికంగా ఉపయోగించడం ద్వారా తన వ్యక్తిత్వ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని పేర్కొన్నారు.

ఈ విషయంపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు, నాగార్జున వ్యక్తిత్వ హక్కులను కాపాడుతామని తెలిపింది. ఇటీవల ఐశ్వర్యారాయ్ కేసులో కూడా హైకోర్టు సానుకూల తీర్పునిచ్చిందని గమనించాలి.

## మట్టి రేసింగ్ నేపథ్యం

పీకే7 స్టూడియోస్ సమర్పణలో డాక్టర్ ప్రగభల్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం జాకీ. ప్రతిభావంతుడైన డైరెక్టర్ డా. ప్రగభల్ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం మడ్డీ. భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన మడ్డీ చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా. ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం జాకీ. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉండబోతుందని అర్థం అవుతుంది.



ముఖ్యంగా మదురైలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టు అల్లుకున్న కథ అని తెలుస్తుంది. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఫస్ట్ లుక్ చూస్తుంటే అర్థం అవుతుంది. ఈ చిత్రం కోసం డైరెక్టర్ ప్రగభల్ ఎంతో శ్రమించినట్లు తెలుస్తుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నట్లు డైరెక్టర్ తెలిపారు. సహజసిద్దంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీది తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేసినట్లు మేకర్స్ తెలిపారు. అంతేకాదు సినిమా కావాల్సిన ప్రతీ అంశాన్ని జోడించి ఎంతో గ్రిప్పింగ్‌గా స్క్రీన్ ప్లేను సెట్ చేసినట్లు పేర్కొన్నారు. అందుకోసం నటీనటులు గోట్స్ సంరక్షకులతో కొద్దిరోజులు సవాసం చేసి, వారితో, గోట్స్‌తో అనుబంధం పెంచుకున్నట్లు మేకర్స్ తెలిపారు. నటీనటులు అద్భుతమైన ప్రదర్శనతో ఆద్యాంతం కట్టిపడేస్తారని, ఫైట్ సన్నివేశాలకోసం శారీరంగా, మానసికంగా రెడీ అయ్యారని అందుకే ప్రతీ సన్నివేశం అద్భుతంగా వచ్చిందని మేకర్స్ తెలిపారు. ముఖ్యంగా గోట్ సంరక్షకుల భావోద్వేగాలు కట్టిపడేస్తాయని, అలాగే మదురైలో ఉన్న ఈ సంస్కృతి ప్రేక్షకులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

## మానవ సంకల్పానికి-విధికి మధ్య జరిగే పోరాటం

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా జటాధర నుంచి ఫస్ట్ ట్రాక్ సోల్ అఫ్ జటాధర రిలీజ్ నవంబర్ 7న సినిమా రిలీజ్. నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. ఈ విజువల్ స్పెక్టకిల్ జటాధర నవంబర్ 7, 2025న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా మేకర్స్ ఫస్ట్ ట్రాక్ సోల్ ఆఫ్ జటాధారను రిలీజ్ చేశారు. సోల్ ఆఫ్ జటాధర్మ సినిమా ప్రిమైజ్ ని అద్భుతంగా సెట్ చేసింది. సాంప్రదాయ సంగీతం, డివైన్ టచ్ కలిపిన ఈ స్వరాలు మనల్ని జటాధర ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. బీట్‌లు చాలా ఇంటెన్స్‌గా ఉండి, సినిమా టోన్‌తో పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాయి. ఓం నమఃశివాయ జపం గూస్ బంప్స్ తెప్పించింది. సోల్ ఆఫ్ జటాధరతో ప్రమోషన్స్‌కి ఇప్పుడు కంప్లీట్ జోష్ కంపొచ్చింది. రాజీవ్ రాజ్ కంపోజ్ చేసి, స్వయంగా పాడిన ఈ ఆడియో గ్లింప్స్ అందరిని ఆకట్టుకుంది. డివోషనల్ డెప్త్, రా ఎనర్జీతో కూడినన ఈ పాట సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. జటాధరలో సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, దివ్య ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ కనిపించనున్నారు. మంచికి-చెడుకి, వెలుగుకి-చీకటికి, మానవ సంకల్పానికి- విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరాటాన్ని ఈ చిత్రం చూపించబోతోంది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్ ఫుల్ సౌండ్‌స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.



## ఫన్ కోసం ఆడే ఆట నిజ జీవితంలో జరిగితే!

నిజానికి ఫన్ కోసం ఆటలు ఆడాలి కానీ అదే ఆట ఆడుతుంటే నిజ జీవితంలో కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటే ఎలా ఉంటుంది? ఇప్పుడు సరికొత్త తమిళ థ్రిల్లర్ సిరీస్ ట్రైలర్ చూస్తుంటే కూడా అలాంటి ఫీలింగే కలుగుతుంది. వర్చువల్ గేమ్ ఆడుతున్నప్పుడు నిజ జీవితంలో దానివల్ల సంఘటన చోటు చేసుకున్నట్టుగా ఈ థ్రిల్లర్ ట్రైలర్ కనిపిస్తోంది. అక్టోబర్ రెండో తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సిరీస్ ట్రైలర్ చూస్తుంటే ఎన్నో సీక్రెట్స్ మరెన్నో మాస్కులు ఆవిష్కృతం కాబోతున్నట్టు కనిపిస్తోంది. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ తమిళ థ్రిల్లర్‌ను రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహించారు, దీప్తి గోవిందరాజన్ రచన చేశారు, సెల్వా, కార్తిక్ బాలా సహ రచన చేశారు. టెక్నాలజీ కంట్రోల్లో లేకుండా పోతున్నప్పుడు, కుటుంబ విభేదాల తీవ్రతతో, రిలేషన్స్ బలహీనమవుతున్నప్పుడు, నిజమైన మరియు వర్చువల్ ప్రపంచాల మధ్య గీత కనుమరుగవుతున్నప్పుడు ఎవరిని నమ్మాలనే ప్రశ్న ఈ సిరీస్ లేవనెత్తేలా కనిపిస్తోంది. ఈ సిరీస్‌తో శ్రద్ధా శ్రీనాథ్ తన ఓటిటీ డెబ్యూ చేస్తూ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు, వారితో పాటు సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాల హసన్, సుబాష్ సెల్వం, వివియా సంత్, ధీరజ్, మరియు హేమ నటిస్తున్నారు. దర్శకుడు రాజేష్ ఎం. సెల్వా ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ, అది గేమ్‌తో, మేము సృష్టించే ప్రపంచాలు, మనం జీవించే జీవితాల మధ్య సున్నితమైన గీతను అన్వేషించాలనుకున్నాను. సిరీస్ ఫ్యామిలీ డ్రామా, కాంప్లికేటెడ్ రిలేషన్స్ తో కూడిన ఓ థ్రిల్లర్. హైపర్‌కనెక్టెడ్ యుగంలో, ఏదీ కేవలం వర్చువల్‌గా మిగలదు. తెరపై జరిగే విషయం వాస్తవంలోకి చొచ్చుకొస్తుంది, నియంత్రించలేని పరిణామాలతో ప్రతి మాస్క్ వెనుక ఒక సత్యం దాగి ఉంటుంది. నెట్‌ఫ్లిక్స్‌తో నా మొదటి తమిళ ఒరిజినల్‌గా నా విజన్ జీవం పోసుకోవడం అత్యంత ఆనందకరమైన అనుభవం." అన్నారు. శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ, స్వతంత్ర మహిళగా, అదే సమయంలో గేమింగ్ డెవలపర్‌గా ఉన్న పాత్రలోకి అడుగుపెట్టడం థ్రిల్లింగ్‌గా, సవాలుగా అనిపించింది. నా పాత్ర సృష్టించిన ప్రపంచమే ఆమెకు వ్యతిరేకంగా మారి, ఆమె తప్పించుకోలేని భయంకరమైన వాస్తవంగా మారిన థ్రిల్లర్ జోన్‌లోకి ప్రవేశించడం సవాలుగా అనిపించింది. రాజేష్‌తో కలిసి పనిచేయడం ఈ ప్రయాణాన్ని మరపురానిదిగా చేసింది. నెట్‌ఫ్లిక్స్‌తో, ఈ కథకు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు అనుసంధానం కావాలని కోరుకున్నాము. అని అన్నారు.

### రాజాసాబ్ మాస్టర్ ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ది రాజాసాబ్ గురించి ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఈ సినిమా ఫస్ట్ ట్రైలర్‌కు సంబంధించిన రన్ టైం లాక్ అయినట్లు సమాచారం. ట్రైలర్ నిడివి దాదాపు 3 నిమిషాల 30 సెకన్లు ఉండనుందని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ ట్రైలర్‌ను అక్టోబర్ 2న విడుదలవుతున్న కాంతారా చాప్టర్ 1 సినిమాతో పాటు థియేటర్లలో ప్రదర్శించనున్నారని సమాచారం. అంటే, కాంతారా సినిమా థియేటర్‌కి వెళ్ళిన ప్రేక్షకులకు ప్రభాస్ రాజాసాబ్ సినిమా ట్రైలర్ బోనస్ ఉండనుంది. ప్రభాస్ ఈసారి హారర్ ఫాంటసీ, రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రంలో కనిపించనున్నాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ నుంచి చాలా రోజుల తర్వాత ఒక రొమాంటిక్ కంటెంట్ ఉన్న సినిమా వస్తుండటం వల్ల ఫ్యాన్స్ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మూవీ టీం ఇప్పటికే షూటింగ్‌ను చాలావరకు పూర్తిచేసి, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుతోంది.

సంక్రాంతి కానుకగా 2025 మొదట్లో సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ ట్రైలర్ విషయంలో ఇప్పటికే మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధికారికంగా విడుదల తేదీపై ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అక్టోబర్ 2న థియేటర్లలో ట్రైలర్ రావడం ఖాయంగా అనిపిస్తోంది. ఇక ఈ ట్రైలర్‌లో ప్రభాస్ పాత్ర ఎలా ఉండబోతుందో, సినిమా టోన్ ఏ విధంగా ఉంటుందో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే, ప్రభాస్ ఫ్యాన్స్‌కి ఇది చాలా ఎగ్జయిటింగ్ అప్‌డేట్. ప్రభాస్ మాస్ అండ్ క్లాస్ ఇమేజ్‌కి తగినట్టుగా ఈ ట్రైలర్ ఉండబోతుందని టీమ్ చెబుతోంది. ఒకవైపు కాంతారా సినిమాతో విజువల్ ట్రీట్, మరోవైపు ప్రభాస్ ట్రైలర్‌తో థియేటర్‌లో హంగామా జరగనుంది.



## గోదారి గట్టుపైన



మేమ్ ఫేమస్‌తో స్ట్రాంగ్ డెబ్యూ చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ గోదారి గట్టుపైన సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. గురువారం మేకర్స్ గోదారి గట్టుపైన ఫస్ట్ బ్రీజ్‌ని రిలీజ్ చేశారు. లైట్ హౌస్ పైకి తన ప్రేమికురాలిని తీసుకెళ్లిన హీరో, గోదావరి సముద్రంలో కలిసిపోయే అద్భుత దృశ్యం చూపించే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. ఇదే సంగమం.. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. ప్రకృతి ఎంత విచిత్రమైందో కదా. మంచినీరు ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా బేధాభిప్రాయాలు లేకుండా ఒకటిగా కలిసిపోతే ఈ మత భేదాలు అనేవి ఉండవు కదా అని సుమంత్ ప్రభాస్ చెప్పిన డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. గ్లింప్స్ చాలా ఫ్రెష్ అండ్ సోల్ ఫుల్ గా వుంది. రచన, దర్శకత్వంలో సుబాష్ చంద్ర ఆకట్టుకున్నారు. సుమంత్ ప్రభాస్ తన పాత్రలో ఇమిడిపోయారు, నిధి ప్రజెన్స్ కట్టిపడేసింది. జగపతి బాబు పాత్రకి ఇచ్చిన పరిచయం ఆసక్తి కలిగించేలా ఉంది. సాయి సంతోష్ చిత్రీకరించిన నేచురల్ విజువల్స్ కథలోని భావోద్వేగాలను మరింత అందంగా మలిచాయి. నాగ వంశీ కృష్ణ అందించిన సంగీతం అలరించింది. ప్రావల్య ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, నాగార్జున సౌండ్ డిజైనర్‌గా తమ వంతు నైపుణ్యం చూపారు. హృదయాన్ని హత్తుకునే కథా నేపథ్యం, సహజమైన నటన, క్రియేటివ్ టచ్ తో "గోదారి గట్టుపైన్త ప్రేక్షకులకు మర్చిపోలేని అనుభూతి అందించబోతోంది. తారాగణం: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ.